శకుంతలాపరిణయము.

శృంగారశాకుంతలమను శకుంతలాపరిణయమును రచించినయాతఁడు పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి. కాశ్యపసగోత్రుఁడు. గాదనకుమారుఁడు. పెదవీరభద్రుని తమ్ముఁడు. ఈతనితల్లి నాగమాంబ. ఈకృతిపతి నివాసము బిట్రగుంటదగ్గఱ సోమరాజుపల్లె యని యుండుటచే నీతనిదియు నాయూరో తత్ప్రాంతగ్రామమో కావచ్చును. ఈమహాకవి కొన్నికారణములచే నియోగియనియుఁ గొన్నికారణములచే వైదికుఁడనియును గూడఁ దెలియఁబడుచున్నది. కాని యివమిత్థమనుటకుఁ దగిన యుద్బోధకము లేవియుఁ గానరావు. గద్యములో గాదనామాత్యపుత్రయని వ్రాయుటతప్ప మఱియెందును నమాత్యుఁడని సూచించు భాగము లేదు. పద్యములయందుఁ దండ్రిని గాదనార్యుఁడనియుఁ దన్ను వీరనార్యుఁడనియు వాడినాఁడు. ఈయార్యపదము సామాన్యముగా వైదికులకే యుపయోగింపఁ బడుచున్నది. నియోగులకును లేకుండలేదు. పింగళి సూరనాదులు నార్యపదముం బ్రయోగించుకొని యుండిరిగాని వారు తమతండ్రికో తాతకో యమాత్యపదమును వాడియున్నారు. ప్రధానుఁడైన వైదికునకమాత్యప్రయోగమెటువంటిదో యమాత్యున కార్యపదప్రయోగము నట్టిదియే యని మాయభిప్రాయము. ఇదియునుం గాక పిల్లలమఱ్ఱి యను నింటిపేరుగలవారు మేమెఱిఁగినంతమట్టుకు వైదికులే కనఁబడుచున్నారు. అందు నీకవియునికిపట్టగు నాటనున్నవారెల్ల వైదికులే. వీరిలో పిల్లలమఱ్ఱి పూర్ణయ్య సిద్ధాంతిగారు మొదలైనవారు. ఈకవి యీగ్రంథమునకుఁ దరువాత వ్రాసిన జైమినీభారతమునందుఁ గూడ నీవిషయమును విశదపఱుపలేదు. ఇంతియకాక యీగ్రంథకృతిపతి నియోగి; చిల్లరి వెన్నయామాత్యుఁడు. అతఁడీతనిం గుఱించి ప్రస్తావించుపట్టున "వత్సవాసకులోద్భవసచివులందు, సుకృతిఁగాఁ జేయు నాకొకసుకృతిఁ జేసి" అని యడిగినాఁడు. ఇతఁడును వత్సవాసకులోద్భూతుఁడే యైనయెడల "పాకనాటింటివాఁడవు బాంధవుఁడవు" నని మామిడి సింగనమంత్రి శ్రీనాథునిగుఱించి బంధుత్వము కలపికొనినట్లీతఁడు నేదియో బంధుత్వము కలిపియే యుండును. అట్లు కలపికొనక తానొకఁడే యాఱువేలనియోగి యైనట్లాపద్యము చెప్పుచున్నది.

ఈకారణములచేత నిజస్థితి తెలియువఱకు వైదికుఁడనియె యనికొందము. గద్యలోని యమాత్యపదము ప్రమాదపతిత మనుకొందము. కేతన మొదలగు నార్యులను నియోగియనియుం వైదికియనియుం జెప్పక వదలినట్లే యీకవింగూడ నట్లువదలక నియోగియని వ్రాయుటకు బలమైనకారణము చూపనందునఁ గవులచరిత్రను బ్రమాణముగాఁ దీసికొనవలదు.

నాటకములను కావ్యములనుగా మార్చుటలో మొదటివాఁడు మంచన. ఇతఁడు విద్ధసాలభంజికను కేయూరబాహుచరిత్రముగా మార్చినాఁడు. తరువాత పినవీరభద్రకవి శాకుంతలనాటకము నీకావ్యముగా మార్చెను. తరువాతివారల్లుఁడుమామలగు జటకవులు ప్రబోధచంద్రోదయమును గావించిరి. ఇక్కవి కృష్ణదేవరాయలకుఁ దాతయగు నీశ్వరరాజమంత్రి కేలికయగు సాళువ నరసింహరాజునకు జైమినీ భారతమును కృతియిచ్చుటంజేసి కృష్ణదేవరాయలకు రమారమి 50 సంవత్సరములకు వెనుకటివాఁడగుటఁజేసి 14 వశతాబ్దము చివరనున్నవాఁడు. సాల్వాభ్యుదయమను సంస్కృత గ్రంథ మొకటి డిండిమభట్టను కవి జైమినిభారతమును కృతినందిన నరసింహరాజు పేరనే చెప్పియుండుటంజేసియు శ్రీనాథుఁడీ డిండిమభట్టును జయించి వానిబిరుదమైన కంచుఢక్క పగులఁగొట్టించినట్లు

“పగులఁగొట్టించితుద్భటవివాదప్రౌఢిగౌడడిండిమభట్టుకంచుఢక్క.”

అనియుండుటచే శ్రీనాథకవియు నిక్కవియు సమానవయస్కులనిగాని సమకాలికులనిగానిచెప్పవచ్చును. శ్రీనాథుఁడు పెద్దవాఁడును పినవీరభద్రుఁడు చిన్నవాఁడునై యేకకాలమందే యుండవచ్చునని మాయభిప్రాయము. ఇతఁడు దేవీభక్తుఁడైనట్లు “పాసఁగన్నెఁగృతి చెప్పఁగా” ననునీగ్రంథములోని పద్యమే చెప్పుచున్నది. మనవారితనింగుఱించి “వాణినారాణి” యనిచెప్పుగాథకిది కొంచెము తోడ్పడుచున్నదిగాని జైమినిభారతము మాత్రమితఁడు బాల్యములో వ్రాసినగ్రంథముకాదు. ఈతఁడు తానుజెప్పినట్టి గ్రంథములోఁజూపిన గ్రంథములపట్టికలోనీ జైమినిభారతము పేరులేదు. ఇతఁడు గొప్పపండితుఁడై యుండవచ్చును. కవివంశములోనివాఁడని “తాతయుఁ దండ్రియు నగ్రభ్రాతయు” నను జైమినిభారతములోని పద్యమే చెప్పుచున్నది. శ్రీనాథుని కవిత్వమునందాదరముకలవాఁడు. అతఁడు నైషధమును దెనిఁగించి శృంగారనైషధమను పేరుఁబెట్టుటచే నీతఁడీకావ్యమునకు శృంగారశాకుంతలమని పేరుపెట్టినాఁడు. పిల్లలమఱ్ఱిపినవీరభద్రుఁడు శకుంతలాపరిణయముం జెప్పెనని లక్షణగ్రంథకర్తలు కొందఱుదాహరించుటంజేసిమేము నాపేరేయుంచితిమి కాని గ్రంథాంతగద్యమునందు శృంగారశాకుంతలమనియేయున్నది.

“శా. ఆవాలుం గనుదోయి యానగు మొగంబాగుబ్బ సాలిండ్ల పెం” పను నిందలి పద్యము నప్పకవి మొదలగువారు కళాపూర్ణోదయములోనిదనియుదహరించిరి. ఇదియందులేదిందుఁగలదు. మఱియునిట్లే –

“మునికన్యకయఁట సేనఁట వనమున గాంధర్వమున వివాహంబఁట” యనునిందలి పద్యమును భారతములోనిదనివ్రాయుటయుఁ బ్రమాదమే.

హరవిలాసములోని "ఎంచినుతింపశక్యమె యహీశ్వరునంతటివానికైన" ననుప ద్యమిందున్నది. అది లేఖకప్రమాదమో శ్రీనాథునియందీకవికున్న యాదరమో తెలియదు.

"వాలికలై విరిదమ్ములపోలికలై" యనునిందలి పద్యమును నరసభూపాలీయకర్త యనుసరించినాఁడు. అపహరించినాఁడనియేయనవచ్చును.

"భారతప్రోక్తకథమూలకారణముగఁ। గాళిదాసుని నాటకక్రమము కొంత। తావకోక్తికి నభినవశ్రీ వహింప" నొనర్పుమని కృతిపతికోరినట్లు యొనర్చెను. కాని కాళిదాసకథానుసరణమే యెక్కుడుగా నున్నది. శాకుంతలములోని చాలశ్లోకములు చక్కఁగఁ దెనిఁగించెను.

"త్ర్యాపిచ చతుర్థోంక స్తత్రశ్లోకచతుష్టయ" మ్మను నాల్గు శ్లోకములను నితను సరసముగాఁ దెలిఁగించినాఁడు. ప్రస్తుత కాలపు శాకుంతలాంధ్రీకర్తలపద్యములకంటె నిందలిపద్యములు సరసములు గానున్న వని వ్రాయుట వీరభద్రుని కొక గౌరవాస్పదము గాదు. వీరికి న్యూనతయుఁ గాదు.

ఈతని కవిత్వము సర్వవిధముల శ్లాఘ్యమైనదని వ్రాయుట తప్ప మంచిచెడ్డలను జర్చించుటకుఁ దగినవారము కాము. చంద్రుఁడు సర్వజనాహ్లాదకుఁ డని వేఱ వ్రాయవలయునా! అచ్చటచ్చటఁ లక్షణవిరుద్ధములగుప్రయోగము లున్నవి కాని యవి దోషములుగా నిక్కవియం దారోపింపఁజాలము. ఇట్టివి జైమినిభారతమునందునుఁ గలుగుటంజేసి యిందు మేము సవరింపలేదు. ఈకవి శైలియే యిట్టిది.

మానరస్వత్యలంకృతులలో నీకృతి యుత్తమమయినది. గాథమాత్రమంత యుత్తమమయినది కాదు గాని కవిత్వము మాత్రము దీనితో సరిపోల్పఁదగునది యీసంవత్సరమున మేము ప్రచురించిన కదిరీపతి నాయకుని శుకసప్తతి యొకటి.

ఈగ్రంథమును శ్రీమత్పిఠాపురసంస్థానములోని మెట్టుపాకనివాసు లగు మహారాజశ్రీ అమిరపు లక్ష్మీనృసింహము పంతులుగారు మాకు దయాపూర్వకముగా నొసఁగినందులకు వారి కెంతయుఁ గృతజ్ఞతాపూర్వకాభివందనము లొనర్చుచున్నారము. మఱియు నీలక్ష్మీనృసింహము పంతులు గారితోఁ బరిచయము కలిగించిన బ్ర॥శ్రీ ప్రయాగ వేంకటరమణయ్య గారికిని వల్లావఝ్ఝలనాగోజీరావుగారికిని మేమెంతయుఁ గృతజ్ఞులము.

తప్పొప్పులపట్టికలోఁ జేరని మాప్రమాదములకు వేత్తలు మన్నింతురుగాక.

ఇట్లు

శ్రీ కొ॥రా॥వేం॥ కృష్ణరావు.

సరస్వతీ పత్రికాధిపతి.



శుద్ధాశుద్ధపత్రిక.

పుట.	బంతి.	తప్పు.	ఒప్పు.
3	26	భారతీజానిగాఁ	భారతీజాని గా
4	11	బదివృత్తమైన	బితివృత్తమైన
4	24	దర్వచన	దద్వచన
7	15	జామనజ్ఞ్యుఁడు	జామదగ్న్యుఁడు
8	2	వర్ణితనిరల్మ	వర్ణితనిర్మల
13	10	సుతబంధు	నుతబంధు
20	22	ప్రతావ	ప్రతాప
20	7	తోడఁజేరి	తోడవేరి
20	16	అనుపమ	యనుపమ
21	15	కంరీరవా	కంఠీరవా
22	1	శారభ.	శరభ
22	17	నముపు	ననుపు
23	24	బాణభీహతి	బాణనిహతి
25	20	నాశీనుఁడు	వాసీనుఁడు
29	15	సురక్య	సురకన్య
30	11	బిక్షులతిక	ఓక్షులతిక
31	27	బద్ధాత్మురాల	బద్ధాత్ములార
33	11	యేరిక	యేలిక
35	5	చొప్ప	చొప్పు
36	12	చిద్గగగన	చిద్గగన
39	9	భాషిణ	భాషిణి
41	15	బింబకశ్రీక	బింబశ్రీక
42	29	జూచినయం	జూచియుం
43	4	సుస్వరను	సుస్వరనుచు
43	12	నాలసలో	నలసవిలో
50	24	భవతాచ్ఛిరాయ	భవతశ్చిరాయ
53	7	శకుంకలా	శకుంతలా
57	10	ప్రియుంజవద	ప్రియంవద


57	29	బనివారుఁజేయుపీ	బయివారుఁజేయుపీ
58	23	కాస్యప	కాశ్యప
59	28	దక్షః	రక్షః
60	14	దోయుపుణం	ద్రోయిభరం
60	18	శై	సై
60	19	ముగఁజే	ముంజే
62	15	జింహుఁడు	జిహ్వుఁడు
63	1	జింహుండు	జిహ్వుండు
63	2	మానాసిమర్త్యాసి	మానాశిమర్త్యాశి
63	9	నిసిత	నిశిత
65	8	వ్యవస్త	వ్యవస్థ
65	20	క్షురస్త్ర	క్షురప్ర
66	28	మదంధ	మదాంధ
68	1	మోతో	మోముతో
70	9	రస్మి	రశ్మి
70	13	గాఁగఁగాతరత	గాఁగికాతరత
72	15	బీషణ	భీషణ
72	16	స్వనంబలన్	స్వనంబులన్
73	11	యావక	యానక
73	29	గతుల	తుల్య
75	15	నాలాపించు	నాలాపించె
76	28	సేవించి	సేవించు
79	13	ఫలిచెన్	ఫలించెన్
80	4	...యప్రియుంవదలం	అనసూయప్రియవదం
80	8	నరవింట	నరకింట
82	6	పరసువేది	పరుసవేది
85	15	బేకచ్ఛం	బేకచ్ఛత్రం
86	20	గ్రాసకశంక	గ్రాసకళంక
86	21	వచ్చె	నిచ్చె

89	17	గావునసర్గ	గానవిసర్గ
92	6	మిత్రికుల	మిత్రిముల
95	22	భూకాంత నేలు	భూకాంతయేలు
96	1	జేయఁడే	జేయఁడొ
97	8	పయింప	పయిం
103	26	వాజ్యము	వ్యాజము



శ్రీమదుమారమణాయనమః.

శకుంతలాపరిణయము.



ప్రథమాశ్వాసము.

వత్సాంకుఁడు భక్తవత్సలుఁడు లక్ష్మీప్రాణనాథుండు రా
జీవాక్షుండు సమస్తభూతభువనక్షేమంకరానేకరూ
పావిర్భావుఁడు వాసుదేవుఁ డనుకంపావాసుఁడై దానవి
ద్యావిఖ్యాతుని మంత్రివెన్నని నితాంతశ్రీయుతుం జేయుతన్.

సీ. పూని చరాచరంబు భరించు నొకమూర్తి యుడుపుఁ దృష్టాఖేద మొక్కమూర్తి
యోగించు మనోజ్ఞ మగుహాలతంబొకమూర్తి యొసఁగుఁ జైతన్యంబు నొక్కమూర్తి
యాదిత్యులకుఁ బ్రోవ యైపాల్చు నొకమూర్తి యుడుగణంబుల నేలు నొక్కమూర్తి
విశ్వంబుచీఁకటి విరియించు నొకమూర్తి హోత యై దీపించు నొక్కమూర్తి
యరయ నెవ్వనియందు నయ్యష్టమూర్తి, యిష్టఫలదాత కరుణాసమేతుఁ డగుచు
వెలయఁ జిల్లర నాగయవెన్నమంత్రిఁ, జిరతరైశ్వర్యసంపన్నుఁ జేయుఁగాత.

శా. చేయు న్విశ్వము నెవ్వఁ డంచితకళాశిల్పం బనల్పంబుగా
వ్రాయుం బ్రాణులఫాలపట్టికల నెవ్వం డర్హావర్ణంబు లా
మ్నాయవ్రాతము లూర్పు లెవ్వనికి నయ్యబ్జాతగర్భుండు దీ
ర్ఘాయుష్మంతునిఁ జేయు నాగవిభువెన్నామాత్యచూడామణిన్.

మ. జననీస్తన్యముఁ గ్రోలుచుం జరణకంజాతంబునం గింకిణీ
స్వన మింపారఁగఁ దల్లిమేన మృదులస్పర్శంబుగాఁ బొండ మ
ల్లన యాడించుచుఁ జొక్కు విఘ్నపతి యుల్లాసంబుతో మంత్రివె
న్ననికి న్సన్నన నొప్పుమీఱ నొసఁగు న్భద్రంబు లెల్లప్పుడున్.

సీ. పగడంపుఁ జిగురుఁజొంపము సొంపు విహరింపు కడునొప్పఁ గుఱుచకెంజడలవాఁడు
విదియచందురుతోడ వీడుజోడాడెడు రమణీయదంష్ట్రాంకురములవాఁడు
సీధుపానక్రీడఁ జెంగల్వపూచాయ దొంగలించెడు కన్నుదోయివాఁడు
క్రొత్తనీలాలరంగునకు నించుక మించి మెఱుఁగారు నల్లనిమేనివాఁడు

పృథివి కవతంసమణి యైనబిట్రగుంటఁ, దానకంబుగ నవతారమైనవాఁడు
భైరవస్వామి సకలసంపదల నొసఁగి, మనుచుఁ జిల్లరవెన్నయామాత్యవరుని.

ఉ. మెచ్చగువిచ్చుదమ్మిపువుమేడలలోన నిధానదేవత
ల్వచ్చి కటాక్షసంజ్ఞకుఁ గెలంకులఁ గొల్వఁగ నోలగంబు సొం
పచ్చగనుండు చంద్రముఖి యాదిమలక్ష్మి వసించుఁగావుత
న్మచ్చిగ వెన్నయప్రభుని మందిరరాజమునందు నిచ్చలున్.

మ. పొనఁగన్నేఁగృతిఁ జెప్పఁగాఁ బరిమళంబు ల్పాలకొక్కొక్కచోఁ
గొనరొక్కించుక గద్దెనేనియును సంకోచంబు గాకుండ నా
రసి యచ్చోటికి నిచ్చఁగాత పరిపూర్ణం బంద వాగ్దేవి యిం
పెనలారం దనవిభ్రమశ్రవణకల్హారోదయామోదముల్.

శా. ఆర్థి న్నామక మానసాబ్జమున నధ్యాసీనుఁ గావించి సం
ప్రార్థింతు న్యతిసార్వభౌముఁ బరమబ్రహ్మానుసంధాత నా
నార్థాలంకృతబంధురశ్రుతిరహస్యజ్ఞాత శ్రీభారతీ
తీర్థశ్రీచరణంబు నుల్లసితముక్తిప్రేయసీవల్లభున్.

వ. అని యిష్టదేవతాప్రార్థనంబుఁ గావించి.

సీ. వల్మీకసంభవవ్యాసమౌనీంద్రులవాణి కంజలిబంధపాణి యొసఁగి
భట్టబాణమయూరభట్టారకుల మంజుభాషావిశేషంబుఁ బ్రస్తుతించి
భవభూతిశివభద్రబంధురభారతీహేలావిలాసంబు నిచ్చగించి
మాఘభారవులనిర్ఘాటచాటుసరస్వతీపుణ్యగౌరవముఁ దలఁచి
లల్లటుని గాళిదాసు సౌమిల్లకునిని, భామహుని దండి వామను భాను హర్ష
హర్షసంపూర్ణహృదయుఁడనై కవిత్వ, సమధికస్ఫూర్తికై భక్తి సంస్తుతించి.

క. ఇట్టుల మగుమతి భారత, ఘట్టమునకు నడవయచ్చుఁ గట్టిన కవితా
పట్టాభిషిక్తు నన్నయ, భట్టోపాధ్యాయుఁ దలఁచి పరమప్రీతిన్.

గీ. ఉభయకవిమిత్రు నత్యంతశుభచరిత్రు, భానుసమతేజుఁ గొమ్మయప్రభుతనూజు
సుకృతవిభ్రాజిఁ దిక్కనసోమయాజిఁ, బ్రణుతబహుదేశకవిరాజిఁ బ్రస్తుతించి.

వ. ఒక్కప్రబంధంబు రచియింపఁ బూని యున్నంత.

సీ. సకలభూపాలకాస్థానసౌధంబుల వర్ణింతు రేమంత్రి వాగ్విభూతి
సంతానసురధేను చింతామణుల పెంపు దట్టించు నేమంత్రి దానమహిమ
యాశాంతదంతిదంతాఘాటములమీఁద విహరించు నేమంత్రివిమలకీర్తి

సుకవిగాయకబహుస్తుతిఘోషణంబున నలరు నేమంత్రిగేహాంగణంబు
వాఁడు కౌండిన్యగోత్రాభివర్ధనుండు, మదవదరిసైన్యపతిమానమర్దనుండు
నాగయామాత్యతనయుండు నయవిశేష, విజితసురమంత్రి చిల్లరవెన్నమంత్రి.

వ. ఆమంత్రిమందారం బొక్కనాఁడు పురాణేతిహాసప్రసంగంబుల వినోదించుచుఁ దన
మనంబున.

శా. నల్లిల్లుం గుడియు న్వనంబును నిధానంబుం దటాకంబు రం
జిల్లుం గొండొకకాల మేగ నవివిచ్ఛేదంబునుం బొందు నే
పొల్లుం బోనిది కీర్తికిం గృతియపో భూమండలిం దానికిం
దెల్లంబిప్పుడు రామభారతకథాదీనప్రబంధావళుల్.

సీ. వల్మీకసంభవువాక్యసంపన్నత దశరథాధీశనందనునికీర్తి
సాత్యవతేయువాచావిలాసంబునఁ గౌంతేయపంచకాగ్రణిప్రశస్తి
చిత్తపవచనరాజినిబంధనంబున ధారమహాపురాధ్యక్షుమహిమ
కాళిదాసవచోవిశాలతాప్రౌఢత విక్రమాదిత్యభూవిభునిచరిత
మఱియుఁ దత్తత్కవీంద్రసమగ్రవాగ్వి, భూతిఁ దెలుపుచునున్నది పూర్వరాజ
శీల దానాదిచర్యావిశేషములను, గీర్తిసదనంబు కృతియ తర్కింపధరణి.

క. ఆచంద్రతారకంబుగ, భూచక్రమునందుఁ గీర్తిఁ బోషింపఁగఁ దా
రోచిష్ణు వగుప్రబంధము, వైచిత్రి యొనర్చు సుకవివరుఁడు గలిగినన్.

సీ. నన్నపార్యుఁడు ప్రబంధప్రౌఢవాసనా సంపత్తి సొంపు పుట్టింప నేర్చుఁ
దిక్కనయజ్వవాక్ఫక్కికామోదంబు చెలువు కర్ణముల వాసింప నేర్చు
నాచిరాజుని సోము వాచామహత్త్వంబు సౌరభంబులు వెదచల్ల నేర్చు
శ్రీనాథభట్టు భాషానిగుంఫంబుల పరిమళంబుల గూడఁబఱచ నేర్చు
మహితగుణశాలి పిల్లలమఱ్ఱివీర, నార్యుఁ డాయింటఁ బైతామహంబగుచును
వెలయుచున్నది నేఁడు కవిత్వలక్ష్మి, యఖిలసత్కవినికరంబు నాదరింప.

క. ఆసుకవిచేత శివభజ, నాసక్తునిచేతఁ గశ్యపాన్వయుచేతన్
భాసురనవకవితాల, క్ష్మీసదనునిచేత వలయుఁ గృతిఁ జెప్పింపన్.

మ. అని సాధ్వీమణి నాగమాంబకును విద్యాభారతీజాని గాఁ
దనకుం బుత్రుని వీరభద్రపదపద్మధ్యానశుద్ధాంతరం
గుని నన్నుం బిలిపించి లోనఁ దనకోర్కె ల్పొందడింపంగ మ
న్నన దైవాఱఁగ గారవించి పలికెన్ గంభీరవాక్ప్రౌఢిమన్.

సీ. రచియించినాఁడవు రమణీయవాగ్రీతి నవరసవర్ణనం బభినవముగఁ (?)
ఒరికినాఁడవు తేటపడఁజేసి సారదీయము సత్కవిశ్రేణి యాదరింపఁ
జెప్పినాఁడవు శేముషీవిశేషంబున మాఘమాహాత్మ్యంబు మంజుఫణితిఁ
గావించినాఁడవు ఘనబుద్ధి మానసోల్లాసపారము సముల్లసిత శయ్య
భారతీతీర్థయతిపార్శ్వభాగుఁడుగ, పాతిశయలబ్ధకవితావిభూతి గరిగి
గౌరవముఁ గాంచినాఁడవు కవులచేత, విపులచాటూక్తినిర్నిద్ర వీరభద్ర.

గీ. కలదు చాలంగఁ బ్రేమ నీవలన నాకు, వేడ్కనడిగెదఁ గవులెల్ల వేడ్కపడఁగ
పట్టువాసిగులోపవనచివులందు, సుకృతిగాఁ జేయు నాకొక సుకృతిఁ జేసి.

మ. ప్రఖ్యాతంబన మిశ్రబంధ మన నుత్పాద్యం బనంగాఁ ద్రిధా
వ్యాఖ్యాతం బగువస్తువందు మఱి యధ్యాహారముం జేయఁగాఁ
బ్రఖ్యాతిం బడివృత్తమైన కృతి చెప్ప న్వక్తకు న్శ్రోతకు
విఖ్యాతిం [illegible]గించుఁ బుణ్యమహిమ న్విశ్వంభరామండలిన్.

క. శృంగారము ముఖ్యంబగు, నంగియు నంగములుఁ దలఁప నష్టరసములు
న్వ్యంగ మగు నేఁడ దంకము, బంగారముతోడి యొఱపు బంధము వొందున్.

గీ. బహుపరీక్షము మిగుల శృంగారవతియుఁ, బరిగణింపంగ శ్రీమహాభారతమునఁ
గనఁబడిన శకుంతలాఖ్యానకంబు, నదిప్రబంధంబుఁ జేయు ప్రఖ్యాతి నొంద.

సీ. పరిపుష్టియు న్మాలకు పెక్కుతెఱఁగుల విరుల నెత్తావిగఁ గావించినట్లు
కస్తూరికాకర్పూరకాస్తురితతిచే శ్రీఖండచర్చ వాసించినట్లు
ఉచితంబుగా నందనోద్యానికి నానామాన పరిమళంబులు గూడఁబఱచినట్లు
పరఁగులు [illegible] ప్రసూనకందళములు గొనివచ్చి తేనియఁ గూర్చినట్లు
భారతప్రోక్త[illegible] మూలకారణముగఁ, గాళిదాసుని నాటకక్రమము కొంత
[illegible] [illegible]వహింపఁ, గూర్మిఁ గృతిసేయు నాకు శాకుంతలంబు.

వ. అని బహువచనంబుగాఁ గర్పూరతాంబూలంబు జాంబూనదపాత్రంబున నర్పించి ప్రో
త్సహించినఁ [illegible] ప్రకారంబున మిశ్రబంధంబుగా శాకుంతలం బను ప్రబంధంబు
[illegible] చెప్పఁబూనితి నేతత్ప్రారంభంబునకు మంగళాచారంబుగాఁ గృతి
నాయకుని వంశావతారం బభివర్ణించెద.

శా. [illegible], [illegible]పతిసామ్రాజ్యసమధిగతప్రతిష్ఠుం
[illegible], మండలవకటావతంసమాణిక్యంబున్.

శా. తద్వంశాంబుధిఁ గల్గె మేడనసుధాధాముండు భూమండలి
న్విద్వత్సన్నుతశీలి యాచకసురోర్వీజంబు దిక్పాలయో
షిద్వక్షోరుహహారమౌక్తికమణిశ్రేణీలసత్కీర్తి జం
బూద్వీపావనిపాలమంత్రివిభవాంభోజాటవీచంద్రుఁడై.

ఉ. భూనుతవైభవస్ఫురణఁ బొల్పు వహించిన సోమరాజుప
ల్లీనగరామరావతికి లేఖపమంత్రియుఁ బోలె నీతివి
ద్యానిపుణత్వ మొప్పఁగఁ బ్రధానులలో నుతికెక్కె భామినీ
మీనపతాకమూర్తి యగు మేడనరాజులు గారవింపఁగన్.

సీ. లవణాబ్ధివేలహేలా కాంచి యగునంధ్రధరణిమండలికి ముత్యాలజల్లి
సంగ్రామపార్థరాజన్యరాజ్యశ్రీకిఁ బెంపుమీరిన జగజంపువెల్లి
దాతలు సముదంచిత ప్రసూనములుగాఁ గామితార్థము లిచ్చు కల్పవల్లి
యాఱుపదివాల్గు విద్యలకు నపూర్వఘంటాపథం బైన పట్టనమతల్లి
పంటనృపకౌస్తుభములకుఁ బాలవెల్లి, కదనజయలక్ష్మి తొలుచూలుగన్నతల్లి
విపులభుజగర్వదర్పితవిమతరాజ, రాజిహృద్భల్లి ధరసోమరాజుపల్లి.

క. ఆనగరము పైతామహ, మైన నిజస్థానముగ సమంచితలక్ష్మిం
దానొంది మంత్రి మేడన, జానుగ భజియించె సప్తసంతానములన్.

క. ఆమేడనమంత్రికి సా, ధ్వీమణి మాచాంబకున్ శ్రుతిత్రయముగతి
వ్రామత్రియంబు పోలిక, నాముష్యాయణులు గలిగి రనుపమతేజుల్.

వ. అందు.

శా. దుగ్ధాంభోధిగభీరు రూపజితచేతోజాతు సద్యత్ప్రభా
రుగ్ధాముం గరుణాభిరాము ధృతిమేరుక్ష్మాధరంబు న్సుధా
దిగ్ధస్వాంతు నితాంతదానసురపృథ్వీజాతము న్బాంధవ
స్నిగ్ధుం జిల్లరయెఱ్ఱయప్రభుమణిం జెప్పందగుం బెంపునన్.

శా. అయ్యెఱ్ఱయ్యకుఁ గూర్మితమ్ముఁ డగువెన్నాఖ్యుండు ప్రఖ్యాతిగా
మ్రోయించె న్బహుదేశభూవరసభామార్గంబులం దుల్లస
త్సాయంకాలనటన్మహానటజటాసంఘాటధాటీవళ
త్తోయస్ఫాలనఫక్కికాఘనఘుమత్స్తుత్యంభనిర్ఘోషమున్.

వ. తదనుసంభవుండు.

సీ. గౌతమమునివాక్కుచేత నొవ్వరి మేన వికృతి నొందనినాఁడు వేల్పుఱేఁడు
బెండ్లిలోఁ గిరిజాన్యబింబంబుఁ జూచుచోఁ దాల్మివీఁడనినాఁడు తమ్మిచూలి
కలశపయోరాశి చిలుకుకవ్వపు కమ్మకుంది కబ్బనినాఁడు మందరంబుఁ
గాలికావిభుని డాకాలితాటింపుల కమలుచేరనినాఁడు కుముదహితుఁడు
భోగధీధైర్యకాంతులఁ బోల్పఁబోలుఁ, గాని నాఁటికి నేఁడీతు గాదనంగ
వెలసె వెన్నయయనుజుండు వినయధనుఁడు, త్యాగశిబిరాజు చిల్లరనాగరాజు.

క. ఆనాగసచివధీమణి, శ్రీనాయకుఁ డిందిరను వరించినకరణి
జ్ఞానవతీతిలకముఁ బ్ర, ధ్వానుతగతిఁ బోతమాంబ వివాహం బయ్యెన్.

ఉ. ఆపురుషావతంసమున కాసుచరిత్రకు నుద్భవించి రు
ద్దీపితకీర్తి వెన్నయయు ధీనిధి మేడనయు న్సమస్తవి
ద్యాపరమేష్ఠి యాదెనయు ధార్మికుఁ డెఱ్ఱనయు న్ప్రధానున
ల్లాపుఁడు వీరభద్రుఁడును లాలితనీతికళాధురంధరుల్.

వ. ఇట్లు సముచితదానవంచితకల్పతరుపంచకం బగునాయమాత్యకుమారపంచకంబునందు

మ. కులపాథోనిధిపూర్ణచంద్రముఁడు దిక్కుంభీంద్రహేలాకట
స్థలనీరంధ్రమదప్రవాహలహరీచక్రాంగసత్కీర్తికుం
డలిరాట్కుండలపూజనారతుఁ డఖండశ్రీసమన్వితుఁడై
వెలసెం జిల్లర వెన్నమంత్రి సకలోర్వీచక్రవాళంబునన్.

క. వెన్నయ కూరిమితమ్ముఁడు, సన్నుతచరితుఁడు సమస్తజనసమ్మతుఁ డు
త్పన్నతవాచావైభవ, పన్నగపతి మేడమంత్రి ప్రస్తుతి కెక్కెన్.

ఉ. మేడన పేర్మిఁ గొండెఁ బుడమిన్ నయసంపద దేవమంత్రితో
నీడన యాచకావలికభీష్టపుటీగులకల్పశాఖికిం
జోడన ధీజనస్తుతవచోవిభవంబున శేషచక్రివాఁ
డోడన పాటిగా నతనితోఁ బెఱమంత్రులు జాడుబేడనన్.

శా. ఏ వన్నారెన్నిక కెంద తే సచివులత్యుచ్చోదరుల్బాలనం
పన్నాభ్యారలఁ గింపచానల గణింపంబోరు వాగ్వైఖరు
ల్మిన్నల్ముసివెలుంగునత్కవిజను ల్మేడయ్య వర్ణింతురా
వెన్నామాత్యు సమంగుఁ డమ్మని జగద్విఖ్యాతచారిత్రునిన్.

క. అతనితనుజన్ముండగు, నాతఁడు బుధవిబుధతరువు నలినదళాక్షీ
మాతృసమసమం డాదెన, భూతలము యశఃపటీరమున వాసించెన్.

ఉ. ఆదినృపప్రధాను లెనయాదురుగాని సుధీగుణంబుల
న్నెమ్మదిని నేటివారి నుపమింప సమానులుగారు ధర్మన
మ్మోదికి సత్కళానివహమోహన వేదికి లోకహ్వాన్మదు
త్పాదికి మిత్రభృత్యహితబంధువినోదికి మంత్రియాజికిన్.

సీ. కులసమాగతధర్మగుణరక్షణమున సీతాకాంతు రెండవతమ్మునికిని
నవికారనవమోహనాకారమునఁ బురందరసూతి రెండవతమ్మునికిని
సన్నుతాక్రాంతవిశ్రాణనంబునఁ బరేతస్వామి రెండవతమ్మునికిని
సుకృతసంధుక్షణాశోభితామలబుద్ధి దశకంఠు రెండవతమ్మునికిని
ధరణి వెన్నయ్య రెండవతమ్మునికిని, సాటియనవచ్చు నవపిలసద్గుణముల
నఖిలబంధుజనంబుల నాదరింప, సన్నుతివహించు నాదెన సచివవరుఁడు.

వ. తదనుసంభవుండు.

సీ. జలజసంభవుఁడు ప్రజ్ఞావిశేషంబున నిర్జరాచార్యుండు నీతిగరిమ
వాతాశనస్వామి వాచానిరూఢత ధర్మనందనుఁడు సత్యప్రశస్తి
జహ్నుకన్యాసూతి సచ్చరిత్రంబున శైలారి శంభుపూజనము కలిమి
జామదగ్న్యుఁడు ప్రతిజ్ఞాపాలనంబున సౌమిత్రి భ్రాతృవత్సలతపేర్మి
వంశవనవాటి చైత్రుఁ డన్వయపయోధి, చందిరుఁడు గోత్రజలజకాసారతిగ్మ
కరుఁడు కులనందనారామకల్పతరువు, మహితగుణశాలి యొజ్జనామాత్యమౌళి.

గీ. యజ్జనామాత్యు ననుజన్ముఁ డహిపభూష, ణాంఘ్రిపంకేరుహభ్రమరాయమాన
మానసుఁడు మానధనుఁ డసమానగుణుఁడు, వీరభద్రుండు వితరణవిబుధతరువు.

ఉ. ఈజగ మెల్లనుం బొగడు నెప్పుడు నెన్నికచేసి నిత్యవి
భ్రాజితనీతిమార్గబలభద్రుని జాతకృపాసముద్రునిం
బూజితరుద్రుని న్వివిధపుష్పశరాసనకేలిభద్రుని
ర్వాజితదానసంపదమరుద్రుని జిల్లరవీరభద్రునిన్.

వ. ఇట్లు విశిష్టమాతాపితృజన్ములు నభినంద్యసౌజన్యులు నగువీరలయందు.

సీ. కూర్చుండుపయసునఁ గూర్చుండ నేర్చెను ననుదినత్యాగసింహాసనమునఁ
గొంకక నడ నేర్చుకొనుచుండి నడనేర్చెఁ దప్పక వేదోక్తధర్మసరణి
మాటలాడఁగ నేర్చు నాఁటనుండియు నేర్చెఁ బలుకంగ హితసత్యభాషణముల
చదువంగ వ్రాయంగ నరవడి నేర్చియు నేర్చెను గార్యంబు నిర్వహింప
వినయమున కాకరంబు వివేకమునకు, సీమ జన్మస్థలంబు దాక్షిణ్యమునకు
నాలవాలంబు విద్యల కరయ మూర్తి, మరుఁడు చిల్లరవెన్నయామాత్యవరుఁడు.

చ. అతఁడు వివాహమయ్యె సముదంచితవైభవ మొప్పఁగాఁ బతి
వ్రత యగు భైరమాంబయును వర్ణితనిర్మలవాగ్విలాస వా
క్పతియగు సూరమంత్రియును భాగ్యఫలంబునఁ గన్న యన్నకెఁ
క్షితి వవసూయతోడ సరిసేయఁగవచ్చు లసద్గుణాన్వితన్.

సీ. మాంగళ్యశృంగార మంగీకరించి వర్తించుచోఁ బార్వతీదేవిగుణము
నఖిలార్థులకును నిష్టార్థంబు లిచ్చి సంభావించుచో రమాదేవిగుణము
హితమితోక్తుల చేత నెదిరికిఁ బ్రీతి నొందించుచో భారతీదేవిగుణముఁ
బరమపాతివ్రత్యపరతమై పతిభక్తి గావించుచో శచీదేవిగుణము
వసుస నేనోము నోఁచి యొప్పరసెఁగాక, సతుల కిట్టిగుణంబులు జగతిఁ గలవె
యనఁగఁ బొగడొందె సుతబంధుజనకగంబ, యాస్యజితపూర్ణశశిబింబ యన్నమాంబ.

శా. శ్రీవత్సాన్వయసింధుజాతయగులక్ష్మింబోతి నన్నాంబికం
దేవింగా వరియించి యాపరమసాధ్వీమాళిరత్నంబుతో
శ్రీవత్సాంకుఁడు వోలె వెన్నన ఘనశ్రీమంతుఁడై సత్కృతు
ల్గావించె న్నిజబంధుమిత్రతతికిం గార్హస్థ్య మొప్పారఁగన్.

సీ. రక్షించె బంధువర్గముఁ బ్రమోదం బంద నర్థుల కిచ్చె నిష్టార్థసమితిఁ
గట్టించె ఘనతటాకంబు లంబుధులుగా ధర్మకాననములు తెఱచు నిలిపె
స్థిరసమున్నతి సంప్రతిష్ఠించె నల్లిండ్లు వరనిధానంబులు త్వరఘటించె
నన్నసత్రము లెడరైనచో సాగించె నోలిఁ జేయించె దేవోత్సవములు
సప్తసంతానములుఁ జేసి జలధినేమిఁ, జేసె ధర్మంబు లెన్నేనిఁ జెలువుమిగులఁ
జేయుచున్నాఁడుసుకృతంబులాయితముగ, మనుజమాత్రుండె వెన్న యామాత్యమాళి.

ఉ. వెలయుం జిల్లర వెన్నయప్రభుఁడు దా వేదోక్తి సంసిద్ధి వే
శ్లఁ బ్రాసాదపు పంచవర్ణమునఁ గాలగ్రీవుఁ బూజింపఁగా
నలవాటై మఱి యొండెఱుంగవు తదీయశ్రీనివాసంబునం
బలుకుం బంజరశారికాశుకములు న్పంచాక్షరీమంత్రమున్.

చ. విడువక సోమవారములు వెన్నన సేయఁగ వత్సలత్వ మే
ర్పడి తనుదాన వచ్చి నిజభక్తసుఖంబుల నారగింపఁగాఁ
దడఁబడి పోక గంధములతావులు పూనిన పద్రసంబులం
గడుగఁబడెం గళస్థవిషకల్మషమూర్ధశశాంకమాళికిన్.

సీ. విలసితంబైనకాపత్రి వెన్న యారాధ్యమణిపత్తయగు శైవమంత్రశక్తి
సమధికస్ఫూర్తితో శాశ్వతైశ్వర్యబీజంబైన శంభుపూజాఫలంబు

ప్రమథాధిపతిఁ గూర్చి భక్తితోఁ గావించు సోమవారవ్రతసుకృతగరిమ యన్నమాంబిక కంధరాంతరంబునఁ జాల శోభిల్లు మంగళసూత్రలక్ష్మి సకలసౌభాగ్యములకును సాధనములుఁ, గారణంబులుఁ దగుబోధకములుఁగాఁగ సచివసంఘంబులోనఁ బ్రశస్తిఁగాంచె, విశ్వనుతకీర్తి చిల్లరవెన్నమంత్రి.

షష్ఠ్యంతములు.

క. ఏతాదృశగుణగణ వి, ఖ్యాతునకును నిత్యఘనదయాన్వితునకు నుక్
శ్రోత్రితపదానందునకును, బోతాంబాగర్భజలధిపూర్ణేందునకున్.

క. శరనిధిగాంభీర్యునకును, బరహితకార్యునకుఁ దుహినపర్వతకన్యా
వరపదపంకజపూజా, కరికాలునకును నిరస్తకరికాలునకున్.

క. బాలామదనునకు రమా, హేలాసదనునకు బంధుహితజనరక్షా
శీలాయతమతికిని నిఖి, లేలాజనవినుతసురమహీధరధృతికిన్.

క. కౌండిన్యగోత్రునకును, ద్దండాహితసచివమతిలతాదాత్రునకుం
బండితచింతామణికిఁ బ్రి, చండవచోవిభవవిష్ణుశయ్యాఫణికిన్.

క. అన్నాంబికానమంచిత, వ్యాన్నలినాదిత్యునకు మహీదివిజానీ
కాన్యత్యునకును జిల్లర, వెన్నామాత్యునకు సత్కవిస్తుత్యునకున్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధియు నభీష్టఫలసిద్ధియుం గా నాశీర్వదించి నాయొనర్పం బూనిన శాకుంతలకావ్యకథాలతాలవాలం బగు పురీలలామంబు.

సీ. పద్మరాగోపలప్రాకారరుచిజాలగండూషితవ్యోమమండలంబు
పాతాళజలఝరీపర్యాప్తకల్లోలసుకుమారపరిఘోపశోభితంబు
శక్రనీలశిలావిశాలగోపురరోచిరనమయజనితమిథ్యాతమంబు
కనకగోపానసీఖచితముక్తాఫలరాజీవలగ్నతారాగణంబు
రాజసదనాగ్రదేశవిరాజమాన, తోరణాలీనమణిగణద్యుతివితాన
విభవలక్ష్మీవిలంబిత విలసదింద్ర, చాపరుచిచాపలము హస్తినాపురంబు.

ఉ. ఆపురి నున్నతస్ఫటికహర్మ్యవిభాపటలంబు నింగి ను
ద్దీపితమై చెలంగ నది దివ్యతరంగిణి యెత్తి వచ్చెఁదా
నీపయితోవిసంచు బయలీఁదుచుఁ గోయఁదలంతు రగ్రకం
స్థాపితహేమకుంభములు తామరలంచు వియచ్చరాంగనల్.

మ. దివిఁబ్రాకారము ముట్టియుండఁగఁ దదుద్దేశంబునం గోటతోఁ
దవులుం బకృము నిక్కమంచుఁ బురవీఁదనాక పార్శ్వంబులం

గవనుం దోఁచిన నూరయత్నమున రాఁగా నాటఁ గాఁబోలుఁ బో
రవితే రుత్తరదక్షిణాయనములం బ్రాపించి దీపించుటల్.

శా. ప్రాసాదోపరి నాట్యశాలికలపైఁ బద్మాననల్ రత్నా
భ్యాసక్రీడ లొనర్పఁ దద్ద్యుమిరయవ్యాయామజంబైన ని
శ్వాసామోదముఁ బ్రోదిసేయు నికటస్వర్వాహినీకూలకు
ల్యాసంవర్ధితకేసరప్రసవమధ్వాసారసౌరభ్యముల్.

ఉ. మెలఁతుక లప్పురి న్మిసుమమేడలఁ గ్రీడలు సల్పుచుండి మిం
చులు జళిపించు కన్గవలసోరనగండ్లను జూడ నీడగుం
దెలుపును నల్పుఁగూడ నెడఁ దెవ్వనిచూపులఁ గైరవంబులుం
గలువలు దోరణావళులు గట్టినయట్లగు రాజవీథులన్.

క. పురికోటరత్నదీప్తుల, నరుణములై చుక్కలుండ నంగారకునిం
బరికించి యందుఁ దెలియక, కరమువిచారింతు రెంత కార్తాంతికులున్.

క. పరిఘాజలంబులు మొదలను, సురనదినీరాడుపరికి చుట్టుననుండం
బరికోట లగ్గవట్టఁగ, నరిది వితర్కింపవాన వాదులకైనన్.

ఉ. శ్రుతి గవ్రుకొందినం గమలసూతికినైనను దీర్చి చెప్పనే
రతురు పురాణశాస్త్రములు ప్రొద్దున నిండ్లను గీరశారికా
తతులు పరీక్షలే విని ముదంబును బొందుదు రిందు బ్రిట్టముం
గ్రతువులు వేయొనర్చినను గైకొన రప్పురి విప్రసత్తముల్.

ఉ. మందరగోత్రధీరు లభిమానధను ల్పురభేదివచ్చినం
గ్రిందుపడంగ నేరని యరిందము లంచితనిత్యభోగసం
క్రందను లార్తరక్షణపరాయణు లంబుజలోచనాశుక
స్యందను లర్థిలోకహరిచందను లాపురిరాజనందనుల్.

ఉ. తెచ్చుచు వెట్టుమన్నఁ బదివేలకు నుద్దరు వోల్ల రర్థము
దెచ్చిన శేషనాదలల దివ్యమణు ల్వాలెనన్న విల్వలన్
హెచ్చను గుంచు సాదుకొన కిత్తురు లాభముఁ గోర కెన్నఁగా
నెచ్చటఁ గోటికిం బడగ యెత్తినవైశ్యులు గల్గ రప్పురిన్.

క. సంగరము లేక యుండిన, సింగంబులఁ బులుల సమదసింధురముల వే
టాడి నొడిసి పడవైతురు, పొంగునఁ దమ కబ్బనుపోక పురి వీరభటుల్.

శా. పక్షంబు ల్మును శాలిహోత్రుఁడు శపింపం బోయినం బోవనీ
శిక్షానైపుణి నుక్కుతేజుల నధిక్షేపింపఁగాఁ జాలిన
ట్లక్షీణత్వర నింగికైన గతిసేయంజాలు నుచ్చైశ్శ్రవ
స్సాక్షాత్కారము లప్పురిం దురగముల్ ఝుంఝాకళాసంపదన్.

మ. గణనాతీతములై సురేంద్రుఁ డలుక ల్ఖండింప వజ్రాయుధ
ప్రణరక్తంబున బిందువు ల్పొడమగా వర్తిల్లు జాతవ్యథా
క్వణనంబై పటుబృంహితంబులు చెలంగ న్సామ్య మొందింపఁ బ
ట్టనమార్గంబునఁ బత్తు పెద్ద నడగొండ ల్పోలు శుండాలముల్.

సీ. హరినీలరుచుల నీలాలకంబులు గావు చిత్తజు మధుపశింజినులుగాని
క్రొన్నెలవంక లాగుల భ్రూలతలు గావు విషమాస్త్రు తియ్యని విండ్లుగాని
యాలసంబులైన వాలారుఁ జూపులు గావు రతిరాజు మోహనాస్త్రములుగాని
బంధురస్థితిఁ బొల్చు కంధరంబులు గావు కందర్పు విజయశంఖములు గాని
నలినదళలోచనలు గారు నడువనేర్చు, కంతునవశస్త్రశాలలు గాని యనఁగ
నంగకంబుల సౌభాగ్య మతిశయిల్ల, వారసతు లొప్పుదురు పురవరమునందు.

చ. వెలకుఁ దగం బ్రసూనములు వేఁడుచు మార్వరికింప నెత్తులం
గలసి చిగుళ్లు వెట్టి యెడకట్టిన క్రొవ్విరిమల్లెపూవు టె
త్తులు దశనాధరద్యుతులఁ దోఁచినఁ బైకొనసరిమిగా విటు
ల్వలువగ వారి చిత్తములు విల్తురు తత్పురిఁ బుష్పలావికల్.

మ. నసుసుల్ చొచ్చి సరోజకోటరకుటీసంవర్తికా చారు కే
సరగుచ్ఛంబులు గ్రొచ్చి బాహ్యవనపుష్పశ్రేణి నిర్యన్మధూ
త్కారముం దెచ్చి తదీయ సౌరభము లుద్గారించుచు న్సంతత
స్మరసంజీవనమై చరించుఁ గలయ న్మందానిలుం డప్పురిన్.

గీ. శశవిషాణంబు గగనపుష్పంబు లైన, వణిజు లిండులలో విలువంగఁ గలవు
హంసగమనల మధ్యంబునందుఁ దక్క, లేమి యేవస్తువులయందు లేదు పురిని.

వ. ఇత్తెఱంగున సమస్తవస్తువిస్తృతి విసారించి పయఃపారావారంబు ననుకరించుచు సర్వతోముఖదర్శనీయంబును సదాగతిసంచారసముచిత బహుహరిమనోహరంబును సంతతానందభోగలీలాలాలితపురుషోత్తమోపేతంబును సమున్నతలక్ష్మీజనకంబును నైన యమరావతియునుం బోలె శతముఖపవిత్రీయమానంబును నలకాపురంబునుం బోలెఁ బుణ్యజనాకీర్ణంబును మధురాపురంబునుం బోలె సుగ్రీవసేనాభిరక్షి

తంబును నంతరిక్షపథంబునుం బోలె ననువర్తితమిత్రరాజనంబాధంబు నుబరమేశ్వరవామభాగంబునుం బోలె నుత్తమశ్లోకబంధురంబును రత్నాకరం బయ్యును నష్టిమప్రదేశసుగమంబై ముక్తామయం బయ్యును భూరిక్షమోపేతంబై స్ఫటికటితహర్మ్యస్యవైభవోదారం బయ్యును జిరప్రభాభాసురంబై మంగళాచారమహితం బయ్యును సౌమ్యపరిచారికాధిష్ఠితంబై యారూఢపాతివ్రత్యంబు క్రీడాకందుకంబులయందును బరిచితస్నేహనాశంబు రత్నదీపంబులయందును నీరసత్వంబు సముద్రంబులయందును దాసనోషంబు పద్మరాగాది మణులయందును యతినిబంధంబు పద్యంబులయందును జారిద్ర్యంబు విద్రుమాధరామధ్యంబులయందును బదభేదంబు వాక్యంబులయందును గాని దనయందు గలుగదననొప్పు నప్పురంబు దాఁ బువాళించు నన్నసున్నంబుచేత లేత వెన్నెలలు నెమ్మించు గొప్పిమ్మించులుం గలమేడలు నావిరాజితంబు లగువాడలును రేయెండకు మాఱుమండు పడాలువన్నె బంగారుమున్న ఎసన నద్దుకొనవై చియద్దంబుల మీఁద వలె నుండ సున్నచేసి విన్ననువున మెఱుంగువెట్టినం బొక్కిన జిక్కుం జీరువారుచుం దళతళ వెలుంగు వేదులఁను విలసితంబులగు వీధులను బూర్వంబునం బార్వతి యొతింగిన తెఱం గగ్గిరికన్యచేతం బాణపుత్రి నేర్చినరీతి నారక్షి రాజరాజనందనందనచేత ద్వారవతీగోపికాపికవాణు లభ్యసించిన బుద్ధి శుద్ధదేశినృత్త్యంబుల విశేషంబులు భిత్తిభాగంబులం జిత్తరువులం జిత్తరంజకంబు లగుమఁ బ్రత్యక్షభంగి నంగీకరించు విలాసలీలలను విలసిల్లు నాట్యశాలలును నాకపీఠ నాకనంబెక్క విశ్వకర్మ నిర్మించిన తాపురంబులఁ బోలు గోపురంబుల మీఁదికి రాఁ బో సువరంబులుగాఁ గట్టినం గారుకొనుచు నేచిన మేచకద్యుతులు పుక్కిలించు శిలాప్రపలసోపానంబు లన సాదనంబు లగు ప్రాసాదంబులును నుదంచచ్చంచరీకచక్రహంసక్రౌంచజలపక్షికులకలకలంబులం గోలకోలమను కొలంకుల నలంకరించు పంకరుహకుముదకువలయకల్హారషండంబులం దండతండంబు లగుతాప్రలం గదంబించు బావులును జిత్తంబు లుబ్బి గబ్బితనంబున విత్తంబు లొడ్డి నైత్తంబు లాడి మోడిఁ ధనంబు లాడినంగాని పెట్ట మనుదిట్టమాటలం బుట్టిన విగడంబులై యుద్ధపత్తంబు లగుపంతంబులఁ గుంతంబులం గొని వచ్చు జూదరిదట్టంబుల కా వ్వగురవ్వకొట్టంబులను వినోదంబులకు నాకరంబును విశ్రామంబులకు సీమయు విక్రమంబునకు నెలవును విజయంబునకుఁ దానకంబును విద్యలకు నుపాధ్యాయుయు వితరణంబులకు సదనంబును విభవంబులకుఁ బ్రభవస్థానంబును విలసనంబులకు నివాసంబును నైన యప్పురి కధీశ్వరుండు.

సీ. విశ్వసన్నుతశాశ్వతైశ్వర్యపర్యాయకుటిలకుండలిరాజ కుండలుండు
దిగిభశుండాకాండదీర్ఘబాహాదండమానితాఖిలమహీమండలుండు
జనసన్నుతానన్యసామ్రాజ్యవైభవశ్లాఘాకలితపాకశాసనుండు
కులశిలోచ్చయసానుకోణస్థలన్యస్తశస్తవిక్రమజయశాసనుండు
భాసమాన మనీషాంబుజాసనుండు, సకలదేశావనీపాలమకుటనూత్న
రత్నరారజ్యదంఘ్రినీరజయుగుండు, శంబరారాతినిభుఁడు దుష్యంతవిభుఁడు.

మ. రజనీనాథకులావతంసుఁ డసిధారాదారితారాతిరా
డ్గజకుంభప్రణమార్గనిర్గళితముక్తారక్తహారుండు స
ద్విజసంతర్పణకేళిలోలుఁ డఖిలద్వీపావనీపాలది
గ్విజయాన్వితుఁడు పాపభీతుఁడు మహావీరుం డుదారుం డిలన్.

మ. ప్రజ లెల్లం జయవెట్ట ధర్మమహిమం బాలించె వీరారిభూ
భుజుల న్వేల్పులఁ జేసి యధ్వరములం బ్రోచెం బదాంభోజన
మ్రజనాధీశులఁ గాంచి నిల్పె నిజసామ్రాజ్యంబుల న్సర్వసా
ధుజనస్తుత్యుఁడు సత్యకీర్తి యగు నాదుష్యంతుఁ డత్యున్నతిన్.

సీ. నిచ్చెనఁ జేసె దోర్నిశితాసి యేరాజు దివికేగు సమదప్రత్యర్థిభుజులకుఁ
గల్పవృక్షముఁ జేసెఁ గరకాండ మేరాజు భూచక్రమునఁ గల యాచకులకు
గేహాబ్జములఁ జేసెఁ గ్రేఁగన్ను లేరాజు చెలఁగి సంక్రీడింప సింధుసుతకుఁ
బూఁటకాపుగఁ జేసె భుజశక్తి నేరాజు ఫణిరాజు మోచు భూభరమునకును
నతని వర్ణింపఁ దగదె శీతాంశువంశ, రాజహంసంబు దానధారాప్రవాహ
జలపరిక్షాళితాఖిల కలుషనికరు, నంచితాశ్రాంతకృపుని దుష్యంతనృపుని.

ఉ. ఆజననాథయూథమణి యందుదయంబును బొంది దిగ్జయ
వ్యాజమునం బ్రతాపనలినాప్తుఁడు కీర్తివిధుండు రాఁ దదు
ద్వేజితులౌటఁ గాదె పరివేషమిషంబున నాత్మగుప్తికై
యోజనమర్చికొంద్రు రవియుం గమలారియు నింగివప్రముల్.

సీ. ఆలానదండంబు హేలాహవాహూతరిపురాజధరణికరేణువునకు
మానదండము మహామనుజేశగర్వాబ్ధిగంభీరతాపరీక్షావిధికిని
నాళదండము సమున్నతజయశ్రీవధూసముచితక్రీడాబ్జసౌధమునకు
నాధారదండంబు హరిణాంకకులకుభృజ్జనశుభ్రకీర్తిధ్వజంబునకును

యష్టిదండంబు వృద్ధశేషాహిపతికి, మూలదండంబు సైన్యసముద్రతతికి
కాలదండంబు శాత్రవక్ష్మాపగతికి, బాహుదండంబుఁ జెప్పఁ దత్పార్థివునకు.

ఉ. [illegible]మున రెండుతత్త్వములు శాస్త్రులు చెప్పుదు రందులోపలన్
[illegible]డమె కాని యొక్కఁ డయినం బొడఁగానరు వాని రెంటిలో
సగుణముఁ బట్టి నిర్గుణము శత్రువధూగళసీమలం జను
ల్పాగడఁగఁ జూపు నవ్విభుఁ డపూర్వముగా ఘనశాస్త్రపద్ధతిన్.

ఉ. పాయక శిష్టలోకపరిపాలనముం బహుదుష్టశిక్షయుం
జేయుదు రాజ్య మవ్విభుఁడు సేయఁగ దారు నిజప్రయోజనం
బేయెడలేక యున్న ధరియింతు రుదంచిత లాంఛనార్థమై
తోయజనాభుఁడు న్రవిసుతుండు సుదర్శనకాలదండముల్.

సీ. చెలపనేరఁడు విశ్వసించియుండినవాని నఖిలశింపఁగ నేరఁ డన్యవనిత
నిందింపనేరఁడు నీచశత్రుగణంబు బొంకనేరఁడు హాస్యమునకుఁ బలికి
విడువనేరఁడు చెడ్డవిటునిఁ జేపట్టినఁ గడపనేరఁ డర్థిగణమువాంఛ
నడుగువెట్టఁగ నేరఁ డపయశం బగుత్రోవఁ జనఁగ నేరఁ డాప్తజనము విడిచి
యొకపని సేయనేరఁ డాహవముఖమునఁ, గ్రించువందును సేరఁడు కీర్త్యానర్హ
నరుమ నేరఁ డెన్నఁడు రవనిజనులు, విపులయశుఁడైన దుష్యంతవిభునివలన.

వ. ఆరాజపరమేశ్వరుం డొక్కనాఁడు శుకతుండరోచిరుద్దామవిద్రుమస్తంభసంభార సమున్నతంబును హాటకమణివిటంకాలంకార విశ్రుతనిశ్రేణికాపదగమ్యమానచంద్రశాలోపకంఠంబును గంధేశాలకంఠమేచకరుచిక్రీడాచతుర సితేతరపట్టపటల రచితమన్యపశిలాశలాకానీలనీలచ్ఛర్ది విలగ్న వినూతన కేసరస్తబకనిబిడబిసక సక కుముదారవింద సౌగంధికసందర్శితకపటగగనపుష్పంబును నభిరామదూర్వాదళ దామకోమలప్రభాపటలగర్వసర్వస్వపశ్యతోహార హారిదుపలభిత్తికాంత రజతదూ[illegible]నంబును వశక్షకిరణచ్ఛవిచ్ఛటావిస్ఫుట స్ఫటికపాషాణఫలకసోపానమూ[illegible]ప్రదేశద్వారవిద్యోతమానవిపులతపనీయకవాటాలంకృతంబును నభ్రంకష[illegible]శిఖరస్థాపితశాతకుంభకుంభకాంతి గండూషితనభోమండలంబును ద్రయ్యంత రా[illegible]విచిత్రరత్నకుడ్యానవిన్యాసంబుల శోభిల్లుసభాసౌధంబున నమూల్యరత్న కీలనజాజ్వల్యమానకల్యాణభద్రపీఠాంతరంబున నాసీనుండై యొక్కమంజువాణి [illegible]చామరంబును నొక్కజోటి వీటికాపేటికయు నొక్కబాల యాలవట్టంబును

నొక్క కరటిగమన సురటియు నొక్క లేఁజిగురాకుఁబోఁడి కాళాంజియు నొక్క
చందనగంధి గందవొడి బరిణయు నొక్క పుండరీకనయన యగరుధూపధూమకరండం
బును నొక్క కన్య పన్నీరుతోడి కప్పురంపుగిండియు నొక్క భృంగాలక బంగారుప
గెడయు ధరియించి డగ్గఱి కొలిచియుండఁ బాండ్యపల్లవపాణి యాటలాడ చో
ట కరహాటకళింగాంగవంగబంగాళచోళనేపాళకాది భూపాలక కుమారవర్గంబు
దగిన నెలవులం బలసి సేవింప హితపురోహితామాత్యబంధుమిత్త్రభృత్యపాఠక పీఠమ
ర్దవిదూషకాదులు భజింప సుధర్మాంతరంబున నోలగంబైన దేవేంద్రుండునుం
బోలె సాంద్రవైభవంబునం గొలువు గూర్చుండిన యవసరంబున.

ఉ. జుంజురుపల్లవెండ్రుకల జొంపములుం గల మస్తకంబులుం
గంజిగురాకుఁ గెంపుదళుకొప్పెడు వట్రువకన్నులుం జర
త్కుంజరచర్మపట్టములకున్ సరివచ్చు వెరళ్ల మేనులు
న్మంజులుగొల్వఁ గొందఱు సముద్ధతి వచ్చి పుళిందవల్లభుల్.

సీ. కాననేత్తువుల ముక్తములైన ముత్యాలు ముదిరిపండిన మంచి వెదురుఁబ్రాలు
దినములోఁ గ్రొత్త యొత్తిన కజ్జజవ్వాది ముక్కలు ముఱియుని మొరళిపప్పఁ
జంద్రకారుచిఁబోల్చు చమరవాలంబులుఁ బొందుగాఁ గాఁచిన పూతిమదువు
అలఁతి దంతంపుఁ గాముల పీలిసురటులు శోధించిన పడిచిన జుంటితేనె
శమ్మళిల్లులు పెల్లులు కారుకోళ్లు, కన్నదెఱవని కస్తురిగమిశిశువులు
పులులకూనలు భల్లూకపోతకములు, నాదిగాఁ దెచ్చి పతి కుపాయనము లిచ్చి.

వ. ప్రణామంబు లొనర్చి కేలుదోయి ఫాలంబులం జేర్చుకొని వినయవినమితస్కం
ధులై క్రీంగంటిచూపుల నెఱ్ఱతారల వారం గనుంగొనుచున్న వారల నవలోకించి చిత్తం
బు మృగయాయత్తం బగుటయు నృపోత్తముం డిట్లనియె.

క. దలముగ క్రొవ్విన మృగములు, గలిగి సమీపమున నేఱుఁ గాలువయేదేఁ
గలిగి తఱచైన తరువులు, గలిగిన పేరడవి యొకటఁ గలదు గణింపన్.

క. నావుడు వారలు విభుతో, దేవర వేఁటాడవలచితే విచ్చేయం
గావలయును యమునాతటి, నీవరసీమంతి కావని వనమ్మునకున్.

క. రోమము వెతికిన నెత్తురు, నామములే తోడలు చమురునం జేసినయ
ట్లాము గవిసియుండును నా, నాముఖయూథంబు లవ్వనంబునఁ గలయన్.

గీ. ఊళ్లకూళ్లు సమీపమై యునికిఁ జేసి, లేశమైనను గోరగామి లేమిఁ జేసి
యచటవారెల్లఁ బసికి మేయంగఁ గలిమి, నగరి కీలార మున్నది నరవరేణ్య.

ఉ. జల్లెడ పాటువడ్డ యవసంబుల మేసి సమీపసీమలం
జల్లని నీరు ద్రావి సుఖశంగతి దాఁటులు గ్రేపు లాఁగగాఁ
జొల్లగఁ జేసి గోవృషభము ల్మది కింపులుసేయ నుండియుం
జల్లిక జెబ్బులు ల్దిరుగ సాధ్వస మందును మంద ధేనువుల్.

ఉ. సాయకపుంఖితంబు లగుచాపములుం ధరియించి యుక్కునం
బాయక రేయునుం బగలుఁ బాలెము వెట్టి మెకంబుఁ గన్నచోఁ
జేయము బొంచి రాఁ దెఱపి యీక చరించుచునున్న మంద క
శ్యాయతపర్ణసత్వ నినదావళి హాపళి మాన దెప్పుడున్.

గీ. కోలఁబడినై దుగుదిగుర్చుకొనఁగ నేయ, వచ్చు మృగముల నెమకంగవలవద చటు
పసికి నయ్యెడు కీడు వాసంగఁగలదు, వేడుకకు నియ్యకొగాఁగ వేఁటాడగలదు.

వ. అవల దేవరచిత్తంబు కొలఁది యనిన గోరక్షణంబున దుష్టమృగశిక్షణంబువలన సుకృతంబుగా మృగయాసౌఖ్యంబు సిద్ధించె దేవరప్రసాదంబు జాదులుంబలె నయ్యె వని యమాత్యుల యనుమతంబునం గొలువుదీర్చి యందఱ సముచితప్రకారంబున వీడుకొలిపి వేత్రహస్తులం బిలిపించి పట్టనంబున మృగయావిహారసన్నాహంబు నటం జాటించిన.

సీ. పులిమల్లఁ డడవిపోతులరాజు గరుడుండు గాలివేగంబు పందేలపసిఁడి
విష్ణుప్రసాదంబు వెండిగుం డులపరి పచ్చిమిరియము వెట్టిపుచ్చకాయ
వేఁటమాణిక్యంబు విరవాది మెడబల్మి పెట్టుఁగాఁడు వకారి పిడుగుతునుక
జిగురుఁడు చిత్రాంగి శ్రీరామబాణంబు పులియందు కస్తూరి బొడ్డుమల్లె
యనఁగ మఱియును బెక్కుతోయముల పేళ్లు, దారకులు దేర వచ్చె నుద్దండవృత్తి
వేఁటకుక్కలు మృగరాజవిగ్రహములు, వటుకనాథుని వాహ్యాళివాహనములు.

మ. శబరు ల్పట్టెడత్రాళ్లు వట్టి తిగువం జండోద్ధతిం గిట్టి వ
ట్టిబయల్ దవ్వుమ విద్వరాహముల గుండె ల్వ్రయ్య నాకాశముం
గబళింపం జనునోజ మోర లెగయంగా నెత్తి గర్జిల్లఁగాఁ
బ్రబలెం గుర్కురకంఠనాళకుహరీభాభామహారావముల్.

గీ. మృగయు లంతటఁ దెచ్చిరి లగుడు గిద్దు, జాలె జలకట్టె కణుజు వేసడము బైరి
కురుజు వాశిణ యను డేగ కొలము సాళు, వములఁ బిలుపుకు వేఁటకు వచ్చునాని.

సీ. బంగారు మెరవడి పల్లనంబులతోడఁ గెంబట్టు కీలు పక్కెరలతోడ
ముఖసమర్పితహాటకఖలీనములతోడఁ గాంచన గ్రైవేయకములతోడ
సమకట్టె ముడిచిన చామరంబులతోడఁ దాపఁబెట్టిన యడిదములతోడ
కనకఘంటల యురుగజ్జెపేరులతోడఁ గర్ణకీలిత దీర్ఘకళలతోడఁ

జితశ్రమున వ్రాయఁగారాని చెలువుతోడ, నొప్పియుచ్చైశ్శ్రవముతోడియుద్దులనఁగ
వాహకులు దేఱ వచ్చె దుర్వారలీల, వసుమతీనాయకుని పూజవారువములు.

సీ. వలనంబు పుట్టించి వంకంబు వలయించి డిల్లాయి ప్రకటించి తేపచూపి
వరసంబు నొందించి పల్లంబు కల్పించి నిగుడంబు నమకొల్పి కెఱసుకెఱపి
లలిగూర్చి లలికేర్చి లాగించి శుండాలముల నోజపట్టించి ఖలువుదెచ్చి
లవణినంకోచంబులకుఁ దెచ్చి హావణితో రససిద్ధివడయించి రాగెలందు
సాబుతానకములను గృత్యమ్ములేదు, నిరువజేనాసనంబుల నెఱిఁగి హరుల
నెక్కురసికులువచ్చిరి హెచ్చినగరి, రాగరవుతులు సమరానురాగమతులు.

సీ. జడలల్లిముడిచి పాగడఁజొళ్ళెములు దీర్చి తలముళ్లు బలువుగా నెలవుకొల్పి
మృగముచేరఁగవచ్చు మొగసిరిచూర్ణంపుఁ దిలకంబు లలికసీమలఘటించి
వాకట్టుబదినికెచేకట్టువండలు కరకాండమధ్యభాగములఁ దొడిగి
కుఱుచగాఁ గట్టినకరకదట్టీదిండునంతరమ్మునఁ బిడియాలుదోపి
పందిపోట్లును దసవిండ్లుఁ బాఱవాతి, యమ్ములును జిల్లకోలలు నడివములును
వలఁతియీటెలుధరియించి వచ్చిరలర, రక్షకులు తాతతరముల ప్రాఁతవారు.

క. అరిగెలు నిష్ఠురబాహా, పరిఘులు ధరియించి నగరిపారులు చనుదెం
చిరిశిఖిపటుజిహ్వానము, కరవాలద్యుతులు గగనకాలిమఁ గడుగన్.

శా. సింగపుంబొదిపచ్చుచందమున వచ్చెంబోయకాలారి యు
త్తుంగశ్యామలదేహసంజనితకాంతుల్వీరలక్ష్మీనవా
పాంగచ్ఛాయలతోడఁ బెల్లొదవిమోప్రియ న్వేల్లదుద్యద్భుజా
సంగత్వంగదభంగభంగురధనుర్జ్యావల్లరీఝల్లరుల్.

గీ. ఉరులు జిగురుగండె దెరలునుబోనులు, వారువాటెనలును వసులుగసులు
మిళ్లువలలు పేట్లుగోళ్లుదీమంబులు, నాదిగాఁగఁ దెచ్చిరాటవికులు.

వ. మఱియును మూలభృత్యబలంబును సామంతకుమారవర్గంబును సహజపరికారంబుల
సముచితాలంకారులు సాయుధులు సవాహనులునై చనుదెంచి రప్పుడమిఱేఁడు
వేఁటకుం దగిన శృంగారం బంగీకరించి గతివిజితమరుత్తురంగంబు లగుతురంగంబు
లం బూనినయరదం బెక్కి యిరువంకల న్మంగలం జతురంగబలంబులు గొలువ శం
ఖకాహళవేణువీణామృదంగంబులు చెలంగ నెడలేక సందడిం గ్రిందుకొన నమంద
వైభవంబునం బురందరవైభవుండు పురంబువెడలి వృద్ధహయంబు మీఁద విదూవ
కుం డగుమాండవ్యుండు తోడరాఁ గొంతదవ్వరిగి యొక్కచిక్కణప్రదేశంబున ది

థవేగంబుఁ దెలియువేడుక సారథింజూచి నిమ్నోన్నతంబులుగాక యిచ్చోట సమ
తలంబై యున్నయది నీహయంబుల రయంబుఁ జూపుమనవుఁడు నతండు యుగ్యంబు
లపగ్గంబులు వదల్చి యదల్చిన.

సీ. కనుదృష్టి నెయ్యది మినుమినుక్కనుచుండు ఘనత వ్రేల్మిడినది గానఁబడఁగ
నెడతెగ్రివ్వియుండు నెయ్యెదియేని నదికూడ నదికినచందాన నన్వయింప
నెయ్యెది విలువంక యైయుండుఁ బదమున నదిసమరేకతో నందమంద
దూరాన నెయ్యది తోఁచు నాలోకింప నదిపార్శ్వమున లేక యావులఁ జనఁగ
శ్రవణములు నిక్క నిక్కింపచామరాగ్ర, ముగ నిరాయతపూర్వాంగములఁ జవల్చి
ఘనఖురోద్ధూతరేణువు గడవఁబాఱి, నిగిడె భువి తేరిహయములు మృగజవములు.

వ. అయ్యవసరంబున.

గీ. కుక్కలలయకయుండంగఁ గొంచువచ్చు, మంది యొకకొంతచిక్కెనాస్యందనంబుఁ
గూడి రారాక వడిచెడి కొంతచిక్కె, ననిలగతి నేగురథ మెవ్వఁ డంటఁగలఁడు.

క. సారథిఁ గనుఁగొని యపుడా, క్ష్మారమణుఁడు రథము దవ్వుగా వచ్చెఁబరీ
వారము గూడమిరానై, వ్వారలు గల రిచట నిలువవలయు ననుటయున్.

వ. అతం డటుల నృపాలశాసనంబునం దేజుల నేగనీక వాగెలు గుదియించి తుఁపులు
నిమిరి నిలుపుటయు సకలజనంబులుం గూడుకొని యుల్లసితయానంబున మెల్లన చని
మందచారంబున నయ్యవసరంబున విజయకాహళరావంబు లాలకించి బిరుదధ్వజవి
తానంబు లవలోకించియుఁ దమరాజురాకఁ దెలిసి నిసర్గభీరువులగు నాభీరువులు ఘో
షచేతస్కులై నవీనం బగుహయ్యంగవీనంబుఁ గానుకదెచ్చి ప్రణామంబు లాచరిం
చి కరంబులు శిరంబునం బెట్టుకొని తిర్యగాలోలంబు లగుచూపులం గద్గదకంఠు ల
గుచుఁ బ్రస్ఖలిత వినయవాక్యంబుల నిట్లని విన్నవించిరి.

సీ. దూరంబువచ్చినవారిట సైన్యంబు ప్రజలెల్లఁ జాల డప్పట్టినారు
వీర్వట్టుగొని దీర్ఘనిశ్వాసములతోడ పరరథ్యములు వ్రేలవైచెఁ జెవులు
వేఁటకుక్కలు డస్సి వివృతాస్యముల నిల్చి వగరించుచున్నవి దగలుద్రొక్కి
శిథిలపక్షముల నక్షియుగంబులనొమ్మడ్చి శ్రమనొంది డేగలు సాళువములు
తిమురు మధ్యాహ్నమయ్యెను దేవయిచట, నేఁడుకాలాఁగి మామందపాఁడి సామాచి
గోరసముఁ బాయసంబులు వారగించి, నిగ్రహంబయిన మముమన్నింపవలయు.

గీ. అనుచు విన్నపమొనరించు నవసరమున, హయము డిగ్గి మాండవ్యుఁడు రయముతోడ
ననిపాలునిరథము డాయంగవచ్చి, చేయిపుడిసిలివట్టి యాశీర్వదించి.

ఉ. ఒల్లమిచేసివీరలకు నుత్తరమీకు నృపాలపెర్వ్యలుం
జల్లులనమ్ముకొన్నయవి చాలఁగ నున్నవి చిత్రిధాన్యము
లొక్కల్లలు త్రివ్వతండములు కుప్పలు నేతులు పాలువెన్నలుం
గొల్లలకేమియీఁడె మనకు స్మృతి కూడొకపూట పెట్టినన్.

క. కానుకకప్పము పెట్టరు, మానముతప్పఁదిని క్రొవ్వి మనుఁబోతులనం
తానమువలె నున్నారీ, కాననమున రాచసొమ్ము గతముగఁ గొనుచున్.

వ. అదియట్లుండె నింక నొక్కవిన్నపం బవధరింపుము.

గీ. వేఁటఁ బోయెడువారలు విప్రమాట, కలుగుదురు పాడపుర్వ్యకలిగినట్లు
విన్నవింపక నాలుక మిన్నకుండ, దేచినీమేలుగోరెడు హితుఁడఁ గాన.

క. పాయసముం గలలోఁ భూ, నాయక భోజనము సేయువరులకునంతే
శ్రీయస్కరమని స్వప్నా, ధ్యాయంబునఁ జెప్ప విందుఁ దజ్జ్ఞుల చేతన్.

గీ. భోజనము సేయుమనఁగఁ దాంబూలగంధ, పుష్పములు గొమ్మనఁగఁ ద్రోసిపోవఁజనదు
ఇంపులొదుత నంగీకరింపవలయుఁ, గార్యఫలసిద్ధి కవియాదికారణములు.

క. ఇలు వెడలి మానవుఁడు తన తలఁచినతావునకుఁ జేరుదాఁకను నేయం
కిలిలేక యెక్కతీరుపు, వలయును శాకునికవరుల వచనవిధమునన్.

సీ. హర్మ్యంబువెడల వాయసము చేరువఁ దీర్చె వృషభం బెదుర నంకెవేసి నిలిచె
వాడలోశునకంబు వచ్చెను దక్షిణాంబుదపూర్ణకుంభంబు లెదురు పడియె
గవని వెల్పట బెరికయుఁబోతు వలగొనె వలయెక్కనూపెఁ జేవలఁతిఁ జెమరు
పరువునేలను వచ్చెఁబాల పయ్యెరవంక కుడినుండి యెడమకు నడచె నక్క
నీవు వేఁటకు విచ్చేయు నెడనృపాల, పంబి పెండ్లికి నగుశకునంబులయ్యె
నేఁడు గొల్లలమాట మన్నించి నిలిచి, మృగయకరుగుట మిక్కిలిమేలు తప్ప.

క. నావిష్ణుః పృథివీపతి, నావిష్ణుం డనఁగ నీవ నరవరదైవం
బీవారగింపకుండిన, నీవల్లవులకు శుభంబు లేలాకలుగన్.

వ. వీరలం గృతార్థులం జేయం గృపగల దేని యారగింపవలయు నదిగాక యన్నిదినం
బులంగోలెఁ గన్నయదిలేదు దండుగదర్శనంబులు గొనందలంపయ్యేనేని ముందఱఁ
జాగివిచ్చేయుమనిన గొల్లలుల్లంబునం దల్లడిల్లి యీబ్రాహ్మణుండు పలికినది
యథార్థంబు మాయర్థప్రాణంబులు నీసొమ్ము వలసి యట్లు చేసికొమ్మనియమ్మాం
డవ్య దిత్రిమ్మరిమాటలకు దిగులుసొచ్చినగోపాలకుల భూపాలకుండు మృదువచనం

బుల నుపచరించి సైన్యంబు సముచితక్రమంబున విడియించి కనకకుంభ కలితంబై
కనుపట్టు గొల్లెనలం గృతావాసుండై.

సీ. పెనుపారు కడియంపుఁ బిండివంటలతోడఁ గమ్మనినవ్యఘృతమ్ములతోడఁ
గవరువోకుండఁ గాచిన యానవాలతోఁ గడిసేయువచ్చు మీఁగడలతోడఁ
బెక్కులాగులఁ గదంబించు జున్నులతోడఁ జేరి దాఁకొన్నక్రొంబెరుఁగుతోడఁ
బిడిచినఁ జమురు గాఱెడు మాంసములతోడఁ దేటతియ్యని జుంటితేనెతోడఁ
బాయసాహారములతోడఁ బ్రియులొసఁగ, నఖిలసేనాప్రజలతోడ నారగించి
సంతసంబంది పటకుటీరాంతరమున, జనవిభుండు భజించె నిశాసుఖంబు.

శా. కౌండిన్యాన్వయసింధుచంద్ర వినుతక్ష్మాపాలకామాత్యవే
దండానీకమృగేంద్ర చంద్రవదనాతారుణ్య కందర్ప శ్రీ
ఖండక్షోదవిపాండునిర్మలయశోగంగాజలక్షాళితా
జాండాఘోరకలంక శంకరనివాసాహార్యధైర్యోన్నతా.

క. సురసురభి కల్పభూరుహ, తరణిజశిబిఖచరదేవతామణిరజనీ
కరకాలబలాహకసఖ, కరపద్మ సమస్తవిబుధకవినుతసద్మ.

మా. జనహిత సుచరిత్రా సజ్జనాబ్జాత మిత్రా, జనితవృషపవిత్రా సత్కవిస్తోత్రసాత్రా
వనరుహావళినేత్రా వంశమాకంద చైత్రా, అనుపమశుభగాత్రా యన్నమాంబాకళత్రా

గద్య. ఇది శ్రీభారతీతీర్థగురుశ్రీచరణకరుణాలబ్ధ సిద్ధసారస్వతపవిత్ర గాదయా
మాత్యపుత్ర యారాధితామరవీరభద్ర పిల్లలమఱ్ఱి పినవీరభద్ర ప్రణీతంబైన
శకుంతలాపరిణయం బనుశృంగారశాకుంతలకావ్యంబునందుఁ
బ్రథమాశ్వాసము.



శ్రీమదుమారమణాయనమః.

శకుంతలాపరిణయము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీపవన సదారాధిత, వాసుకికేయూర వంశవర్ధన వినయా
వాసపయోజాననక, వ్యాసనుతకీర్తి ప్రసన్న నాగయవెన్నా!

వ. ఇత్తెఱంగునదుష్యంతమహీకాంతుండు సంతోషంబున ఘోషంబున నారాత్రి నిలిచి మఱునాఁడు సూర్యోదయం బగుటయుఁ గాల్యకరణీయంబులం దీర్చి లావరుల నేర్చి కదలి.

చ. మెకములఁ బట్టి కట్ట వలమీటి చనం జవనీక యాఁగి తెం
కికిఁ జనఁజేయు బోనునకుఁ గిరొక్కలుపం బయి వచ్చె నేని ద
వ్వక పొడువంగ నేర్పు ఘనబాహుబలంబును గల్గి మేటి వేఁ
టకు నెఱవాదు లైన సుభటప్రకరంబులు మ్రోల నేఁగఁగన్.

క. ముదమును మదమును మనమున, గుదిగొన గోష్ఠంబుఁ గడచి కొండొకచని య
ల్లదె యిదె కాంతారం బన, నెదురం జూపట్టుదాఁక నేఁగఁగ నచటన్.

సీ. ఛాయామృగంబుల ప్రేయ గర్జిల్లఁ బ్రచండమై పొడము భేరుండరవము
భేరుండ నినదకంపితములై పాఱెడు శరభసంతతి సాధ్వసస్వనంబు
శరభనినాదవిత్రస్తంబులై గమనించు కంఠీరవనిక్వణంబుఁ
గంఠీరవారవస్ఖలితంబులై చను భీతవన్యకరీంద్రబృంహితంబు
మక్కడింపఁ దదీయకలాప్మవభిన్న, ఘోరఘోషణమున సత్వయూథవివిధ
సత్వరధ్వానములు బహుజాతపక్షి, కలకలంబులు వినవచ్చెఁ గర్ణములకు.

క. ఆరావములఁ గృతాంతా, కారములై వేఁటకుక్క కదుపులు పెలుచం
దారకులు వట్టి తిగువం, గా రయమున మృగయులకు మొగంబున కేగయన్

గీ. సంతసం బందు నృపతియాస్యంబుఁ జూచి తిమురు కుక్కల బెడిదంపుఁ దెంపుఁ జూచి
మృగయువర్గంబు గర్వంపుఁ బొగరు జూచి, యుల్లమునఁ జాలమాండవ్యుఁడులుకుపుట్టె.

వ. వనంబుఁ జేరవచ్చితిమి, మృగంబులు గాన వచ్చుచున్నయవి, యీవచ్చినవారిలోన నెవ్వరిని విచారించినం గాతరత్వంబు లేదు. పోతరంబు బహుళం బై యున్నది.

ఁను జేవదారిశాఖలయందు నిర్వనమృగంబుల నవలోకించిన శారభస్వామి తలంపునం బడి పుట్టిన శరభంబులును వైకుంఠకంఠీరవంబు వీఁడి యుత్కంఠ నావిర్భవించిన సింగంబులును జాంబవంతుం డల్ల పనిచేయునప్పు డుప్పతిల్లిన భల్లూకంబులు సాగ్రహంబున వ్యాఘ్రచర్మోత్తరీయ భర్త లాక్షారజాక్షంబుల నధిక్షేపించి చేయు నిక్షుచాపవ్యాపారంబున నుదయించిన పులులును గుంభిదానవునకు సంభవంబైన యిభంబులును గృతాంతునిలాయంబులులాయంబు సంతతిం బ్రబలిన కారెనుపోతులును గుహానాపరాహంబుపై మోహంబున సమూహంబైన పందులుగాని యేతన్మాత్రంబులు గావు నాకుం బోవుటబుద్ధి గాదు కాదని మగుడ నుద్యోగించిన మందకును దూరంబుగా వచ్చితిమి నడగఁడు నడతెగె మానిసి మట్టిబిట్టాడని యీచిట్టడవి నెట్లు చననేర్తు నొక యుపాయాంతరంబునం దోడు వెట్టి వెట్టించుకొనియెదం గాక యనియల్లనల్లన భూవల్లభుం జేరం జని యి ట్లనియె.

సీ. కర్మకాండం బెఱుంగని పామరుండుఁ గార్యార్థిఁ జేకొని వినాయకుని గొల్చు
వేఁటపైఁ దమి విఘ్నవిభుని బ్రార్థన సేయకయ వచ్చినారము గమనవేళ
శరభశార్దూలాది చండసత్త్వంబుల మర్దించుకొఱకునై మనదురాక
వ్యాగములు మనచేతఁ దగులువడంగఁ నందుల భీతి ప్రజలకుఁ గలుగకుండ
గజముఖుని నేను బ్రార్థింతు వ్రజములోనఁ, బాలకును నేతి కుండ్రాలఁ బాలకచటె
గొల్లలకుఁ జెప్ప నన్నుఁ దోడ్కొని చనంగ, నంగజాలల నమపు ధరాధినాథ.

తే. పేయంబు పూని మృగజయ, కామన సంకల్పపూర్వకముగా జపముఁ
హోమముఁ జేయుచు నుండెద, సామజవదనునకుఁ దత్ప్రసాదము కలిమిఁ.

ఉ. చిక్కుజీరుగఁ గూల్చు సింహపోతకములఁ దోలి తొప్పఅలాడు గ్రోలుపులుల
విలయంబు నొందించు విపినంబుపందులఁ బెరఁజి వెంపఱలాడు వారిణములను
విఱువుకంఠాస్థుల నతికి చివ్వంగుల మొత్తి మోదరలాడు మత్తకరులఁ
గూల్పు మిర్వరఁ దన్నికొనఁ మన్నుఁబోతుల వ్రచ్చి వందఱలాడు వావారిపులఁ
జంపివనియాడు శశములగుంపు కుత్రికి, చించి చెండాడు కణుజులఁ జేతికొలఁది
వెవకి వేఁటాను దుప్పుల మెదలనీక, చండవిక్రమచాప దుష్యంతభూప.

- అనుటయు మాండవ్యునిమన, మునఁగలిగిన భీతిఁ దెలిసి భూపాలకుఁడి
ట్లను బ్రాహ్మణమిత్రునిఁ బా, అుని నేనిన్నకట యేమఅుదు నే యిచటన్.

- నీవు నావెంట నంటుకొని తోడునీడయుం బోలె నేతెమ్మ ప్రమాదంబు గాకుండఁ బ్రమోదంబుగా వేఁటవేడుక చూపెదఁ గుసుమంబునుం బోలెఁ గందకుండ ని

న్నం దెచ్చెద నని భుజంబప్పళించి మృగయావర్గంబునుం దానును నిర్గళప్రచారం బుల డాయనేగి ప్రోగువారించి రావుల మోవుల జువ్వుల మువ్వుల రేఁగుల గోఁగుల రేలల జాలల నొద్దుల మద్దుల విరుగుల నిరుగుల నెమ్మిల జమ్మిల నేరేళ్ల మారేళ్ల కలువుల బలువులఁ గొడిసెల నొడిసెల నందుగుల నిందుగులఁ గలుగొట్లఁ గొట్లఁ బంచారుల నారులఁ బ్రేంకణంబుల గణంబులఁ గొండమావిళ్ల వావిళ్ల తాళ్లమాళ్ల జంద్రిల నుంద్రిల వెలఁగల మొలగల బీరల గారల వేములఁ బ్రేముల మఱియు నుంబెదపిచ్చిపినపిచ్చి నల్లింద నుల్లింద యిప్పకప్పురమద్ది గద్దగోరు గోరంట వెలను యులిమిరి మూఁగ వేఁగిన మొదలుగఁ బెక్కుతెఱంగుల మ్రాఁకులు మూఁకలు గొని యిసుము జల్లించిచల్లినరాలని దట్టంబునంబొడకట్టలేక పరిక్రీడమానక్రోడసింహసైరిభ శరభశార్దూలచమరురురుకురంగాది జంతుఘోషంబులును గంకకలవింక కటింజర ఖంజరీట కపోతశిఖావళి శుకపికానేకపక్షికులకలకలంబును ఝుఁఝూపవన ఝుంపాసంపాతకంపమాన కల్పాంతకాలజలధి ననుకరించు నరణ్యంబుఁ బ్రవేశించివలయువంకలం గాలువలల నురుల బోనుల దీమంబులం జిగురుంగండెల వేయించి సారమేయంబుల విడిపించిన.

సీ. గళవాళములఁదుంచెఁ గారుపోతులఁ గొన్నితోలాడెఁ గొన్నిశార్దూలములను
ఏనుఁగులనుగొన్ని మేనులు వ్రచ్చెను జమరీమృగంబులఁ జంపెఁ గొన్ని
కొఱప్రాణములఁజేసి కూల్చెదుప్పులఁగొన్ని చెండె మన్నులఁ గొన్నిగుండెలవియఁ
గఱచెఁ బందులఁ గొన్ని కంధరాంతరములు కొండగొఱ్ఱెలమన్నిగొనియెఁ గొన్ని
చటులగతిఁ గొన్ని కణుజాలసంహరించె, వెంటఁబడి కొన్ని శశముల విత్తుమాన్చెఁ
గొన్నిజింకలప్రేవులు గ్రుచ్చివైచెఁ, గుక్కలాఖేటకంబున నుక్కుమిగిలి.

సీ. కడిమిమైఁ బిడియానఁ బొడిచి యొక్కఁడు కొఱప్రాణంబుతోఁ బులిఁబట్టితెచ్చెఁ
బల్యాణనిర్గతప్రాణంబుగావించి లావున నొకఁడేకలంబుఁ దెచ్చె
నసిధార మెడద్రెవ్వ నడిచి కొమ్ములతోన నొకఁడు శాస్వోపమస్తకముఁ దెచ్చె
బాణభిన్నతఁగూలఁబడవేసి యొకఁడు కానవదంతితొండంబు నఱికితెచ్చెఁ
గుఱుచకుంతానబెనుమోర గ్రుచ్చియెత్తి, యెలుఁగునొకఁడుకాల్పట్టియీడ్చితెచ్చె
శేవమైఁజిల్లకోలనాటించి యొక్కఁ, డెద్దుఁగొనివచ్చెఁ గరిపురాధీశుకడకు.

చ. అవి గనుఁగొంచు నెంతయుఁ బ్రహర్షమునొందుచుఁ దానులీలఁగా
నవిరళశక్తిఁ గాంచనసముంచితపుంఖశిలీముఖంబులం

గవయవరాహదంతి రురుశంబరవ్రజంబులఁ గూలనేయుచుం
గవిసి తదీయకంఠములు ఖడ్గముఖంబులఁ ద్రెవ్వ జేయుచున్.

క. వనచరులను జూచుచు వటఁ, జని జనపతి గాంచె నొక్కచక్కనియిఱ్ఱి
న్మునిపతిపెంపుడుబుఱ్ఱిని, వనమునఁ జరియించువేళ వలపులకుఱ్ఱిన్.

క. హరిణము నెఱిఁగని పుంఖిత, శరుఁడై వెంబడిన యరిగె జనపతి కడిమి
న్వరయజ్ఞమృగము వెంబడి, నరిగెడు సాక్షాత్పినాకహస్తుఁడ పోలెన్.

చ. విలుగొని వెంటవెంటఁ బృథివీపతి రా శరపాతభీతిఁ దా
మలఁగి మలంగి కన్గొనుచు మార్గముక్రేవకు నడ్డగించుచు
న్నిలుచుచుఁ గొంతకొంత గమనించుచు నర్ధము మేసిమేసి ద
ర్భలు వివృతాస్యపార్శ్వముల రాలఁగ మింటికిఁ జౌకళించుచున్.

సీ. కాలాంతరంబు మోనంబైన విడివడి యురుదెంచు గాడ్పువాహనమృగంబొ
శశముతో నొంటక జగతికై వచ్చిన చంద్రునిలాంఛనాంచితమృగంబొ
వీరభద్రుని కృపావీక్షణంబునఁ బునర్నవమై చరించుజన్నంపు మృగమొ
పార్వతీకన్యక ప్రార్థింపవిడిచిన యురగేంద్రకంకణుకరమృగంబొ
యనఁగ మాయామృగమువోలె నామృగంబు, ధరణిపతిబాణనిపాతికిఁ దగులువడక
నదులు నగములు బహుకాననములు గడచి, చటులగతి నేగె మాలినీతటమునకును.

క. ఏ తెరువున నరిగె మృగం, బా తెరువున నదులు వనము లద్రులనక ధా
త్రీతలపతి సైన్యసమా, న్వితుండై యరిగె మాలినీనదిదాఁకన్.

గీ. అచటమృగమును బోలేక యలసినిలిచె, నానెలవు వాశ్రమాంతిక మగుటఁ జేసి
స్థలవిశేషం బదెట్టిదో ధరణిపతికి, హరిణపతిమీఁద నెంతయుఁ గరుణవుట్టె.

వ. ఇత్తెఱంగునం గురంగంబుమీఁదఁ గురంగాంకకులీనుండు కృపాతరంగితాంతరంగుం
డై యేయకయుండం దత్తరంగిణీతటంబున.

సీ. కడఁగినంక్రీడించు నడవియేనుంగుల గండస్థలుల దానగంధములను
జెంచులరాచకెంజిగురాకుఁబోఁడుల సిరసుల జవ్వాదిపరిమళముల
విచ్చిననెత్తమ్మివిరులఁ దుమ్మెదలాడఁ జాజినపూఁదేనె సౌరభములఁ
గూలద్రుమంబుల గాలితాఁకున రాలి వచ్చినయలరు క్రొవ్వాసనలను
శబలితం బగునయ్యేటిసలిలకణము, లల్లనల్లనఁ గొనుచు మందానిలుండు
చల్లఁగా వీచి వనపథశ్రమముఁ దీర్చ, నడిగనుంగొనువేడుకఁ గదలికదలి.

మ. ఒకచో మత్తమరాళనృత్తనినదం బొండొక్కచోఁ జక్రవా
కకుటుంబస్మరకేళిజాతకలనిక్వాణంబు వే ఱొక్కచో
వికచాంభోజమరందసన్మధుమదావేశభ్రమద్భృంగగా
నకలాపధ్వని మానసంబునకు సానందంబు సంధింపఁగన్.

క. కంజకుముదోత్పలచ్యుత, కింజల్కపరాగపటలకీలిత మగుచు
న్మంజుసరోవరదేవత, మాంజిష్ఠముగట్టుకొనిన మాడ్కిం దనరన్.

మ. చలదిందీవరచారునేత్ర సముదంచచ్చంచరీకాలకం
జలజాతాననఁ గంబుకంఠి బిసహస్తం జక్రవాకస్తనిం
బులినశ్రోణి మరాళరాజగమన న్భ్రాజాని గాంచె న్నట
జ్జలకల్లోలపరంపరానినదవాచాశాలిని న్మాలినిన్.

వ. కాంచివితథపథపరిశ్రాంతుండును సంతోషితస్వాంతుండును నై బెదరి బెదరి
వదనంబుఁ గనుంగొనుచుం గదలకున్నయిఱ్ఱిగున్న వీక్షించుచున్న యవసరంబున

సీ. దీర్ఘదీర్ఘంబు లై తిరిగట్టి మడమలుగడచి తూలాడు కెంజడలతోడ
వింజామరము విచ్చి వ్రేలవైచినమాడ్కి డాలొందు నరపగడ్డంబుతోడ
ఫాలబాహూదరపార్శ్వదేశంబులఁ గొమరారు భూతిపుండ్రములతోడఁ
బుచ్ఛంబు విడిచి కప్పుకొనివచ్చిన క్రొత్త మడుఁగుఁజమూరుచర్మంబుతోడఁ
బ్రహ్మతేజోధికుల రైన బ్రహ్మచారు, లిద్ద ఱిరువంక నలమి రా నెలమితోడ
నగ్నిశిఖవోలి యును జల్లనైన కాంతి, యడర నొకవృద్ధముని వచ్చె నధిపుక

వ. వచ్చి వెడవెడ దీవించి కృతాంజలి యైయున్నరాజునుం గూర్చుండుమనక
నాశీనుఁడుం గాక నిలిచి పాణింబు నంగుళిముఖంబునం జూపి.

క. ఆశ్రమసారంగం బిది, యాశ్రితమందార దీని నలయించితి నీ
విశ్రమమునకు నిది మా, కశ్రాంతముఁ బ్రాణమిత్ర మై చరియించున్.

చ. ఏమనిచెప్ప నప్పు డటుయీనినమైఁ దడియాఱలేదు పా
నీమహితాశ్రమంబునకు నేసరవిం బడితప్పి వచ్చెనో
ప్రేమను జేసి యంగుళులఁ బెట్టినదర్భలు మేయుచుండఁగా
నోమనఁ బాపగోలెఁ గృప నోమితి నీమృగరాజడింభమున్.

క. తనతల్లులు మునిపత్నులు, తనతండ్రులు మునిజనములు తనసహజన్మల్
మునికన్యలుగా గారవ, మునఁ బెరిఁగి వనౌకసులకు ముద్దులు గురియున్.

వ. ఇది యొకనాఁ డాహారవిహారార్థం బరిగి కాననంబులం గనవుచేయుచుఁ దాపసజ
నంబుపేర నెవ్వరిం గనుంగొనినం గనుచూపుమేరన మేఁత చాలించి డాయవచ్చి
యొరసికొనుచు సౌహార్దోత్కంఠం గంఠం బెత్తి కండూయనంబుఁ జేయించుకొనుచు
ముమ్ముఖ మమ్ముఖంబున నాలోకించుచుండియు బెండుపడి యోలంబునం దలవ్రాల
వైచుకొని మిన్నకున్న యది యిచ్చెల యెంత నొచ్చెనో కదా యని డగ్గఱి క
పోలంబులు పుడికి గళంబు దువ్వి యంగంబులు నిమిరి సారంగంబు నుపలాలించు
చుఁ గృపాతరంగిణీతరంగంబు లగునపాంగంబుల మృగంబు వీక్షించు మునిపుంగవుం
గని నృపపుంగవుండు కలంగిన యంతరంగంబున.

క. నొచ్చెనో వీరల హృదయము, లిచ్చట నామీఁద నలిగి యే మనిశాపం
బిచ్చెదరో కదా నాలుక, వెచ్చన మునులకును గినుక వేగమ వచ్చున్.

సీ. భృగుని మానరవెల్లి వగు మని యొకఁడగ్గె నగరుల నొకఁడు భస్మముగఁ జూచె
శీతాంశు నొకఁడు నాసిలుచుండఁ గోపించె భానుని నొకఁడుర్విఁబడ నదల్చె
నబ్ధులేడును నొకఁడాపోశనము గొనె నగభేది నొకఁడేవముగ శపించె
జంకించి యొకఁ డగ్గి సర్వభక్షుఁ జేసె నహుషుని నొకఁ డంపె నహులఁగలయ
గోత్రిరిపులక్ష్మి మున్నిటఁ గూల్చె నొకఁడు
మునులమనసులు నొప్పించి మొక్కవోయి
బ్రైసి దోలఁగినవా రెంతలేసివార
లితరజనముల గణుతింప నెంతవారు.

దిరిసెపుఁ బువ్వకంటెను మతింపఁగ మెత్తన చాలఁజిత్తముల్
కెరల యుగాంతవాయుసఖకీలలకంటెను వేఁడి నాలుకల్
దొరసినఁ గూలఁద్రోయుదురు దొంతులతోడి దిగీశరాజ్యముల్
కరుణ వహించిరే మునులు కట్టుదు రల్పుల బ్రహ్మపట్టముల్.

కుడిచి కూర్చుండి యూరక యెన్నఁడునులేని, వేఁట యే నేలవచ్చితి విపినమునకు
వత్తుఁ గాకేమి దుష్టసత్త్వములఁ జంపి, యేల తనియక వచ్చితి నిట్టిబడిని.

ధికృతంబెట్లు కానున్నదో కాక యని యాకులితచిత్తుండై యానృపోత్తముండు
తాపసోత్తముపదంబులకు ముదం బొదవం బ్రణామంబు చేసి కరకంజంబు లంజలి
బంధంబు గావించి యంటియంటి మంజులోక్తులఁ దపస్వికుంజర యేను దుర్వ్యసనం
బైన మృగయావిహారంబునకు గడంగినదిలేదు. సింహశరభసైరిభద్వీపిద్వీపాదిదుష్ట
మృగంబులు గోష్ఠంబులకు నధిష్ఠగ్రామంబులకు నరిష్టంబు సేయుచున్నయవి యని

భిల్లపల్లవజనంబు లెఱింగించిన వాని మర్దించుటకు నై నిర్దయశార్దూలసమ్మర్దంబును మదభరోత్క్రాంతకంఠీరవారావభైరవంబును శరభసైరిభద్వానభయదంబును బ్రచండవేదండప్రకాండ బృంహితాఖండజలదగర్జానూర్జితంబును సముల్లసద్భల్లూకహుంకారనిక్వణకలితంబును నుద్ధతస్తబ్ధరోమోద్దామనిర్ఘృణదీర్ఘఘుర్ఘురనిర్ఘోషభీషణంబును దుర్వాహదర్వీకరభీకరంబును నైన యరణ్యంబున వేఁటలాడుచు వచ్చి యిది యాశ్రమమృగం బౌట యెఱుంగక కురంగలించి యుండ వన్యమృగంబగా నిర్ణయించి వేఁటాడ యలయించితి నీయజ్ఞానంబు సహింపవలయు ననినం బరమజ్ఞానియగు మునీంద్రుండు నరేంద్రునాలోకించి.

క. జననాథ దుష్టమృగమ, ర్దన మొనరింపంగ నీవరణ్యంబునకుం
జనుదెంచు టంతరవలో, కనమున నెఱుఁగుదుము నీకుఁ గలుషముగలదే.

గీ. దీని నాశ్రమమృగమని తెలియ కీవు, వచ్చు టెఱుఁగుదు మవనీశ వలదుభయము
వైరిమర్దనుఁడవు వంశవర్ధనుఁడవు, కీర్తిధనుఁడువు నీకొకకీడుగలదె.

ఉ. సర్వజనైకపూజ్యుఁడవు సత్యయుతుండవు నీవు మామకా
శీర్వచనంబునం గను ప్రసిద్ధ నపూర్వసుపర్వనాయకాం
తర్వసుఁ దైవనీయనుఁగుఁదాతఁ బురూరవుఁ బోలువాని నీ
యుర్వరఁ జక్రవర్తిపద మొందుసుపుత్రుని సచ్చరిత్రునిన్.

క. ఈమాలినీతరంగిణి, సీమముగా నింతనుండి క్షితినాయక నీ
సీమఁ దపోనిధికణ్వమ, హాముని తప ముండు నాశ్రమాటవి యిచటన్.

సీ. మునులు నిత్యస్నానములు దీర్చి యెడలక కాసారముల కంచ గదియవెఱచు
మానిజనం బనుష్ఠానంబుఁ దీర్పక మృగశాబకము దర్భ మేయవెఱచు
సంయమీంద్రులు శివార్చనలు చెల్లింపక ప్రసవంబులకుఁ దేఁటి మునర వెఱచుఁ
బారికాంక్షులు ఫలాహారతృప్తులు గాక కీరంబు పంటికిఁ జేరవెఱచుఁ
దపసిజనములు నుతిమంత్రజపము లుడిగి, వచ్చియుండక పికశిఖావళములాది
గా వనంబునఁ గల విహంగమకులంబు, తత్తరము నొంది సోరువా రెత్త వెఱచు.

సీ. వృద్ధసింహమునకు విహరింపఁ దొండంబు కైదండగా నిచ్చు గంధగజము
పులికొత్తయీనిన పురుటింటిలోనికి పురుటాలుతగఁగొంపోవుహరిణి
శరభంబు కొనగోళ్ల శిరము దువ్వఁగఁ జొక్కి కనుమోడ్చుసుఖనిద్ర గండకంబు
సింహకిశోరంబు చేరవచ్చిన వింతలేక చన్నిచ్చు శాలెంతకరిణి

యొలుకతోడను జెరలాడు నెనసిపిల్లి, నెమ్మెబురివిచ్చి నిలిచి పింఛమ్ముసీడ
భుజగకన్యక నాడించుఁ బూరినెమిలి, యనఘుకణ్వమునీంద్రు పుణ్యాశ్రమమున.

మ. పవనం డాహుతిగంధము గ్గొనుచుఁ బైపైవచ్చె నాసాపుటీ
వివరప్రీతిగ నాస్వదింపుము చతుర్వేదోక్తమంత్రధ్వనుల్
కవియం బారెడు యజ్ఞవాటముల నాకర్ణింపు వీక్షింపువ
చ్చెవి యద్వీథికి హోమధూమలతిక ల్జీమూతజీవాతువుల్.

వ. సంయమీంద్రులు నరేంద్ర నీవిచటికి వచ్చుట తమదివ్యజ్ఞానంబున నెఱింగియున్న వారు నీవెఱుంగమిచేసికొని పోవక యాయురైశ్వర్యాభివృద్ధికరంబును బాప కర్శనంబు నగు తాపసదర్శనంబుఁజేసి పొమ్మని యమ్మునివరుండు నిజేచ్ఛం జనియె. నృపవరుండును నచటనుండి యరదంబెక్కి చనుట యుచితంబుగామింజేసి తేరుమాలినీతీరంబున నునిచి శరాసనాదిసాధనంబులు సారథిచేతి కిచ్చి తేవనంబునం బరమపావనం బగుతపోవనంబు సొచ్చి.

సీ. శుకగర్భకోటరచ్యుతములై నివ్వరిప్రాలు క్రిందఁ జెదరినపాదపములుఁ
దలలకు గారకాయలు నూఱ నందులఁ జమురంటి మెఱయుపాషాణతతులు
నిబిడవల్కలశిఖానిష్యందరేఖల జాలుగలజలాశయపథములుఁ
దమమేను లొరసికొంచు మనుష్యు లరిగిన భయమునఁ జంచలింపని మృగములుఁ
గలిగి యన్యోన్యమైత్రి నక్కడఁ జరించు, పులులకూనలు జింకపిల్లలు మృగేంద్ర
పోతకంబులు నాలకోపులును గదుపుఁ, గట్టికొని కూడిమాడ నక్కజముఁ జెంది.

శా. వేదాధ్యాపకులైన రాచిలుకలన్ వేదాంతమీమాంసలన్
వాదం బిమ్ములఁ జేయు శారికలఁ దత్వం బిందు జారుండుఁగా
నాదేశించుపురాణముల్ చదువు చక్రాంగంబులన్ సామముల్
నాదంబొందఁ బినాకిఁ బాడు నళులన్ వందారుఁడై చూచుచున్.

చ. చనునెడ వంతలోఁ గుడిబుజం బదరంగఁ దొణంగినన్ మనం
బునఁ గడుఁ జోద్య మందుచుఁ దపోవన మిచ్చట దీనికిన్ ఫలం
బొనర మనోజ్ఞమూర్తి యగుయుగ్మలిఁ గౌఁగిలిఁ జేర్పఁగావలెన్
గొనకొని యీశ్వరుండ యెఱుఁగుం గనరా దిది మానవంబునన్.

మ. అని నాల్గేనుపదంబు లేగునెడఁ గర్ణానందసంధాయులై
వినఁగా వచ్చెఁ బ్రియంవదా మగిడిరావే యంచు రారాఁగదే
యనసూయా యని వృక్షసేచనముఁజేయంజాలఁ బొమ్మిక్కెక్కఁగా
యని యాక్షేపము సేయు నొక్కతనుమధ్యామంజులాలాపముల్.

క. ఆమాట లాలకించుచు, భూమీశుఁడు కొన్ని చరణములు చని యడఁగెన్
గామునిదీపములనఁ జను, వామాక్షుల మిగులఁ జూచి వారలలోనన్.

శా. చంచత్పల్లవకోమలాంగుళికర న్సంపూర్ణచంద్రాననన్
న్యంచచ్చందనగంధి గంధగజయానం జక్రవాకస్తని
గించిన్మధ్యఁ దటిల్లతావిలసితాంగిం బద్మపత్త్రాక్షి వీ
క్షించెన్ రాజు శకుంతల న్మధుకరశ్రేణీలసత్కుంతలన్.

సీ. దర్పకురాజ్యంబు దలచూప నెత్తిన బంగారుటనఁటికంబంబు లనఁగ
రతిమన్మథులు విహారమునకై చేతులఁ బట్టియాడెడి నిమ్మపం డ్లనంగఁ
రేయి వెన్నెలవాఁటి రేయెండ యుదయింపఁ బెదరు చకోరంపుఁబిల్ల లనఁగ
శృంగారసరసి రాజీవకాననమున విచ్చినకనకారవింద మనఁగ
నూరుయుగమును జనుఁదోయిరెుప్పువిప్పు,కన్నుఁగవనెమ్మొగంబునుత్కంఠవెనుప
గౌతుకముఁ జేసె మేదినీకాంతుమదికి, విపులలావణ్యపరసీమ తపసిలేమ.

వ. అప్పు డప్పుడమిఱేఁడు విస్మయాయత్తం బగుచిత్తంబున నత్తపస్విమత్తకాశిని న
లోకించి తనమనంబున.

సీ. సురకన్య కాఁబోలు సురకన్యయయ్యెనే కీవిమై ఱెప్ప లాడించు టెట్లు
పుత్తడి కాఁబోలుఁ బుత్తడి యయ్యెనే హసింగతుల నడయాడు టెట్లు
వనలక్ష్మి కాఁబోలు వనలక్ష్మియయ్యెనే కటివల్కలంబులు గట్టు టెట్లు
రతిదేవి కాఁబోలు రతిదేవి యయ్యెనే వలరాజుఁ బెడఁబాసి వచ్చు టెట్లు
కన్నుఁగవ యార్చుటను సురకన్య కాదుఁ, నడచియాడెడుఁగానఁ బుత్తడియుఁగా
దలిఁదపశ్చిహ్నమున వనలక్ష్మి కాదు, ప్రినవశరముక్తయైనది రతియుఁగాదు.

వ. మానవమానవతియ కావలయుఁ గాక దేవకామిని యయ్యెనేని నన్నునవలో
యంతర్ధానంబునొందుఁ గాకుండు నేని నన్యోన్య సల్లాపంబులుజ్జగించి యూరక
రు కావున నొక్కదిక్కున మఱుఁగుపడి యుండి యవలోకింపవలయు నని
టపి మూలంబునం దాఁగి కనుంగొనుచుండె నయ్యవసరంబున.

క. బిందెలు కరమునఁ గొని యర, విందాస్యలు జలముదెచ్చి వేడుకతో నం
దందతరుసేచనంబును, సందడి గొని చేయుచును ససంభ్రమలీలన్.

క. అనసూయ నిగిడిచన న, య్యనసూయం గడచి పడిఁ బ్రియంవద చన న
య్యనసూయఁ బ్రియంవద మును, కొని వేగిరపాటుతో శకుంతలచనఁగన్.

సీ. అరుణపల్లవములు హస్తాంగుళంబులు గెంజాయఁ దమలోన గేలిసేయఁ
వెలిమించు మొగ్గలు విమలదంతంబులు చెలువంబుఁ దమలోనఁ గలసి వెలయఁ
బరువంపుగుత్తులుఁ బ్రిన్ననిపాలిండ్లు మవ్వంబుఁ దమలోన మార్కొనఁగ
జిందు తేనియలును జెమటచిత్తడియును గ్రొత్తావితమలోన బిత్తరింప
లలితపుష్పితజంగమలతికవోలె, వల్లికావృక్షములయాలవాలములకు
జలముపోయుశకుంతలాచంద్రవదన, చారుతరవైభవముఁ జూచి జనవిభుండు.

చ. దిరిసెనపువ్వుకంటెఁ గనుతింపఁగ మెత్తనిమేనుదీఁగె యీ
తరుణికి నిట్టికోమలి లతాతరుసేచనమాచరింపఁగాఁ
గరుణ యొకింత లేక కడఁగట్టె మునీంద్రుఁడు మాటలేటికిన్
నరవిరియుంగలే కకట జాదులువేఁచెను మంగలంబునన్.

గీ. చందనంబునఁ బుష్పంబుఁ గుందనమునఁ, బరిమళం బిక్షులతికకుఫలమువోలె
రతిమనోహరమైన యీయువతిమేన, నరయఁ గనుఁగొంటిఁ గాదె యీయౌవనంబు.

వ. ఈలతాతన్వితపస్వినీచిహ్నంబులు పూని యున్నను నెరవుపోచుచు శరీరకాంతి సౌందర్యసౌభాగ్యంబువలన రాజసంబును బ్రతాపంబును గర్వంబును లేవయు నించుకించుక ప్రకాశించుచున్నయవి మునికన్యాకలితం బగుబ్రహ్మతేజోవిశేషంబు లేశంబును గావరాకున్నయది యది యట్లుండె.

. సందియమేల యీవికచసారసలోచన రాజపుత్రి సా
డెందము మౌనికన్యలబడిం జనదేరదు నిక్కువంబ యే
చందమునందు సంశయవిచారపదం బగునట్టివస్తుసీ
మం దమచిత్తవృత్తులు ప్రమాణము లుత్తములైనవారికిన్.

పౌరవవంశసంభవుల పావనచిత్తవిధంబు లన్యకాం
తారతికిం బ్రమోదకలితంబులు కావు ప్రకంపమొందియీ
ధారుణి సంచలించినను దామరచూలి వరంబు తప్పినన్
వారిధులింకినన్ మఱిదివాకరచంద్రులు తప్పఁగ్రుంకినన్.

కానీ సంశయమెల్లను, మానుం బరిపాటి వీరిమాటలవలనన్
గోనున్నరాగి తెలుపలఁ, గానంగావచ్చు పూఁతకడియముభంగిన్.

మలకుఁ బిందువులు గాఁగ వీరిమాట, లాలకించెదఁ గాకంచు నధిపుఁడుండె
నంత నొకతేఁటివచ్చి శకుంతలాము, ఖాంబుజమునందు మునరిన నలఁతనొంది.

క. కరమునఁ బలుమఱు నా మధు, కరము నదల్ప నది నె మ్మొగము విడువమికిం
గరము వడఁకుచు రజనీ, కరముఖి యనసూయఁ జూచి కడుదీనతతోన్.

ఉ. ఈతులిపోత మేనెఱుఁగ నెక్కడనుండియొ వచ్చి మోముపై
రాయడి చేయుచున్నది కరంబులఁ జోపినఁ బోవ దన్న నో
తోయజనేత్రి నేనెఱుఁగుదున్ విరవాదికి నీరువోయఁగా
నాయెడనుండి వచ్చె భవదాననగంధము నాస్వదింపఁగన్.

మ. శ్రవణేందీవర ముం భజించె నదియుం బ్రస్థానముక్తంబుగా
భవదక్షిన్ వసియించె నక్షిముకుళింపం దేఁటి నెమ్మోముపైఁ
దవిలెన్ దానిఁ దొరంగఁ జోపుటకు హస్తం బెత్తి వారించె దా
నవు నంభోరుహసామ్యదోషము వయస్యా లేదె నీచేతికిన్.

గీ. కమలరుచి నీముఖాక్షి హస్తములు చూచి, పద్మినీభ్రాంతి నీయళి పాసిపోవ
దది యెఱుఁగు నీవెఱుంగుదువనిన విభుఁడు, తెలివమోమున భ్రమరించు తేఁటిఁ జూచి.

మ. వనితం జంచదపాంగఁ జేసి కనుఁగ్రేవన్ ముట్టుచుం జేరి మం
తనముం జెప్పెడు భంగి నొయ్యఁ జెవిచెంతన్ మ్రోయుచున్ మెల్లమె
ల్లన మోవిన్ రతిసౌఖ్యసంపదలు గొల్లల్గొంటి ధన్యుండ వీ
వనఘా తుమ్మెద నేను వెల్వడితిఁ దత్త్వాన్వేషముం జేయుచున్.

వ. విమలసుధాకరకులీనుండ నేను శంకాకలంకితచిత్తుండనై యుండ మలీమసమధుపకులీనుండ వీవు నిశ్శంకం గొంకక పంకజముఖిం జవిఁగొంటివి చండాలభరతశ్రేణ్యుండును విశ్వంబరాభర్తన్ యపుణ్యుండును నయ్యెంగదా యనుచు నాచంచరీకంబు నాక్షేపించుచు నాడుపల్లవాధరులసల్లాపంబులు చెవులకుఁ జల్లఁగా వినుచు నల్లంబున భూవల్లభుండు చప్పుడుసేయకుండె నప్పుడు శకుంతలయు విస్రస్తకుంతలయు విధ్వస్తధైర్యయు విన్యస్తసాధ్వసయు నై యనసూయాప్రియంవదల నవలోకించి.

గీ. ఏనుమీచెలి నింతేల యెరవుసేయ, వింతవారైన మొఱయాలకింతు రకట
ప్రాణసఖులరు కావరే ప్రాణమిచ్చి, మమతవిడువక మాన్పరే మధుపబాధ.

క. నేఁజనుచోటికి నెల్లను, దాఁజనుదెంచుచును మరలఁ దనుఁజోపంగా
మీఁజేతులెల్ల గిజగిజ, గాఁ జేసెను మొగలిముండ్లు గాఁడినభంగిన్.

గీ. వివర మొనరింప బొందులు వేఱుగాని, ప్రాణమొక్కటె మనకుఁ బద్మాక్షులార
పాపరే నాకు నీయార్తిబాధ యనిన, జిట్టకాలకు వార లచ్చెలువతోడ.

ఉ. ఇంతి తపస్వికన్యకల మేమసమర్థుల మీతిబాధ భూ
కాంతుఁడు మాన్పి ధాత్రి ప్రజఁ గావను బ్రోవను గర్త కాన దు

ష్యంతుని కేమిచెప్పెదము సాధుజనాతిహారుం డతండు దు
ర్దాంతుని నిత్యులిం గెడపి తామరపూఁజెఱసాలఁ బెట్టెడుఁగా.

వ. రాజావన్నిధికిం బోయెన మని యవ్వులకు రెండుమూఁడుపదంబు లరిగిన ననసూయా ప్రియంవదల వెంట వాక్రోశంబు సేయుచు శకుంతళయుం గవసె నయ్యవసరంబున భ్రూవల్లభుం డప్పల్లవాధరలం గనుంగొని లీలావ్యాజంబున నీరాజవదన లాశ్రమ వదనంబునకుం జనకుండ నెతేంగించుకొన నిది యవసరం బని మ్రానిచాటుఁ విడచి జవనిక వాయం బట్టినం బోడనూపు బహురూపి తెఱంగున మఱుంగుపడియున్న శావన్నలినవిలోచనలకుం గోచరుండై నిలిచి వెఱవకుం డోడకుండు తపస్వికన్యకలకు మీకు వాటంకం బొనర్చిన దుశ్చరితుఁ డెవ్వండు వానినాజ్ఞాపించెద ననిసుధామధురంబు లగు నతనివాక్యంబు లాకర్ణించి కనుంగొను నెడ.

సీ. కస్తూరివాసినకరణి మీసలు నల్లతొగటరేకు జనించుమొగము మెఱయఁ
గ్రొత్తమ్మి పోన కేకులమీఁదఁ దుమ్మెద లున్నలాగునఁ బెద్దకన్ను లమర
వాజానుదీర్ఘంబు లైనబాహుల పెంపు శేషభోగాకృతిఁ గెలువమొందఁ
బిడికిలింపఁగవచ్చు నడిమియొప్పిదముతో నురమువిస్తారంబు సిరివహింపఁ
వానవము పూర్ణచంద్రుఁ వెం పవహసింప, గగనమునుండి వేడ్కనకాండమిలకు
నదరిపాటుగడిగిన జయంతుఁ డనఁగఁ, జాలనద్భుత మొనఁగె దుష్యంతమూర్తి.

వ. ఇట్లుపొడచూపిన నృపాలచంద్రు నాకారతేజోవిశేషంబులు భావించి యతని కులనామధేయంబులు తెలిసికొనవలె నని యనసూయాప్రియంవదలు రాజువదనారవిందం బాలోకించి.

ఉ. ఎక్కడివాఁడ వన్న జగతీశ్వరలక్షణలక్షితంబు నీ
చక్కని మేను దీర్ఘభుజశాఖలుఁ దేజముఁ జర్చసేయఁగా
నిక్కడికొంటివచ్చుటకు నెయ్యదికారణమంతవట్టునీ
విక్కముఁ జెప్పుమన్న ధరణీపతి సత్యచరిత్రుఁ డాత్మలోన్.

క. వారికి యసత్యవచనము, వారక హేతువనఁగను వినంబడెనుం బు
ణ్యారణ్యములోపల ముని, దారికలకుఁ బొంకనేల ధర్మచ్యుతిగన్.

వ. అని విచారించి వారలతో నేను దుష్యంతుండఁ గాంతారంబుల దుష్టమృగంబుల మర్దించుటకై వేఁట వచ్చిమాలినీతీరంబునం బరివారంబు నిలిపి కణ్వమహామునిన్నమస్కరించి పోవుతలంపున వచ్చి యిచ్చట నొక్కకలువకంటి యాక్రోశించి యార్తనాదంబు విని యరుగుదెంచునప్పటికి మీసరసనల్లాపంబులైయున్న యవి యువ యల్లనల్లన శకుంతలం గనుఁగొనుచుండ నచ్చట.

శా. ఆకాంతాతిలకంబు చన్నుఁగవపై నందంద రోమాంచ ము
స్తోకం బైపొడకట్ట నుత్కలికఁ జేతోభీతి సందీల్ల నా
క్ష్మాకాంతామణి మంజుభాషణము లాకర్ణించుచుండోన తా
నాకర్ణించె మనోజచాపగుణసాహంకార ఠంకారముల్.

క. భావభవపుష్పచాప, జ్యావల్లీరవము తన్నుయత్నముఁ దెలుపం
దేవేంద్రతనయ సన్నిభు, నావిభుఁ గనుఁగొనుచు నుండె ననిమిషదృష్టిన్.

చ. కొలఁదికి మీఱు కోర్కుల శకుంతల చూడ నృపాలు డెందము
న్నలుపును దెల్పునైన నలినచ్ఛద లోచనలోచనచ్ఛవు
ల్కలలము లట్లు నాటుకొన సౌరభలోభమున న్మధువ్రతం
బులు దగులంగ నాటుకొనెఁ బుష్పధనుర్ధరుఁ డేయుతూపులున్.

క. వాలికలై విరిదమ్ముల, యేరికలై భావభవుని యెలదూపులకుం
బోలికలై యుత్కలికల, మాలికలై యబలఁ దాఁకె నొగి నృపుచూపుల్.

ఉ. బాలిక చూపులున్ ధరణిపాలకుచూపులు నొండొకొళ్లపైఁ
గీలుకొనం జనంగఁ గనుగ్రేవల నవ్వుచు నిల్చి యుద్ధతి
న్వాలిక పువ్వుఁదూపు లిరుపంకలఁ బాఱఁగ నిక్షుచాపముం
గేల నమర్చి యేయుఁ దొడఁగెం బ్రసవాస్త్రుఁడు సవ్యసాచి యై.

గీ. కాముఁ డనెడు వేఁటకాఁ డేయుచును రాఁగ, నువిద చేతము నెడు నోదమునను
వసుమతీశచిత్తవన్యకరీంద్రంబు, పడియెఁ గాని మగుడి వెడలదయ్యె.

వ. ఇత్తెఱంగున లతాంతశరనికరనిర్భిదేళిమస్వాంతుండై యుండ నందు శకుంతలాలికుంతల తనమనంబున.

చ. విరులశరంబులుం జెఱకువిల్లును బూనఁడు గాని వీఁడుగో
మరుఁడు మరాళయానలకు మానవతీవచనంబు పల్లవా
ధరలకుఁ జెల్ల దింక విదితంబుగ నీతనిఁ జూచిరేని నా
తరుణి కితండు గూర్చునది దర్పకు నేలదె యింటి బంటుగన్.

గీ. యక్షనందను రూపంబు హాస్యరసము, పాకశాసనిరూపంబు బడిపిపాటు
విషమబాణుని రూపంబు వినిమయంబు, ధరణిరాజచంద్రు సౌందర్యమునకు.

వ. ఇతండు ప్రియుండు గాఁగల భాగ్యవతి యెవ్వతెయొకో యని చింతించుచుఁ గ
నుంగొనుచున్న యన్నలినవిలోచనతో ననసూయాప్రియంవదలు రాజు విచ్చేసియు
న్నవాఁ డెక్కడఁ జూచెద వేల నివ్వెఱపడి యున్నదాన నర్ఘ్యపాద్యంబు లొసఁ

లయుఁ బర్ణశాలకతిత్వరితమ్ముగ రమ్మని కరమ్ము వట్టుకొని తోడ్కొనిపోయి యథోచిత సత్కారంబును సమీచీనంబు చేయించి భూపాలుపాలికి నొక్కశిష్యుం బుత్తెంచెను.

క. ఆంతేవాసియు వాఁడు, ష్యంతుని గని యధిప యతిథిసత్కారమునీ
కెంతయు భక్తి నొనర్పఁగ, శకుంతల పుత్తెంచెఁ దోడుకొనిర మ్మనుచున్.

తే. వేఁడి చ్చేయుము మునివ నాదిపుత్రితోడ, ననఘ యందు శకుంతల యనఁగ నెవ్వ
తెకడెన్ని త్రోయ మెచ్చె యెట్టిచర్య, యరయ కింతులచేఁ బూజ యనుచితంబు.

క. అనవుడు భూపాలకవ, ర్యుని గా దాయింతి భువనసేవ్యుండగు క
ణ్వుని కూఁతు రామకున్నె, మునిముఖ్యుఁడు సోమతీర్థమునకుం జనుచున్.

వ. అతిథిసత్కారం బొనర్ప నియమించిన నాకన్నియ యంతరాంతరంబు తెలిసెంగి యా హ్వాలకు సపర్యలు సేయుచుండు నవిన వతని నవలోకించి యూర్ధ్వరేతుండు కణ్వ మహామునీంద్రుం డతనికి నపత్యలాభం బెట్టుగలిగె నది యద్భుతంబు వినవలయు నవిన.

క. ఎంతేనియుఁ గలదీవ్వు, త్తాంతము మీ రలసినార లరుదెంచు పథ
శ్రాంతి పరిహరింపుఁ డమల, స్వాంత శకుంతల యొనర్చు నాతిథ్యమునన్.

క. తదుదయ దవిన సేమిటు, బడలినయది లేదు కాశ్యపమునీంద్రునకీ
పడఁతి జనించినక్రియ మే, ల్పడ వినుపింపు మన నతఁడు భాసురఫణితిన్.

వ. మధ్యమలోకపాలకుండ వైననీవచనంబు మాకలంఘనీయంబు తత్కథాక్రమంబు యథాక్రమంబునం జెప్పెద దత్తావధానుండవై చిత్తగింపుము.

సీ. మునిమనోవిహారనటీనాట్యరంగంబు లగు హేమశృంగములును
నవకాబ్జకైరవకల్హారసౌరభోద్గారంబు లగు జలాధారములును
క్రీడార్థశాంతికిన్నరీపరిచితస్నేహంబు లగుగుహాగేహములును
గుంజన్మధుపాలినీమంజులమంజరీపుంజంబు లగులతాకుంజములును
వలరి పెంపొందఁ బూర్వాపరాంబునిధుల, నడుమ ధరణికి మానదండంబువోలె
దేవతాత్మధరాధీశదివ్యధామ, పుణ్యనిలయంబు నీహారభూధరంబు.

ఉ. ఎంచి నుతింపశక్యమె యహీశ్వరువంటివానికైన ర
త్నాంచితకోటిచయద్గమువిరత్న సమస్తరపిండుజాలమున్

* ఈపద్యము శ్రీనాథుని హరవిలాసములోఁ గూడ నున్నది.

గాం చనకొంచ రాయువనికాయతవారిధ రాంతరాళని
ర్వ్యంచిత సేవతామిఘనవాంఛితమూలము శీతశైలముల్

గీ. భూధరము లెల్లఁ దనువత్సముగ నొనర్పఁ, బృథునృపాలోపదిష్టయై ప్రియముమీఱ
నఖిలరత్నౌషధులను జన్నవిసి పిదికె, నమరశైలంబు దోగ్ధగానవనిసురభి.

ఉ. వారని మంచుపైఁ బొదివి వచ్చినపోయినచొప్ప మాసిన
న్వారినభాగ్రముక్తమయి పొల్పగు ముత్తెపుఁజాలు వెంటనా
చారణు లేగి కాంతురు హాతద్విపకేసరివాద వేళలం
దారొక వాసికాండుప్రవలెఁ దక్కక నూల్కొనఁ జేయు తావముల్.

క. ధరణిధరసానుతటములు, పరిమళ వంతములు సేయుఁ బాయక యెపుడుం
గరికండూయన విస్ఫుతి, సరళక్షీరప్రసూతసౌరభలహరుల్.

ఉ. బింగపుత్తాలుగా హిమము పేరిన యగ్గిరిత్రోవ దుర్వహో
త్తుంగకటీకుచాలసవతు ల్తురగాస్యలు సంచరించుచో
నంగుళి పార్శ్వభాగముల కార్తియొనర్చఁగానియయ్యెడ
న్జంగలుచాఁచి మందగమనంబున కొందఁగనీ రపాయముల్.

సీ. ఏదేవి నఖకోటు లిందురేఖలభంగిఁ బ్రవహించు నోంకారపాదపీఠిఁ
గొమరొందు నేదేవి కుడివంక నర్ధపల్లవితశంకరరూపలలితముద్ర
ఏదేవి బ్రహ్మాదు లీడఁబోవని నతావృత్తిఁ దాల్తురు కల్పవిరమవేళ
జనియించు నేదేవి శాంభవీవిలసనశ్రీశతాంశమున వైరించ దృష్టి
కన్నుసన్నల నేదేవి కడఁజరింతు, రఖిలదిక్పాలకుద్ధాంతహారిణనయన
లామహాదేవి పుత్రికయయ్యెఁ గూర్మి, నెట్టితపమాచరించెనో హిమనగంబు.

వ. ఇట్లనన్యసామాన్యసౌభాగ్యప్రాభవవైభవంబుల జగన్నుతం బగునమ్మహాశైల
బునుపాంతంబున నర్వర్తుకినలయప్రసవఫలభరప్రకాండమండితం బగు కాననాం
రంబునఁ బుండరీకకైరవోత్పలమండనసంపన్నం బగు జలజాకరసమీపంబున ని
ర్కచికర్ణికతాప్రదేశంబున.

సీ. పంచాక్షరీమంత్రపరమోపనిషదర్థవాసనాసురభి యెవ్వానిబుద్ధి
శ్రుతిపాతపూతివాక్పతిముఖస్తుతులచే పదలె నెవ్వఁడు నవన్వర్గసృష్టి
బాహుజుం డయ్యుఁ దపశ్శక్తి నెవ్వఁడు బ్రహ్మర్షియై యెక్కె బ్రహ్మరథము
బందెమోడి దివంబు పంచి యిప్పించె నిశ్శంక నెవ్వఁడు హరిశ్చంద్రునకును
నమ్మహాత్ముండు సకలలోకైకవినుతుఁ, డౌర్వసేయుని తోడి మంత్రాటకాఁ
విస్టతోడుతవాళ్చర్యనియమవృత్తిఁ, దపమునకు నుండెనంబికాధవుని గూర్చి.

శకుంతలాపరిణయము.

[illegible] ఘనులభాస్వరతేజుఁడు గాధిసూనుఁడు
[illegible]మున సంగతి నొంది సముల్లసన్మన
[illegible] లసుతాధవు భోగికంకణు
[illegible] స్వహాసిద్ధి నిల్పి యనన్యచిత్తుఁడై.

[illegible] జలంబునను నక్రైండ త్వెసంగాయు వే
[illegible] మధ్యాహ్న వర్షావేళల న్వస్యో
[illegible] లేని పట్టుబయల న్నాకాశనుండై యుమా
[illegible] నిల్పి చేసెఁ దపముం జాత్వర్యధైర్యంబునన్.

[illegible] కామపర్ణమునను, గొన్ని దినములు శశిమౌళిఁ గుదురుకొల్పి
[illegible] మేళవించి, భానుశశిమార్గములు గట్టువెలుపి తగను.

[illegible] నాజములిగాలిం జొన్ప లావెక్కి యు
[illegible] చిద్గగనపీఠిం జెంది యుండున్న యా
[illegible] గరఁగింపం దత్సుధాసారముల్
[illegible] మలుప న్మూర్ధాభిషేకంబునన్.

[illegible] తొల్లిటి, తెరువులు చెడ నంతరరులఁ దెలిపిఁ గనుకనిన్
[illegible] తమతమ, యురవులు గోల్పోయి పడిరి యెట్లనొ తారున్.

[illegible] బవనద్వంద్వంబువర్తింపఁగా
[illegible] సంభవించి మొరయ న్దాన న్సదానందుఁడై
[illegible] దైన్యాదైన్యము లేక యా
[illegible] విశ్వామిత్రుఁడిట్లుండఁగన్.

[illegible] ఘనగర్జాడంబరం బయ్యెఁ జి
[illegible] సంక్షోభించెఁ గుంభీనన
[illegible] బ్రహ్మాండభాండంబు బి
[illegible] న్మహాశైలముల్.

[illegible] విశ్వామిత్రుండు తపంబు సేయ భీతుండై పురుహూతుం డెం[illegible]
[illegible] నిలింపచంపకగంధులందు నెవ్వరు గల [illegible]
[illegible] నిర్జరజనంబు నవలోకించి.

[illegible] దీపించు మాణిక్యదీపమనఁగ
[illegible] [illegible]

జగములు గెలువంగ సానఁబట్టించిన గతి రాజునవపక్షద్గలతిక యనఁగ
యతులమానసము లుద్ధృతుల నాకర్షించు వరవశ్యమంత్రదేవత యనంగఁ
బంతమాడిన వారినైనఁ బద్మభవుని, నైన హరునైన మోహరసాబ్ధిఁ ద్రోచి
యీఁదు లాడింపనోపెడు నిగురుబోఁడి, మేనకాసతిఁ జూచి సన్మౌన మొనఁగి.

వ. సకలసౌభాగ్యసౌందర్యమందిరం బగు నీచేతం గాని గాధినందనుతపంబు విఘ్నంబు నొందనేరదు. శీఘ్రంబ చని యమ్మౌనివరుని మరుని యాజ్ఞకు లోనుచేసి రమ్మనిన మహాప్రసాదం బని యక్కొమ్మ పాకశాసను శాసనంబునఁ గౌశికు తపోవనంబునకు వచ్చె. వియచ్చరపతి యనుమతంబున నయ్యచ్చరమచ్చెకంటి వెనుకొని.

శా. ఏతెంచె న్మధుమాసలక్ష్మి తరుణీహిందోళరాగధ్వను
ల్వీతెంచె న్బటువిరానకేతనముతో విల్లంది పూఁదేరిపైఁ
దోతెంచె న్దలిరాకుఁ గైదువులుఁ దోడ్తోఁ దాల్మిలేఁ దీఁగల
న్వేతెంచె న్జగదేకవిక్రమకళావీరుండు మారుం డొగిన్.

ఉ. వామనదిగ్గజంబు మదవాననకుం జన కోహటించు నా
ద్దామగతి న్నభోమణిరథంబుహయంబులనూఁదుద్ధతుం
డై మగుడింపఁగా మగుడ కడ్డము దాఁకె ననంగ నుత్తరా
శాముఖవీథి నేగె దివసంబులు దీర్ఘతపల్లవింపఁగన్.

గీ. తరణి మధువేళఁ బద్మినీసరసకేళిఁ, దడసె నన వాసరంబులుసిడుపులయ్యెఁ
బాసి విరహంబు నైఁపమిఁ జేసి రథము, దతిమిగొని వచ్చె ననరేలు కుఱుచలయ్యె.

క. భూరుహము లెల్ల నామనిఁ, గారాకులు రాలి చిగురు గలయ నలమి సొం
పారెను మధుమాసము నన, గారంబులు డులిచి క్రొత్తగప్పిన భంగిన్.

చ. మలయసమీరము న్విటుఁడు మచ్చరికంబునఁ బట్టి తీవలం
జెలువుల పైఁ బుఁగాణదళచేలములన్ హరియింప లజ్జనోఁ
జలనము నొందఁగా ననుపు జాణఁడు చైత్రుఁడు గప్పెఁ దోనతో
నోలసిన తూర్మిపేర్మి చెడకుండఁగఁ గెంజిగురాకు దట్టిటన్.

సీ. తళతళమించు కెంపలిరు టాకుల నెడనెడ నొయ్యనొయ్యనఁ దోడిమలెత్తెఁ
దోడిమల నడుమ వాత లోకింత గనవచ్చె రావన నన లంకురంబునొందెఁ
నన లంకురము నొంది నవకంబుతోఁ గూడ జలసి లేఁదావుల కలికలయ్యెఁ
గలికలపరిమళంబులు కొల్లు నును మోము లరవిచ్చి మవ్వంపు టలరు లయ్యె
నలరుగుత్తులు మకరంద మలకనెఱయ, విచ్చి సోడుముట్టఁగ వనవీథికలను
దరుణభావంబు నొంసించెఁ దరుల లతల, నభినవంబైన నవవసంతాగమంబు.

మ. ననలెల్లం బ్రసవించి క్రొవ్విరులచే శంపాలతాలక్ష్మి నొం
దిన దీపావళియు న్బ్రసూనంబులయి ప్రొద్దెనె ల్దువాళించి ప
ల్లవ హస్తంబుల నెల్ల పాంథజనరాజి న్గమ్మగాఁ దప్పఁ బ్బలిం
పింప వ్యాఘ్రపుఁ జంబుదాగతి విడంబించె న్విజృంభించుచున్.

మ. హేమంతం బనురాజు సేనపజయం బ్లేలాగతిన్ జైత్రుఁడన్
సామంతుం డెదురం దదీయజనరాజత్పార తుష్టారరిం
పామార్గంబుల నించు పాంసువులు నాఁగాఁ బర్వె నారామగం
ధామక్లీలనటీలవంగనవపుష్పశ్రేణికారేణువుల్.

ఉ. కెమ్మోవి యూఁపుఁగా నలరు కేనియ లాని మదించి యింపునన్
దుమ్మెద లేమ లాగతులతో మధురస్ఫుటకోకిలానినా
దమ్ములఁ బాడుచుండెను లతానవడోలల నూఁగి యాడుచుం
గమ్మనివింటిజోదు జయగాథలు పుష్పితభూజవీథులన్.

ఉ. అప్పువువింటిజోదు మధుపావళి నారిగఁ జేసి చక్కఁగా
మోపిడిపట్టి యొప్పునటు క్రమ్మఱఁగ మీటుచునున్న వాఁడు మా
కోపనికాదు తాల్మిఁ గొనఁగాదిఁక జన్నుల నంటఁబట్టుకొం
డో యనుచున్ లతాంగులను నోజఁ గరం బెలుఁగిచ్చెఁ గోయిలల్.

క. పంచాశుగ సంతు వెడలఁగ, బలములు నియమించు సైన్యపతు లెదురెదురన్
దంతురముగ నెలుఁగులక్రియఁ, గలకల నెలుఁగిచ్చె నెల్లకడ రాచిలుకల్.

సీ. పచ్చవి ప్రాణివాపాలపాలిండ్లపై మృగమదామోదంబు మేఁతవట్టి
దక్షిణ శ్రీలు తిన్నె వాఁడవచూడ గంధంపుఁగొండ చెంగట సుఖించి
దర్దుర శైలమధ్యమునఁ గర్పూరంపు తరువాటికలలోనఁ దెరువుదప్పి
తామ్రపర్ణీ స్వాతిఁ దనరారు ముత్యాలయేటి యంబువులలో నీఁదులాడి
సింహళద్వీపంపు సయనకోటరములందు, రాఁజు మదనానలము మించి రవులుకొల్పి
కాళిభ్రాంతుండు దపమున్న కానమున, నల్లనల్లనవీచె మందానిలుండు.

వ. ఇట్టి యనంగమహోత్సవసంతోషితస్వాంతం బగు వసంతంబు సనుదెంచిన నుల్లసితపల్ల
వంబును నుదారకోరకంబును నుత్ఫుల్లకుసుమంబును నున్నతస్తబకంబును నుద్గతమ
కరందంబును నుద్భూతపరాగంబును నుదంచితఫలంబును నై చైత్రరథమునకుం బ్ర
త్యనీకంబును నందనంబునకుం బ్రతిచ్ఛందంబును నగు విశ్వామిత్రునాశ్రమవనంబు

న మనంబు లలరఁ నలరువిలుకాఁడు సహాయంబుగా విహారవిలాసినులు పుష్పాపచయంబు సేయంబూని.

క. దళవరుణతరుణకిసలయ, విలసత్ఫలభరితవిపినవీథీవిచర
త్కలకంఠశారికాశుక, కులకంఠధ్వనులు చెవులకున్ జవులొసఁగన్.

గీ. వలపుగాఁపు బూవులఁ గలసి వెలయ, దుమ్మెదలుఁ గుంతలమ్ములు ద్రొక్కొనఁగ
బువ్వలును నవ్వులనుగూడి పొత్తుగలయ, విరులు గోయఁగఁదొడఁగిరవ్వేళ యందు.

ఉ. ఆనవగంధులైన వదనానిలముల్ పయిఁ బ్రోదిసేయఁగా
గోసినకంటె వేగమునఁ గోసినవృంతమునందుఁ బుట్టఁగాఁ
గోసె మనోజ్ఞమూర్తి యొకకోకిలభాషిణినిండువేడుకన్
దాసి వయస్యలెల్లఁ బొగడన్ బొగడన్ బొగడప్రసూనముల్.

క. మవ్వఁపుటలరులు గోసెను, క్రొవ్వాఁడి నఖాంకురములఁ గోమరుదలిర్పన్
బువ్వారుబోఁడి యొకర్తె, నవ్వులు బువ్వులును జడఁగొనన్ సురపొన్నన్.

సీ. చటులన నడిచి రసాలంబు నొకర్తె ననిపించి యాప్రసూనములు గోసెఁ
జాలుకఁగాఁ దన్ని యశోకంబుఁ బుష్పించి విద్రుమాధర యోర్తు విరులు గోసె
నవ్యగీతులఁ బ్రేంకణము వికసింపించి వనిత యొకర్తె ప్రసవములు గోసె
సముచరాగస్థితి సంపెంగ విరియించి చంద్రాస్యయోర్తు పుష్పములు గోసెఁ
గలికిచూపులఁ బరువంబుగా నొనర్చి, తిలకమునఁ బూవు లొక వేల్పుతెఱవ గోసె
నిండుఁ గౌఁగిటఁ గొరవిమన్నించి యొకర్తె, సురతలోదరి యలరుమంజరులు గోసె.

వ. మఱియును బురందరపురారవిందలోచలును లోచనానందకరంబు లగు తరులతాంతరంబుల లతాంతంబులు ద్రెంచి రేకు మడంగకుండఁ దేఁటిగ్రోలకుండఁ బరాగంబు రాలకుండ మేనకాహస్తంబునకు నిచ్చిన నాహస్తిరాజగమన యానవీనప్రసూనంబుల ప్రసూనశరదమనమూర్తి యగు విశ్వామిత్రపాదపద్మంబులకు సమర్పించి దండంబు వెట్టి లేచి సమీపంబునం బూచినసహకారంబు నీడ నొక్కపాదం బాకుంచితంబుగాఁ దరువున నొఱగి యొయ్యారంబున నొసలి చిట్టంటుఁ జెమట మాటిమాటికిఁ గొనగోట విదుటుచుఁ దూటవిలుకాని మోహనశక్తియుం బోలె నున్నయెడ.

సీ. తేఁటిమొత్తము సేపుఁ దూఁటివుచ్చఁగనోపు కమనీయనీలాలకములు చూచి
చిగురుటాకుల డాలుఁ జిన్నఁబుచ్చఁగఁ జాలు సాంద్రంపుకెంపుహస్తములు చూచి
కరికుంభముల క్రొవ్వుఁ గాకుపేయుచు నవ్వు దోరంపు సరి చన్నుదోయిఁ జూచి
చంద్రబింబము పెంపు సవతుగా దనిపింపు మొలకనవ్వుల ముద్దుమోముఁ జూచి

రసములూరెడు బింబాధరంబుఁ జూచి, పసిఁడిపోడి రాలు కక్షపై భసముఁ జూచి
కమలముల నేలు పాదపద్మములు చూచి, మునికిఁ జక్కిలిగింతలు గొనె మనంబు.

శా. ఆతన్వంగిపయిం బ్రియం బొదవ విశ్వామిత్రుఁ డీక్షించుచుం
జేతఃపద్మమునందు నున్న శివునిం జేమోడ్చి ప్రార్థించి తా
నాత్మారాద్రికిఁ బంపి యచ్చట లతాంతాస్త్రాసనీమ న్మనో
జాతుం బ్రీతుని జేసె దేవగణికాసంభోగసౌఖ్యంబులన్.

క. మేనకయుఁ దాను హిమగిరి, తానకముగ జపముఁ దపముఁ దనమదిలోనం
బూనక యొకనాఁడైనను, మానక సుఖియించుచుండె మన్మథకేళిన్.

సీ. ప్రసవబాణమ్మనఁ దను పాపకర్ముని చేత సూనాస్త్రుఁ డనెడు దురాత్ముని చేత
నంబుజరథ్యజుం డనుకిరాతుని చేత మన్మథుం డను నరహర్త్రి చేత
శంబరారాతికుఁ డనుజాల్మచిత్తుని చేతఁ గందర్పుఁ డను పలుగాకి చేత
నంగసంభవుఁ డను నతినిర్దయుని చేత దర్పకుం డను నాతతాయి చేతఁ
జెప్పవారలఁ గథలుగాఁ జెప్ప నేల, వేల్పుఱేఁ డంప నొకదేవవేశ్యఁ జూచి
తోడఁదియజపైనఁ బోసలి వ్రాలుదుడుపనొప్పు, కౌశికునియంతవాఁ డవాడ్చెఁ గచ్చడంబు

క. ఈగతిని వేవుర్షోంబులు, వాఁగను దగులుకొని నాఁడునాఁటికిఁ గోర్కుల్
ఱేఁగఁగ పొంగఁగ మన్మథ, భోగంబుల మనసు తృప్తిఁ బొందినపిదపన్,

క. ఆమితి దమకీఁగత, కేళీవనపవనచలితకేసరధూళీ
పాళీముహురనుగతభృం, గాళీగణ్యంబు హిమనగారణ్యంబున్.

వ. ప్రవేశించి యచ్చటఁ దనంబునకు నిలిచి మేనకయు నమ్మౌనిసంగంబున నొక్క
కూఁతుం గని యప్పు డటుపుట్టిన యప్పసికూనపట్టి నల్లనల్లన పట్టుకొని పోయి మాలి
నీనదీసైకతంబునఁ నెకతంబునఁ బద్మపత్రంబులు పొత్తులుగా నమర్చి మెత్తమెత్తన
యునిచి దివంబునకరిగె నచ్చట.

క. అత్తటిని శకుంతంబులు, తత్తనువున కెండ గాలి దాఁకక యుండన్
మెత్తని యాకలఁ బొదువుచు, నెత్తురుఁగందు పయినిల్పె నెయ్యపుఁగృపయున్.

ఉ. అవని నొక్కనాఁడు ముదమారఁగ శిష్యులుఁ దానుఁ గూడి వి
జ్ఞానధనుండు పుణ్యనిధి సాధువరేణ్యుఁడు కాశ్యపుం డను
స్నానము సేయ నేగి యచటం బొడఁగాంచె శకుంతపక్షర
క్షానుపమానశోభఁ బొసంగిన కౌశికవీర్యసంభవన్.

వ. కాంచి యది విశ్వామిత్రవీర్యంబగుట నార్యజనసేవితుం డగు కణ్వమునీంద్రుండు గాధిపుత్త్రుని మీఁది మైత్త్రియుఁ దల్లితొఱంగునిసుంగుమీఁది కారుణ్యంబును బెనఁగొన నావేల్పుం బూఁప నొక్కశిష్యుని చేతికిచ్చి యాశ్రమంబునకుం దెచ్చి శకుంతరక్షితయగుటయు శకుంతల యను నామంబు వెట్టి ప్రేమంబునం బెనుపుచున్న వాఁ డన్నప్రదాతయు నభయప్రదాతయు నీయిద్దఱుం గన్యలకు గురువులై రెండు తెఱంగులు నమ్మునిపుంగవుని యంద కలిగెఁ గావున నతండు తండ్రియు నయ్యింతి కూఁతురయ్యె నిది శకుంతలావృత్తాంతం బని యాద్యంతంబును నెఱింగించిన మహీకాంతుండు నితాంతసంతోషంబు నొంది నంత నట నూష్మకాంతుండును జరమగిరిశిఖరంబునకు బంధూకపుష్పమంజరియుం బోలెఁ గెంజాయ నలంకరించె.

గీ. అప్పుడు భూపతి విప్రుని నాదరించి, చరమసంధ్యావసర మయ్యె సంయమీంద్ర
కన్యకలు చెప్పి పుత్తెరఁ గాదనంగ, రాదు నమున్నము వేగమ పోద మనుచు.

శా. శంకాతంతువుఁ ద్రెంపె నీవడుగు దాఁ జక్షుఃప్రియం బొప్పఁగాఁ
గొంకొక్కింతయు లేక నిర్భయుఁడనై కోర్కుల్ కొనల్ సాగఁగా
నింక న్నాకొకమాటు చూడఁగలిగెన్ హేలాశరత్పూర్ణిమా
పంకేజాహితబింబ చారుముఖబింబన్ శ్రీకబింబాధరిన్.

మ. అని చింతించుచు సంతసించుచు రయంబారంగ సారంగలాం
ఛనవంశాగ్రణి యేగుచోఁ జటులవద్గాఢకాలకాలాంబుద
స్తనితధ్వానపథాధ్వనీనగళగర్జత్క్రోడనిష్ఠ్యూతని
స్వననిర్భగ్ననితాంతశాంతబహుసత్వస్వాంతకాంతారమై.

క. శైలద్రుమచరదేణీ, జాలోదరదళనకేలిసమయాతిగళ
త్కీలాలసిక్తదంష్ట్రీ, భీలనఖంబగుచు నొక్కబెబ్బులి వచ్చెన్.

శా. ఆశార్దూలముఁ జూచి భీతహృదయుండై మేను కంపింపఁగా
నాశల్ చూచుచు బ్రాహ్మణుం డపుడు ప్రాయఃప్రాణరక్షార్థమై
ఔరా శార్దూలమృగేంద్రచర్మధర ఘోరా యుగ్రాక్ష యోయద్రిజా
ధీశా యీయుపమృత్యువుం గడపవే యంచుఁ గీర్తింపఁగన్.

వ. అవిప్రవరుని యార్తియు నిర్దయశార్దూలవిస్ఫూర్తియుం గనుంగొని కారుణ్యమూర్తి యగు నారాజు భీతిచేతస్కుండైనవాని నుపసరించుచు శీఘ్రగమనంబున వచ్చు వ్యాఘ్రంబు నడ్డగించుచున్న యటవి నగరి వేఁటపులి యగుటం దెలిసి మృగయు తెట్టు

దీని నేమఱేరి దీనివలన నీయాశ్రమవనతనుసత్త్వంబులకు నపాయంబు పుట్టిన మహా పరాధంబు వచ్చుననుచు నమ్మృగరాజుం బట్టుకొని బంధురగమనంబున నిజస్కంధా వారంబునకుం జనుచుఁ దనమనంబున.

క. తాపసశిష్యుని లలితా, లాపంబుల నాశకుంతలావృత్తాంతం
బేపారఁగ వినియును నా, క్ష్మాపాలుఁడు సంతసిలక సంశయచింతన్.

గీ. కన్య క్షత్రియవీర్యయోఁ గాక యేమి, కణ్వుఁ డొకనికి నీఁ గడకట్టె నేని
చెలువ వామోరుఁ గూరిమి సేయదేని, రెంట దుష్యంతు కోర్కి పూరించు టెట్లు.

చ. కొనకొని తావి మూర్కొనని క్రొవ్విరి యెయ్యెడ వజ్రసూచిరా
యనిరతనంబు జిహ్వచవి యానని తేనియ గోరుమోపి గి
ల్లనిచిగురాకు లాలితవిలాసనికేతన మాలతాంగి దా
ననుభవకర్త యేఘనుఁడొ యావిధియత్నఁ మెఱుంగవయ్యెడున్.

ఉ. ఆడదు గాని మాట లొకయించుకయించుక వీనులొగ్గినా
యాడినమాట లెల్ల విను నర్మిలితోఁ దను నేను జూచినం
జూడదు గాని యొండుదెసఁ జూచినఁ దాను జూచుచుండు నీ
జాడలు నాపయిం దగులు చందము డెందముఁ జేర్ప నేర్పగున్.

ఉ. అచ్చపలాక్షి కన్య విమలాశ్రమవాసిని ప్రేమచిహ్నము
లమ్మచ్చికలేక చేయ దనుమానము గల్గదు నత్యసంతతు
ల్వెచ్చపుఁగూరుము ల్పరిఢవింపఁగఁ నేరరు నేర రజ్జనం
పచ్చటులంబులై మెఱయు పచ్చనిచూపుల క్రొవ్విల్లు చూడఁగన్.

మ. చికురంబు ల్మొనలంట నున్నచెమటల్ జెక్కుల్దలిర్పన్ ఘటో
దకభారమ్మునఁ గెంపుహస్తయుగ ముద్ధారింప సంనంబు లిం
చుకజాఱం జనుదోయి యూర్పువడి సంక్షోభించి కపింపఁదా
నొకకేలం దుఱు మావటించు చెలువం బుల్లంబుఁ గొల్లాడదే.

వ. అనుచు నచ్చెలువ చెలువంబు దనమనంబున ననుచుకొని యచ్చోటువాసి మగిడి చూచుచు నిలుచుచు నివ్వెఱపడుచుఁ బ్రొద్దువంకఁ గనుంగొనుచుఁ బెద్దనడిం గొం డొక దవ్వు గమనించుచు నిట్టూర్పు నిగిడించుచు నెట్టకేలకు వేలం బున్నచోటికిఁ దపసిబోటికిఁ మనం బిచ్చి యేటి కెదురంటిన కరణి ధరణీనాయకుండు ప్రవేశించి.

చ. తనకు శకుంతలావదనదర్శనయాత్రకు విఘ్నమాచరిం
పిన పులిఁ జంపఁజూచినయును బెంపుడు గావున వేఁటకాండ్రమీఁ

ద నెపము వెట్టి యేమఱుట తప్పుగఁ దిట్టి యథాపరాధదం
డన మొనరించె నుత్తమజనంబులు చూప రనర్హకోపముల్.

గీ. అవనిపతి యివ్విధంబున నరుగుదెంచి, యపరసంధ్యాభివందనం బాచరించి
యుష్ణమును దీర్ఘమును గాఁగ నుస్సురను, సంయమీంద్రకుమారిక నంస్మరించి.

సీ. పిలువవచ్చినఁ బోక నిలిచి యేటికి నింతిపుట్టువుఁ దెలియదుర్బుద్ధిపుట్టెఁ
బుట్టనీ యతఁ డేల పూర్వాపరంబులు సూచించి విడువక చోలివట్టెఁ
బట్టనీ గమనసంభ్రమవేళ శార్దూల మదరిపాటున నేల యడవిసొచ్చెఁ
జొచ్చిరానీ మాఱుసుద్ది పంపక యుండఁ జనుదెంచె నేటికిఁ జరమసంధ్య
విఘ్నములు పెక్కు లిటు సంభవింపఁ జేసి, తెలుపఁ గని కన్ను లాఁకలిఁ దీర్పకుండ
నదయుఁడై విధి కంచము మొదటివాని, లేశమంతయుఁ గృపలేక లేవనెత్తె.

క. అని దైవము దూఱుచుఁ దన, మన మెల్లను గొల్లఁగొనిన మానిని తరుసే
చనచర్యలు నాలసలో, చనముఖభావములు మానసము నలరింపన్.

ఉ. మజ్జనభోజనక్రియలు మాని వలాని యరోచికంబునన్
ఖజ్జము గొంతకొంత కసిగాటులుగా భుజియించి యెవ్వరిం
బజ్జకుఁ జేరనీక తనభావములోపల దాఁపురంబుగా
సజ్జకుఁ జేరియుండె నృపచంద్రుఁడు సాంద్రవియోగవేదనన్.

క. ఆవేళ హస్తినగర, క్ష్మావల్లభుఁ డున్నయెడకుఁ జనువునఁ జేరం
గావచ్చిన మాండవ్యుఁడు, భావము దెలియంగఁ బలికెఁ బరిహాసోక్తిన్.

క. వనమునకు నొంటి యరిగితి, జననాయక యచటమనసు శకించెనో యా
మ్మునివరు లేమిపరాభవ, మొనరించిరొ నాకుఁ జెప్పు మున్నవిధంబున్.

చ. మనమున జంకు గల్గినను మాన్చెద నేనది మంత్రశక్తిచే
మునుల యవజ్ఞ గల్గినను ముందటికి న్మనసీమలోని శా
సనములు గుత్తయిచ్చి జతనంబుగఁ జేసినఁ గందమూలము
ల్దినియెడువారు గాన నరుదెంచి వశంవదు లౌదు రందఱున్.

వ. దీని కింత చింత యేల జగతి యేలం గల్గిన నావంటి సేవకుండు సిద్ధించి యుండ వశతు
డునుంబోలె నుండుట యేటి ప్రాభవం బనిన సాధుజనపోషకుండు దూవా
న కిట్లనియె.

గీ. ప్రాణసఖుఁడవు నీకుఁ జెప్పక మదీయ, వృత్తగోపన మెట్లు గావింప నేర్తు
మచ్చనాలుకవాఁడవు మంతనంబుఁ, బొడమనీ కని రసనకు బుద్ధిచెప్పు.

శా. నా గాత్రీకమూలు గాన్యపమహాపద్మానిందులై సేవింప న
ప్పుణ్యనమార్గం జని యాత్రాశ్రమంబువనసీమం గంటి వాల్గంటిఁ దో
యాదరీలాలకిఁ గంబుకంఠిఁ గరిణీయానం బయోజానన
న్నావవర్ణాంశయనోవరోదరి సుధానంబాధబింబాధరిన్.

సీ. చిరుచెంగజంఘముననకు నెత్తమ్మి నలపును వద్దంపుఁ బొలుపును నబ్బె నేని
కరికుంభములకు బంగారుతాప్పులయొప్పు శకటాంగముల విప్పు జరగె నేని
యరఁటికంబములకు గరభంబు ననుగాలు దూణీరముల మేలు దొరకె నేని
నరసిజాతములకు జంద్రుతోఁ బొందును జిగురాకుసొంపును జేరె నేని
చపలలోచన మొగముతో సరియువచ్చు, నింతి పాలిండ్లపోయితో నీడువచ్చు
గావితే మూరుద్వయంబుతో నెనయవచ్చుఁ, జంద్రముఖిపాదయుగముతో సాటివచ్చు.

వ. అని మఱియు నాపాదశిరోరుహాంతంబు వర్ణించు నత్యంతనారాజకంఠీరవుండు
మాండవ్యు యొండుతలంపు లేక వినుమని యిట్లనియె.

సీ. నెనవిల్తు చిగురాకుకోరులు గొనివచ్చి చరణద్వయంబుగా సవదరించి
సంకల్పసంభవు జయకాహళలు దెచ్చి జంఘాయుగంబుగా సంఘటించి
దుర్గాఢ్యమనుమని తూణీరములు దెచ్చి యూరుయుగంబుగా నుపచరించి
శ్రీదేవిసుతు హేమసింహాసనము దెచ్చి జఘనచక్రంబుగా సంతరించి
నిరుపమాకృతి శేషాంగ నిర్మితికిని, దగినయవిశేక కనకపత్రమున నిచటఁ
గడమ కలదని వ్రాయురేఖయును లిపియు, మధ్యమును నాభియును యౌవనమ్మనవతికి.

సీ. ప్రసవాస్త్రమూరావి పైలవాసిన సుడి బిసరుహానసకు గంభీరనాభి
మోహాబ్ధిమొర్ణము వోసి మూసిన బంగారుబరిణ లుత్పలగంధి గుబ్బచనులు
సూనశరాసనభూరుహమున డిగ్గినయాడ లరవిందవదనకుఁ గరయుగంబు
సౌందర్యజలధిలో సంభవించిన పాంచజన్యంబు మీనలోచనగళంబు
పవనుని తామ్రపర్ణిఁ జెల్వంబులైన, విశదమౌక్తికములు లేము దశనపఙ్క్తి
తంబరాకృతి సామ్రాజ్యసౌఖ్యపదవి, యళికులాలక కెంజిగురాకుఁ బెదవి.

తే. జవ్వనం బనుతోలుకారు నివ్వటిల్ల, ప్రావితోడను మోహబీజంబు లలర
మానవక్షేత్రములు మున్న మదనుఁ డనెడు, కర్షకున కింతినాసిక కనకహలము.

క. శ్రీమలగ్రహము మోము వి, లోకింపఁగ దీపకళికలు కనుంగవ యా
నాకౌ నాకిన నవ్వు, రేకలు నా బాహులు సుందరికిఁ జెలువొందున్.

గీ. మహితకీర్తి శకుంతలామంజువాణిఁ, బోల నష్టావశద్వీపము లమరఁగలుగ
రనుచు శ్రుతులను సంజ్ఞలనతివయందుఁ, దొమ్మదులు రెండు లిఖియించెఁ బద్మచూలి.

క. బాలేందునిపైఁ దిమిరము, పాళెను వెట్టుకొని వేళఁ బరికించుచుఁ దా
వేలను వేసినపోలిక, బాలిక యలినీలకేశపాశం బమరున్.

గీ. చదువు రాజశుకబ్రహ్మచారులకును, దామరసనేత్ర వదన మధ్యయనగృహము
గాణలై మించు కోకిలగాయకులకు, నాతికంఠంబు దలఁప సంగీతశాల.

ఉ. కన్నులతీరుఁ జక్కని మొగంబు మెఱుంగును జౌకళించు లేఁ
జన్నులమించు సన్నడుము సంశయశేఖయు మేనియందముం
బెన్నెఱివేణి సొంపు మురిపెంబును దన్నినిమోవి కెంపులున్
వన్నెలుగాని తావు రవణంబులు వన్నియలాలతాంగికిన్.

మ. నవలావణ్యపయోధిఁ జిత్తమనుమంథానాద్రికిం జంద్రికా
పవవాశిం దరిత్రాఁడుగాఁ బెంచి యబ్జాతాశుగుం డిచ్చినన్
రవలిం గోకిలకీరము ల్దరువ నా రత్నాకరంబందు న
ద్భవముం బొందిన లక్ష్మికాపలయు నాపద్మాక్షి భావింపఁగన్.

ఉ. చిత్తరువు న్లిఖించి మఱి జీవము వోసెనొ రూపసంపదం
జిత్తమునం దలంచియు సృజించెనొ రెండును జర్చసేయఁగాఁ
జిత్త్రము వంచు నాకరణి చెల్వము గల్గ దనన్యచిత్తుఁడై
చిత్తమునం దలంచియ సృజించెఁ బితామహుఁ డాతలోదరిన్.

శా. ఆదిం జంద్రుఁడు చంద్రికారుచుల నయ్యబ్జాస్యఁ గల్పించెనో
లేదే కంతుఁడు చెల్వము ల్వెలఁజి యాలీలావతిం జేసెనో
కాదే చైత్రుఁడు తావు లెల్లఁగొని యాకాంత న్విరిచించెనో
వేదాభ్యాసజడుం డజుం డెటులఁ గావించుం దదీయాకృతిన్.

సీ. పాలమున్నీటిలోపల సంభవించిన జలజాతనయనల చక్కఁదనముఁ
జంచలాలతికల జననంబు గాంచిన ధవళలోచనల సౌందర్యలక్ష్మి
నమృతాంశుకళలయం దావిర్భవించిన నీలవేణుల రామణీయకంబుఁ
బుండ్రేక్షుకోదండునఁ బుట్టువొదవిన లావణ్యవతుల విలాసరేఖ
వరసఖుని యూరుకాండంబునను సముద్భవంబునొందిన యుడురాజవదన చెలువుఁ
గుప్పగాఁ జేసి మునికన్య యొప్పుతోడ, వాసి దలపోయ నూఱాల కీసవెలితి,

* శా. ఆవాలుంగనుదోయి యానగు మొగం బాగుబ్బపాలిండ్లు పెం
పావేణీరుచి యాతనూవిలసనం బాయొప్పు నేఁ జెప్పినం
గైవారం బగుఁ గాని యయ్యెడ శిరఃకంపంబుతోఁ గూడ నా
హాపుట్టింపదె యిట్టిధన్యవను నయ్యబ్జాక్షి నీక్షించినన్.

వ. అని తదీయరేఖావిలాసవిభ్రమంబులు ప్రసంగించుకొనుచు నొండెఱుంగక మహీవిభుం డుండె నంత నిక్కడ నాశ్రమపదంబున శకుంతలయుం దారున వచ్చిన విప్రునివలన రాజు తన జన్మప్రకారం బడిగినవిధంబును దదాకర్ణనంబున నిరస్తసంశయుం డై పర్ణశాలాభిముఖుం డై గమనించుటయుఁ దదవసరంబున నకాండంబుగఁ బెద్దపుండరీకంబు వచ్చుటయు శార్దూలంబుఁ గొని వచ్చుటయు నాలోనన యపరసంధ్యాసమయంబు ప్రాప్తం బగుటయుఁ బ్రతివచనంబులకు నెడలేకుండుటయుం జెప్పినఁ దనమనంబున.

గీ. నరపతిం డన్మదీయజన్మక్రమంబు, వినుట నాపుణ్యమయ్యె నివ్వనములోని
కెన్నఁడును లేనిశార్దూల మెట్లువచ్చె, నరయరాకుండ నరికట్టె నామృగంబు.

క. ఎప్పుడొకో యానిశి చను, నెప్పుడొకో తెల్లవాఱు హృదయేశు మొగం
బెప్పుడొకో చూచుట నా, కెప్పుడొకో భాగ్యలక్ష్మి యెదురగుటనుచున్.

మ. చెమటం జెక్కులు తొంగలింప ముఖరాజీవంబు వాడంగ స్రో
లమున న్నెప్పలువాలఁ గన్నుఁగవ దేల న్మోవి నిట్టూర్పులం
గమలం దల్పముఁ జేయుచు న్విభునిరాకల్గోరుచుం బ్రొద్దు భా
రమునం బుచ్చుచు వర్ధమానవిరహగ్లాని న్మదిం గుందుచున్.

మ. మలయక్ష్మాధరనిర్గళత్పవనము ల్మండింపఁ గామాగ్ని య
గ్గలతం గాల్పక యుండఁ గంతుసుమనఃకాండప్రకాండాహతిం
జెలువెల్లం జెడకుండ నవ్విభునురస్సీమంబుతోఁ దార్కొనం
గలలోనైనను గల్గునొక్కొ యని యక్కంజాస్య దీనాస్యయై.

శా. ఆచంద్రాన్వయరాజచంద్రముని పొం దాసించి చన్నుంగవం
జామం గన్నుల నీరునించుఁ దలయూఁచు న్మేను శయ్యాస్థలిన్
వైచు న్లేచును నవ్వు నుస్సురను బోవం గంటగించున్ ధృతిం
గాచున్ బ్రొద్దుఁ గనుంగొను న్వెతఁ బడుం గామాంధకారార్తయై.

వ. ఇవ్విధంబున.

* ఈపద్యము నప్పకవి కళాపూర్ణోదయములోదని వ్రాసెను.

గీ. అచట మదనాగ్ని రాజును నిచట మదన, బాణవేదన నింతియుఁ బరితపింప
బ్రహ్మకల్పంబువోలె నారాత్రి వేగ, నెట్టకేలకు నంతట నినుఁడు వొడిచె.

శా. నాగామాత్యకుమార మారమణమాన్యశ్రీక శ్రీకంఠచూ
డాకంగానమకీర్తి కీర్తితనిరూఢప్రౌఢనిర్నిద్రవా
చాగుంభాంబుజగర్భ గర్భసుఖితాసౌభాగ్యభాగ్యస్ఫుర
త్త్యాగోద్యత్సురభూజ భూజనహితవ్యాపారపారంగతా.

క. కవితాకల్పకలతికా, నవపుష్పమరందపారణామధుపనిజ
శ్రవణేంద్రియ సకలజగ,ద్భవనతమోదీపకీర్తి భాసురమూర్తి!

పృథ్వి—అమాత్యగుణబంధురా యఖిలబంధుకల్పద్రుమా
సమస్తజనసన్నుతా సమధికప్రభావోన్నతా
అమర్త్యతటినీధరాయతపదారవిందద్వయీ
సమంచితమధువ్రతా సతతపూత సత్యవ్రతా!

గద్య. ఇది శ్రీభారతీతీర్థగురుచరణకరుణాకటాక్ష లబ్ధ సారస్వతపవిత్ర గాదయామాత్యపుత్ర, ఆరాధితామరవీరభద్ర పిల్లలమఱ్ఱి పినవీరభద్రప్రణీతంబైన శకుంతలాపరిణయంబనుశృంగారశాకుంతలకావ్యమునందు
ద్వితీయాశ్వాసము.



[illegible]

శ్రీమదుమారమణాయనమః.

శకుంతలాపరిణయము.

తృతీయాశ్వాసము.

క. శ్రీకర పతిహితకార్యా నిశాకర సౌందర్య బంధుసత్కవిజనప
ద్మాకర మార్యపయోరా, త్నాకర గాంభీర్య వెన్నయప్రభువర్యా!
క. దినవాహుం డుదయించిన, జనవాహుం డుచితభంగి సంధ్యావిధు లె
ల్లను దీర్చి యున్న సమయం, బున సేనావిభుఁడు వచ్చి ముకుళితకరుఁడై.
గీ. తోఁటగొల్లఁడు వోయిన తోఁటసమము, నేఁటి యాటకు మృగములు గటమునుము
వేడ్కతో వచ్చియున్నారు వేఁటకాండ్రు, వేగ విచ్చేయు మనినఁ బృథ్వీవిభుండు.
సీ. కొమ్ముల నుపకంబు గోరాడి వేచల్లి కలఁచి క్రీడింపనీ కాసరముల
దంష్ట్రాంకురముల ముస్తలు త్రవ్వి భుజియించి సుఖవృత్తి నుండనీ సూకరములఁ
గడుపార మేసి ప్రమ్మాగ్గను వేసి నీడల నెమరువెట్టుచు నుండనీ మృగముల
విస్ఫురజ్జ్యాబంధనిర్బంధమును బాసి గవిసెన నుండనీ కార్ముకంబు
వలలుబోనులుఁ గౌలేయకులను మగుడఁ, బట్టనమునకు సకలంబు వెట్టి యనుపు
మనఘ మృగయులఁ దమతమపల్లియలకుఁ, జాలు మృగయావిహారప్రయాసముఖము.
గీ. ఆశ్రమాంతికమున వేఁట యనుచితంబు, ఏము నేఁడును రేపును నిచట నిలిచి
మునుల బొడఁగని వారల ననునయించి, పిదపఁ బురికేగుదెంచు టభ్యుదయకరము.
వ. ఏ మిక్కడ నుండు దివసంబుల నాశ్రమంబులకు రాయిడి గాకుండ మదీయస్యందనం
బును సారథియు నీవు మాండవ్యుండును గతిపయాప్తపరిజనంబులునుం దక్కఁ ద
క్కిన శతాంగమాతంగతురంగపదాతివర్గంబు దుర్గంబున కనుపుమనిన నతండును నట్ల
కావించె నిట్లు సకలసైన్యంబునుం గరిపురి కనిచిన నారాజోత్తముండు చిత్తంబు శకుం
తలాయత్తంబు చేసి చిత్తమూటల మాండవ్యసేనాపతులతోడ నేమేనిఁ బ్రసంగంబు
జరపుచునుండె నయ్యవసరంబున.
గీ. ఏకతిపోధను లిద్దఱం నరుగుదెంచి, సవినయంబునఁ గృతనమస్కారుఁడైన
ధరణీపతిమౌళి మంత్రాక్షతములు వెట్టి, పరుస నాసీనులై మృదువాక్యములను.
మ. అతిరాత్రం బను పేరిట న్మఖము సేయం బూని కణ్వాశ్రమం
బు తపస్వుల్ భవదంతికంబునకు మమ్ముం బట్టి పుత్తేరవ
చ్చితి మిచ్చోటికి నెల్లనద్విజయలక్ష్మీశాలి వచ్చోటికిం
[illegible]తి నరంక్ష యొుఁర్పరావఁయు నక్షత్రేశవంశాగ్రణీ.

మత్తకోకిల జంభశాత్రవతుల్య వైభవ చక్రవాళ బహిస్తమ
స్తంభదక్షమ కీర్తివల్లభ దానవాహిత ఘోణిరా
ట్కుంభికుండలిరాజ కచ్ఛపకుంభినీధరబంధురో
స్తంభసంభృత భూమిమండల సంగరోరగకుండలా.

క. బాణాసనబాణతను, త్రాణకృపాణములతో రథస్థుఁడవై నీ
వేణాంకకులజ నాఁడగుఁ, గౌణపదుర్జనులు గలరు క్రతువిఘ్నకరుల్.

క. అనవుడు నట్లే కాకని, జనపతి యవ్వానివముల సన్నాహముతో
ఘనవి రణోచితపటుసా, ధనసంపద సొంపుగా రథస్థుండగుచున్.

వ. పచేళిమంబు లగు పనససహకారనాళికేర ఖర్జూర జంబూజంబీర రంభాకపిత్థ క
ర్కంధూతిందుకసౌగంధికాది సుగంధ బంధురఫలంబులును నోడిసెపాలు మాసరి
బియ్యంబు నివ్వరిపడ్డు గసకసులూనలాదిగాఁ గలుగుపన్యధాన్యంబులు మడియలంగా
నళ్ళం బెట్టించి పట్టించికొని కదలికదలికా చందనస్యందన మరువకాగరుకురవకాశోక
పూగపున్నాగభూర్జ ఖర్జూరసర్జ కార్జున శిగ్రున్యగ్రోధగుగ్గులు మధూక వ్యాధ
కింశుక శింశుపచూత జంబీరోదుంబర కదంబవంజులకుంజరాశన కరంజభల్లాతకీ నల్ల
కీ చిరిబిల్వ బిల్వప్రముఖవివిధ విటపి కోటరక్రోడక్రీడాచిక్రోడ కంకకలవింకకపింజ
ల ఖంజరీటకపోతపారావతశారికాశుకపిక శిఖావళావళి ముఖరితం బగు వనంబుం
బ్రవేశించి యతిచపలవిపులకపిలంఘనంబులం గరువలితాఁకులం జాయకరాలుపండ్ల న
వసి తొరఁగున నేకవిధ స్వాదురసంబులు పెనువఱదలై పండి పగిలిన కానవేణుదం
డప్రకాండంబులం బర్వనిర్ముక్తంబు లగు ముక్తాఫలరాసులపైఁ బొరలిచి పరమ
తామ్రపర్ణీస్థలవిశేషంబు నభినయించు నభిరామప్రదేశంబులం గనుంగొనుచుం జనిచ
ని తాపసపరిషదుపనిషదుపబృంహితబ్రహ్మవిద్యాతర్కఫక్కికా చర్కరితనూతనవ్రశు
తిశుభగారవంబులను నిష్ఠానుబద్ధవృద్ధమునిపర్యాయనుసారివిద్యార్థి వటుకపటు ముఖో
చ్చరిత వేదనాదంబులుం గర్ణగోచరంబులైన నాకర్ణాంతవిశ్రాంతలోచనుండచట న
రదంబు డిగ్గియరిగి.

మ. హరిదశ్వాధికతేజుల న్విమలభస్మాపాండు సర్వాంగుల
న్వరరుద్రాక్ష విభూషితావయవుల న్వ్యాఘ్రాజినాసీనులం
గరుణామూర్తులఁ బుణ్యవంతుల జహత్కందర్పుల న్శాంతులం
బరమబ్రహ్మశిఖామహోపనిషదభ్యాసస్థితస్వాంతులన్.

సీ. ఫలభోజనులఁ బర్ణభక్షులఁ బంచగవ్యప్రాశనులను జలాశనులను
నీహారభుజుల శాకాహారుల సమీరవాసులఁ బ్రసరేణుపారణులను
సూర్యావలోకనస్తోకులఁ బంచాగ్నిమధ్యవర్తుల సదాస్నానపరులఁ
బంచాక్షరీమంత్రపారాయణులను నిష్కలశివనిర్మలధ్యానరతుల
సంతతబ్రహ్మచర్యుల సంగవర్జితుల నకాముల నూర్ధ్వరేతుల వినిర్జి
తేంద్రియుల నిర్మలులను నిరీహులనుని, రాకులుల నిత్యముక్తుల నేకమః

సీ. అంధకాసురవైరియపరావతారుల యక్షేశసఖుని పర్యాయతనుల
సాక్షాత్కరించిన శశిమౌళిమూర్తుల నంబికేశప్రతిబింబములను
భావజారాతిలీలావిగ్రహంబుల నిటలలోచనుని మాఱటియొడళ్ళ
నగరాజకోదండు నామాంతరంబులఁ బ్రమథాధిపతిబహిఃప్రాణములను
ఫణికులాధిపధరువస్ప్రానములను, దనుజపట్టనభేదను వినిమయములఁ
బంచబాణారిపట్టను భద్రకరులఁ, గాశ్యపునియాశ్రమస్థానకముననుఁ

వ. కాంచి రోమాంచకంచుకితగాత్రుండును నమందానందనిష్యందసలిల
సైయాధాత్రీకళత్రుం డందఱకు వదనం బొనర్చి తాఁ దెచ్చిన వన్యఫల
ముందఱం బెట్టి వినయవినమితస్కంధుండై నిలిచిన నామహార్షులు ప్రహర్షు
ర్షభునియెడ నెడమఱుంగులేని మైత్రియుం గరుణయుం జేసి యయుచితా
సీనుం గావించి హస్తపద్మంబు లెత్తి యతనివదనపద్మం బవలోకించుచు
బు లగుసుధామధురవాక్యంబులం బ్రస్తుతించి.

సీ. స్వస్త్యస్తు శశివంశజలధికౌస్తుభరత్న శ్రీరస్తు సమరనిర్జితసపత్న
దీర్ఘాయురస్తు పృథ్వీజనస్తుతశీల కల్యాణమస్తు విక్రమవిశాల
ఐశ్వర్యమస్తు ధర్మానోకహస్కంధ సమధికోన్నతి రస్తు సత్యసంధ
సౌభాగ్యమస్తు సజ్జనచూతవనచైత్ర విశ్వతోవిజయోస్తు విమతజైత్ర
భూవినుతకీర్తి రస్తు సత్పుణ్యగాత్ర, సంపదభివృద్ధిరస్తు విశ్వప్రశస్త
శక్రవిభవోస్తు పూరువంశప్రదీప, జగతి భవతాచ్చిరాయు దుష్యంతభూప

క. అని మఱియుఁ బెక్కుఁదెఱఁగుల, మును లభినవవేదమంత్రముల దీవనల
న్మనుమని యాధృఢభూపతి, మనుమని దీవించి సంప్రమదమానసులై.

చ. కొనిచని రానృపాలకులకుంజరు నాశ్రితవజ్రపంజరున్.
ఘనకుశదర్భతంతుపరికల్పితపంసరపల్లవావళీ
వినుతవిచిత్రతోరణపవిత్రపథంబును గా నితాంతపా
వనవిహితాతిపూర్ణశుభవస్తువిశాలకు యజ్ఞశాలకున్.

క. ఆరాజున కిప్పించిరి, నీరాజనములు సువాసినీజనములచే
గౌరవమున నంచితస, త్కారముతో నిచ్చిరచట గంధాక్షతముల్.

వ. ఇవ్విధంబున నీవారముష్టింపచు లగు తాపసులా రాజు సంప్రహృష్టహృదయుం జేసి

సీ. సవనక్రియాలక్ష్మి సంప్రీతిఁ గ్రీడింప వేదోక్తిఁ గట్టిన వేదిఁ జూపి
కృష్ణవర్త్ము నారగింపఁ దెచ్చినయట్టి సమిధాజ్యదర్భసంచయముఁ జూపి
కలుషసంఘమునకుఁ గళముకొట్టయి యున్న బంధురచిత్రయూపంబుఁ జూపి
యజూపురంబునకైన నమరావతికినైనఁ బదము వెట్టఁగఁ జాలు పశువుఁ జూపి
శుభకరోలూఖలచషాల శూర్పముసల, హారిణచర్మలవిత్రముఖ్యంబులైన
సాధనప్రకరముఁ జూపి సాధునివహ, కలకలితమైన ప్రాగ్వంశకంబుఁ జూపి.

వ. నేఁడు మొదలు సప్తరాత్రంబులు సప్తతంతువు నిరంతరాయంబునం జాఁగవలయు నంతికమహీధరంబున ఖరతనూజుఁ డను దనుజుండు వర్తించుచుండు నిందులకు దగిన తెఱంగున రక్షణంబువలయు ననిన నక్కుంభినీవల్లభుండు మేఘగంభీరధీర నంబున.

క. రక్షోభయమేల నహా, ప్రాక్షుఁడు దేవతలఁ గూడి యరుదెంచినఁ బ
ద్మాక్షుం డెదిరించిన నిట, లాక్షుఁడు వచ్చినను నిలుతు యాగముఁ గాతున్.

గీ. క్రతువుఁ జాఁగింపుఁ డేమియుఁ గలఁక లేక, యనుచు మానులవీడ్కొని మనుజవిభుఁ
నిష్ఠురాధిజ్యకార్ముకాన్వితుఁ డగుచుఁ, గెలన మఖశాలదెసఁ గనుగలిగి యుం

శా. ఆతంకం బొకయింత లేక మతులన్ హర్షించి యధ్వర్యులు
ద్గాతల్హోతలు మంత్రతంత్రముల మాంద్యం బేదియున్లేక సం
ఘాతంబై క్రతుకర్మముల్నడప నాఘారాహుతిష్ఠ్యూతజీ
మూతశ్యామలధూమరేఖలు నభంబున్ముంచెఁ జంచద్గతిన్.

క. ఆపొగలు చూడ మదిలోఁ, గోపాగ్నియుఁ బొంగ ననఁగఁ గుటిలభ్రుకుటీ
వ్యాపారముఁ గ్రతువిఘ్న, వ్యాపారప్రౌఢిమంబు నాపాదింపన్.

క. ఆకోణపనాయకు రో, షాకరముగ నదటుఁ జూచి యదిమాన్పుటకై
మాకందుఁ డనెడు మంత్రివి, వేకి తదగ్రమున నిలిచి వినయముతోడన్.

గీ. మాను తమకంబు నీవేళ దానవేంద్ర, మానవేంద్రుఁ డనన్యసామాన్యబలుఁడు
సవనరక్షణ సేయ దుష్యంతుఁ డధిప, వచ్చియున్నాఁడు మునితపోవనమునందు

సీ. చింతాకులత్వంబు చెఱచుఁ దేజోలక్ష్మి సీధుపానప్రీతి సిగ్గుఁ జెఱచుఁ
జెఱచు మిథ్యాదృష్టి శీలతాగరిమంబుఁ బిశునవాచావృత్తి పెంపుఁ జెఱచుఁ

శ్రుతులై కల్పంబు లెఱుచుఁ బ్రజ్ఞాప్రౌఢి పరవధూసంసర్గ మైసి దెలుచుఁ
దమచుఁ గ్రోధము తపస్థిరసమాధిస్థితిఁ గాముకత్వము వివేకంబుఁ దెలుచుఁ
గలిలమానవ మైత్రి సద్గుణముఁ దెలుచుఁ, దనమవిద్యావివాదంబుయశముఁ దెలియు
పరిశకార్యంబు వేగిరపాటు చెలుచుఁ, దమక మెప్పుడు పనికి నెంతటికి నైన.

వ. మన్యంతుం డలంతులం బోవువాఁడు కాఁడు, వాఁడితూపులవేఁడిమిఁ జూపుచు
మూఁడుకన్నులవాఁడు వచ్చిన తెచ్చపడండు, వియచ్చరులకుం దోడునిచ్చిన తేజ
మానాక కీడ నతని బాహుబలంబును జలంబును శౌర్యంబును ధైర్యంబును నీపు
రుం జేయఁ జెంపును బెంపును నెఱపును నొఱపును గబ్బును నుబ్బును నెఱుగుం
కుడు, జన్మంబ చేతుదినంబు లున్నయది యనియును గాదు నక్తంచరుల సైనసాను
శక్తి యుద్ధలంబు దివసంబున జవంబు నష్టంబైయుండు మాపు తదీయవైభవంబుఁ
జూపుదనమున నట్లు కాక యని యెట్టకేలకుఁ గర్యంబుమీఁది కాఁక యుపేగి
తూఁకెటం బొద్దన యహీనుం బోలె నిశ్వాసంబులు నిగిడించుచు వానవారాతి నీల
వతిక యుద్ధసన్నద్ధుం డగుచు నుండె నంత నిక్కడ నాశ్రమంబున.

వ. ప్రమదవనక్రియయు సుసంపన్న మైన, మునులు భూపాలుఁ బిలిపించి జనవరేణ్య
ముక్షితం బైన భవదీయరక్షణమున, నధ్వరము చాఁగె నంతరాయంబు లేక.

తే. అలతి వెంతయేనియును నాఁకలిగొంటివటంచు దేనెలు
ఫలముఁ దెచ్చియిచ్చి సవనక్రియ మాపటిదాఁకఁ గల్గ ది
న్నులఁ జని విశ్రమింపు నృపచంద్రమ పొమ్మని యంప నత్తప
స్వులకు నమస్కరించి చనఁ జూచి విచారము చేసె నాత్మలోన్.

ఉ. పోవనువ్వు యిచ్చిరి తపోధను లిందు శకుంతలా ముఖ
శ్రీవిభవంబు వర్ణనము సేయక యేగినఁ గంతుఁడుగ్రుఁడై
కోపి యూర్చి తేఁజిగురుకుంతముఁ గైకొని యడ్డగించునో
తావులవింట నేయునో లతాంతశరంబుల గుండెఁ గాఁడఁగన్.

సీ. కిపులుకొల్పును సన్నపావలతో రాఁజెడు కామాగ్ని దక్షిణగంధవాహుఁడు
పద్మినీవాసంబు చెవినాఁడి వెలిపింపఁ జూచునో మరునింటి జోగి తేఁగి
మసలతో మత మాటపలు కాడకుండంగ వాకట్టునో మంత్రవాది చిలుక
తేనె పట్టి గట్టంగ మరునికింకరులకుఁ గూకలువేయునో కోకిలంబు
చాపజాతి చేత వొవ్వక పవనుచేతఁ, దూలపోవక యలిచేతఁ దొట్రుపడక
చిలుక చేఁ దాఁకి వెడక కోకిలముచేత, గాసి గాక శకుంతలఁ గనుట మేలు.

వ. ఈవేళఁ బర్ణశాల నావిళ్లలోఁచన నిలువక తరుసేచనంబు సేయం బోవు సేను వ
చ్చోటికిం జని.

సీ. కుంతలమ్ముల పేరి కొదమతుమ్మెదలను గ్రాలుగన్నుల పేరి గండుమీలఁ
జన్నుగుబ్బల పేరి చక్రవాకంబుల హస్తద్వయము పేరి యబ్జములను
ద్రివళిరేఖల పేరి నవవీచికలను సన్నతనాభి పేరి చెన్నుడిమి సుడిని
గటిమండలము పేరి ఘనసైకతోన్నతిఁ గోమలాంఘ్రుల పేరి కూర్మములను
రుచిరమైన శకుంతలారూపసరసి, నీఁదులాడింపకుండిన నెట్లు వాయు
దర్పితానంగశరజాలదావదహన, తప్తమన్మానసమరాళ తాపభరము.

ఉ. కూరిమి బోటికత్తియలఁ గూడి శకుంతల మేలమాడి సొం
పారెడు పల్కులందు దరహాసపు చంద్రిక లంకురింప న
య్యారిక లందమంద భుజియింపఁగఁ గల్గుటఁ జేసి యాచ్చటం
గోరికలంద లోచనచకోరికలం దనుపారఁ జేసెనన్.

క. ఆరాము చెలులతోడుత, నారామక్రీడ మాటలాడికొనఁగనా
సారపుఁ బల్కులనుసుధా, సారపుఁ బల్కులయి చెవులు చల్లంజేయున్.

వ. ఆకర్ణించుకొనుచు నొక్కలతాకుంజకుటీరంబు మాటుగొని యనంగవేదనాపనోదం
బు గావించుకొనియెదం గాక యని తోఁటతోఁటకుం జని నిగూఢవృత్తి నీక్షించు
చున్న డంతఁ దమున్న వల్లీజాతభల్లభంజమానమానసయగు శకుంతల నచ్చటికిం గొ
నిచ్చి కుసుమకుపలయసౌగంధికారవిందనిష్యందమకరందబిందుసందోహశబలసలిలం
బు నిగుడారు నీరు దొలంకునఁ గల కొలంకు కెలంకునఁ బల్లవనముల్లసితం బగు సహ
కారంబునీడ మవ్వంపుఁదీఁగె యోవరిం బుప్పొడి నొప్పెడి యరఁగుమీఁదఁ గెం
పుంగు కిసలయంబుల పఱ పమర్చి యచ్చటికిం గొనివచ్చి.

సీ. కడతేరఁ లాలిచిన కల్హారదళములఁ దలగడబిళ్ల లందముగఁ జేర్చి
నీరదిబబ్బెడ గిసి మృదువుగాఁ జేసిన విమలమృణాలహారములు వైచి
పూఁదేనెఁ బదనిచ్చి పుప్పొడి మేదించి కలఁగొన మేవ జొబ్బిలవలంది
చలువవెట్టిన కొత్తజలజపత్రములను దోరమ్ముగాఁ జనుదోయిఁగట్టి
చరణముల తేఁతచిగురు మేజాలుదొడిగి, కటిభరంబునఁగురువేరుకలయఁగట్టి
పొగడలును బొడ్డుమల్లెలుఁ బొన్నవిరులు, బొన్నునను నాల్గుదిక్కులఁ బఱచి పై

క. అనసూయయును బ్రియంవద, యును గెందలిరాకుసురటి యొయ్యనవేళ్ళం
జెనచిన చామరములుగొని, యనువారఁగ విసరఁ దాప మగ్గల మైనన్.

[illegible] [illegible]తో, మనమీచందమున నిన్న మాపటఁగోరా
[illegible] శీతలకృత్యము, లానకంమమున్న వార ముడుగని పనిగాక.

[illegible] [illegible] మకమైనఁ గానంగరాదు, చలువమందుల శైత్యంబు సంభవిలక
[illegible] [illegible] [illegible] నింతి మేన, నంతకంతకు సంతాప మగ్గలించె.

[illegible] [illegible] మన [illegible]ంచెదం, చలువలు రవి మేన నైన శైత్యమునొందుం
[illegible] వేయూవ నేటికి, పరిగొని పడఁకాడుచుండు వైశ్వానరుఁడుగా.

[illegible] [illegible] [illegible]ంచెదను వేయుఁదెఱంగుల శైత్యకృత్యము
[illegible] పక్ష్మమాలిలయు నేఁడమికన్నను వాఁడి గల్గితో
[illegible] [illegible]మై తునియు ధూపము పెట్టిన తావు లుబ్బని
[illegible] [illegible] పడచల్లఁబోడంగెఁ గడంగి పైపయిగా.

[illegible] [illegible] [illegible] మీ, యునవద విరహప్రకార మని యాపనికి
[illegible] కలలోన [illegible]ఁగుదు, కదిసెన్నఁడు వినదు తొల్లిః థలం దైనగా.

[illegible] [illegible] [illegible] కదా తాత కాశ్యపమునీంద్రుఁడునుం జేరువ లేఁడు, మనమీ
[illegible] [illegible] పోఁడిమియు నగ్గలతవేఁడిమియు నేయుపాయంబులం జక్క
[illegible] [illegible] [illegible] జెప్పిన మెక్కడం జొచ్చువార మేదైవంబుం బ్రార్థింత మని
[illegible] [illegible] [illegible]ంచినం బ్రియంవద యిట్లనియె.

[illegible] [illegible] [illegible] యెదయే [illegible]ఁగుండియుఁ జెప్పనేల యం
[illegible] బోలెఁ జరియింపుదు నిట్టి రహఃప్రయోజనం
[illegible] తనుతఁ జెప్పట యయుక్తము నేఁ గనుఁగొన్న చిహ్నము
[illegible] [illegible] [illegible] శకుంతల సమ్మతించినగా.

[illegible] [illegible] [illegible] [illegible]మఁ, గను గీఁటిన ననుమతంబు గైకొనినదియై
[illegible] [illegible] చెప్పనునుచును, దను నడుగఁగ నాపిప్రియంవద గభీరోక్తిగా.

[illegible] [illegible] [illegible] జూడఁగా వనములో నిన్న నృదాళివ్యథం
[illegible] వచ్చె రా జెఱుఁగవా తద్వేళఁబాలిండ్లపైఁ
[illegible] పుణ్యోపిఖంగి ముత్పులకము ల్పుంఖానుపుంఖంబుగా
[illegible] [illegible] జూచె భూవిభుని దా నొయ్యారపుం జూపులగా.

[illegible] [illegible] [illegible] తెరమాటున నుండక దాఁటి దూఁటిపా
[illegible] [illegible] యుసిరింతల మాపులఁ దన్నుఁ జూడఁగా
[illegible] [illegible] ప్రేమగరిమంబునఁ జూచె లతాంగి నయ్యెడగా
[illegible] [illegible] [illegible] నృపతిచంద్రుని చూపులుఁ గంతుతూపులుగా.

క. అప్పటఁ గోలెను లలనకు, నిప్పటినయట్లు మేన నిగిడెడుఁ దాపం
బిప్పగిది నేను గన్నది, తప్పదు నిక్కువమటంచు దాఁపక చెప్పెన్.

క. ఆమాటలు విన నృపతికిఁ, గాముని శరనిహతి నైన గంటులు పూడెం
గామాగ్నియుఁ జల్లాఱెను, గామిని తనమీఁది ప్రేమకలిమియుఁ దెలిసెన్.

వ. ఇత్తెఱంగునం బ్రియవద మృదూక్తులం దత్ప్రకారంబు విరహవికారంబుగా నిశ్చయించి తన్ముఖంబునం దెలియక ప్రయోజనం బోజవడ నేర దని యనమాయాళికుంతలం దగ్గఱి కుంతలంబులు దువ్వుచు నుడుకుచుం దొరంగు కన్నీరు కపోలంబులరాలినం దుడుచుచు మృదుమధురమందమందస్వరంబున.

గీ. తలఁపు వంచింపుదురు తల్లిదండ్రులకును, జెలులయెడ దాఁచి నిలుపరు చిత్తవిధము
ఇంతి నీకింక నీకింక యెందుమాను, జెప్పు నాతోడు నాతోడఁ దప్పగాదు.

క. నీకు బహిఃప్రాణములము, మాకే యెఱిఁగింప వింక మఱి యెవ్వరికిం
గోకనదహస్త చెప్పెదు, దాకొని మదిలోననున్న తగులు న్నెగులున్.

ఉ. లాఁతితనంబు చేసి యబలా యెఱిఁగింపక నిల్వనోపుదే
తేఁతలు గాక గుండె లగలించెడు కోయిలదుండగీల పె
న్గూఁతలు గండుఁదుమ్మెదల గుంపుల మ్రోఁతలు లోన సీఁతలుం
బోఁతలు నైనయట్టి తలపోఁతలుఁ గంతునివీఁకచేఁతలున్.

క. రోగంబు పేరెఱుంగక, యేగతి నౌషధము శాంతి కీనొప్పదు నా
లాగున నీహృదయమునను, రాగము కీలెఱుఁగ కేవెరపు సేయవగున్.

వ. ఏనును బ్రియంవదయు నీకుం బర్యాయదేహంబులము ప్రతిచ్ఛాయలము మాకంటె నింక నెవ్వరు వశ్యులు వయస్యలుం గలరు నాయాస్యంబు చంద్రాస్య చక్కం జూడు నీయాశాస్యంబు నెఱిఁగింపకున్న మమ్మెల్లఁ గుందుట ప్రియంవదప్రాణంబులకుఁ దప్పినదానవు నీవు ప్రేమవాటించి పెంచినమాలతీలత స్వహస్తంబునం దుంచినదాన వని యానలు వెట్టిన నిట్టూర్పు నిగిడ్చి మగిడ్చినలోచనంబు లించుకవిచ్చి నెచ్చెలివదనంబుఁ జూచి తదీయాంకపీఠంబున వదనపంకజంబు మోపికొని గద్గదకంఠనాళయై యుత్కంఠ నీకుం బ్రియవద చెప్పినది తప్పదని.

శా. గంగాగర్భమునుండి నేఁటితుదదాఁక న్మాటరాకుండ నుం
డంగాఁ గన్గొను మీ మొగంబు లిఁకఁ జూడన్నాకు మోమేది యే
భంగి న్నిల్తు మునీంద్రకన్యకలలోఁ జాటించి మాతండ్రిఁ ద
న్వంగి యేగతిఁ జేరఁబోదు నని యొయ్య న్వెక్కి వెక్కిడ్చెన్.

[illegible]యము.

[illegible], క్రొక్కారుచ మోము గడిగి కూరిమి మెలఁగన్
[illegible], కెవ్వారఁగఁ జేర్చి యెలమి చెన్నుదలిర్పన్.
[illegible], క్షామి త్రముకీంద్రునకును జనియించిన బా
[illegible], [illegible]కన్యకలలోఁ గలంకము గలుగన్.
[illegible] శ్రేష్ఠ నిమనంబు గం
[illegible] పందఁగ నేర దెందు మం
[illegible] దెంచు జెల్ల ర
[illegible] నైన్నైనై పొటికుంటకున్.

[illegible] నీకుఁ బతియౌటకుం దగు నీరజాక్షి
[illegible] యనుకూలదాంపత్యమిరువురకును.
[illegible] వల్లభుండు గలుగ నుమావల్లభుని సేవింపం [illegible]
[illegible] వ్రతంబున్గాని వర్తించుచున్నవాఁ [illegible]
[illegible] పుల్లసిలుం గాని పుల్లసిలండు చింతయు
[illegible] ప్రియంవదవచనంబునం జూడ్కి నిలిపి
[illegible]

[illegible] తాత వినినను మిగుల సంప్రీతినొందు
[illegible] నింపుమీఱఁ బ్రియంవద యుట్టులనియె.
[illegible], [illegible] నిన్నన్
[illegible], [illegible] మిగులబల్లటిల్లిన చెలువున్.
[illegible] లు మున్నవంటి యా
[illegible] యున్నది మోముచందమున్
[illegible] శాస్త్రము
[illegible] గాందితి యాగశాలలోన్.

[illegible] సొలపుంగాదు ప్రినవబాణతపనవ్య
[illegible]. అమూర్ధాభిషిక్తునకు శుద్ధాంతకాంతా జనచిం
[illegible] నేఁటి జేపటి నెల్లి యెల్లుంటి మెల్లమెల్ల
[illegible] ప్రినవళల్లంబున నుల్లంబు జల్లని యెల్లం
[illegible] ఉపాయంబు విచారించుకొనవలయుఁ ననిన నవ్వ
[illegible]

శా. బాలారత్నము కూర్మి నావలన సంపాదించుట ల్వింటిఁ ద
న్మూలం బైన మనోజతాపమును గన్గొల్లఁగాఁ గంటి నీ
వేళన్నేఁ బొడసూపకున్న మరుఁ డేవిఘ్నంబు గావించునో
యాలస్యా దమృతం విష మ్మనెడు వాక్యంబు ల్ప్రితం బెప్పుడున్.

క. ఒప్పనిపని కాలన్యము, చెప్పుదు రింతియ శుభస్య శీఘ్రం బనఁగా
నిప్పలుకు విచారించిన, నిప్పుడ పొడచూపవలయు నిభగామినికిన్.

వ. ఒక్కయుపాయాంతరంబునం గానుపించెదం గాక యని యొక్కయెలమావికిఁ ఛద్మంబున బిసతంతువాగుర బాగుగా నమర్చి యురివేఁటకాని లాగున శకుంతంబుల నిరీక్షించుచున్నవాఁడ పోలె శకుంతలయున్న వృక్షవాటిక యల్లనల్లన చొచ్చుటయు ననసూయాప్రియంవదలు కనుంగొని రాజు విచ్చేసె నని సంభ్రమంబున నాసనంబుల డిగ్గివం జూచి సమ్మదభయవినయకలితలజ్జానముపేయం బగురయంబున.

చ. కిసలయశయ్య డిగ్గి యొకక్రేవ శకుంతల నిల్చియుండఁ ద
త్కుసుమనవాంక మంటుకొని క్రొత్తవిరుల్గనుపట్టె నెంతయు
నొప్పనలిసి డంబువాని నవమోహనవల్లియొ యంచు రాజు నిం
పొసఁగఁగఁ జూచుచుండె మధురోల్లసదుగ్ధము లైన చూపులన్.

క. బాలికఁ జూచుచు ధరణీ, పాలుఁడు పలుకుడిగి ప్రమదభరితుం డయ్యె
న్బాలికయును నాధరణీ, పాలకు నెడ లజ్జ మౌనబంధము నొందెన్.

వ. ఇవ్విధంబున శకుంతలాసౌందర్యసందర్శనసౌఖ్యపారవశ్యంబున రాజును లజ్జాభయరజ్జుబంధంబున మాంగంధగజయానయుఁ జిత్రరూపంబుల చెలువునఁ బ్రతిజ్ఞ చేసికొనినకరణిఁ గనుఁబొకపెట్టిన చందంబున మూసినముత్తియంబులవలె నుండ ననసూయ డాయవచ్చి భూనాయకున కిట్లనియె.

గీ. నిన్న నిచ్చట నీయింతి నిన్నుఁ జూచెఁ, జూచుటయుఁ దప్పగాఁ జూచి సూనబాణుఁ
డింతఁగాఁ జూచె విచ్చేసి తింతలోనఁ, గ్రంతగాఁ జూచుఁగాకింకఁ గాంతమరుఁడు.

ఉ. జాతకృపావిభూతి మదసామజయానను దేవయాన మీ
తాత వెడల్చి తెచ్చె భయదం బగుకూపములోన నుండఁగా
భూతలనాథ నీవును బ్రభూతదయ న్వెడలింతుఁ గాక నేఁ
డీతరళాయతాక్షిని రతీశుఁడు ద్రోచినతాపకూపమున్.

చ. అనిలము రోగముం గఱవు నగ్నియుఁ దోయము దైవికంబులై
చనుఁ దనవారుఁ జోరులును శాత్రవులుం బనివారుఁ జేయు నీ

[illegible] మానవులు లగుటం బతియంపని యాద్విపర్గము
[illegible] వేస్పమెయి మాన్చుటయొప్పఁ బ్రిజాభివృద్ధికిన్.

[illegible] చోరుండు మామానిని మానధనంబు ముచ్చిలి తెచ్చి
[illegible] భవత్సమీపంబునన యున్నవాఁడు స్త్రీధనంబులు రాజుల [illegible]
[illegible] సామ్ము మగుడ నిప్పించి యశస్కురుండవై మదవతస్కురుని శిక్షిం
[illegible] మంవస్మితవదనారవిందుం డై యయ్యైందువంశసంభవుఁడు [illegible]
[illegible] నిట్లనియె.

[illegible] ముచ్చిలించి, యించువిలుకాఁడుదొంగ మీయింతికిచ్చె
[illegible] గుటయును, గుదువమాకిచ్చెనీయింతిహృదయధనము.

[illegible], మీసొమ్ము నీకు మగుడ మీమాసొమ్ము
[illegible] నేమిటికిమార్చుకొనియెద మెందెన్.

[illegible] మీయిందుముఖికి, నడుగఁ దెడమాటలకుఁ బొద్దు నిడివిలేదు
[illegible] కొనగవలెఁ గాని యింకిట నుండరాదు.

[illegible] యెన్నంగల్గ వింతుల్మన
[illegible] కల్పింపంబడెనీకుమా
[illegible] మీకున్గన్కనింగల్గనే
[illegible] మదిన్నిండార గాంధర్వమున్.

[illegible] గారుడంబును బ్రిజాపత్యంబును
[illegible] గాంధర్వంబును పైశాచికంబును ననునెనిమిదితెఱంగు
[illegible] గాంధర్వంబును రాక్షసంబును ముఖ్యంబులనిన
[illegible] శకుంతలవయస్యలు విని సవినయంబున నిట్లనిరి.

[illegible] సత్యము నీమది దువ్వథంబునం
[illegible] సర్వవిధిజ్ఞుఁడు కావ్యపర్షియు
[illegible] సమర్థ మునొందఁడు మాకునీప్రియా
[illegible] సంశయమున్నది మానసంబులన్.

[illegible]

[illegible] పోయినపిదపం
[illegible] గణ్వునకువచ్చు మాసలచేతన్.

ఉ. మాతరలాక్షిపైఁ గలుగుమక్కువనిక్కువ మర్యొసేనిరా
భూతలనాథ యీతలిరుఁబోఁడికినీకునుఁ బుట్టుపుత్త్రుఁ బ్రి
స్ఫీతిగ యౌవరాజ్యపదపీఠమునన్నిలుపంగ సత్కృపా
న్వీతుఁడవై మనోజ్ఞమహనీయముగా శపథంబు నీఁదగున్.

క. అవపుడు నవ్వనితలతో, జనపతి నీపనికి నేలనందేహము నా
ఘనలక్ష్మికిఁ గాన్యపరుని, మనుమని కంటెను మఱొండు మాన్యుఁడుగలఁడే.

సీ. నిజముగా నీబోఁటినెలఁతపైఁ గూరిమిగలుగు నా యంతరంగంబుసాక్షి
కలహంస కీరకోకిలములుగొలువ నోలగమున్న యౌవనలక్ష్మిసాక్షి
ఉధరకన్యానాథ కోటీరరత్నంబు చంద్రుండు మాకులస్వామిసాక్షి
యలికలోచనమూర్తియైన కాశ్యపమహామౌనీంద్రపాదపద్మములుసాక్షి
సారసత్యచరిత్రలు మీరుసాక్షి, యీలతాంగికిసుతుఁ డుదయించుపుణ్య
మేనుజేసినవతని సారయేలునకల, సింధునేమికి యువరాజుఁ జేయువాఁడ.

వ. అని యివ్విధంబున నవ్విశ్వంభరాభర్త విశ్వాసంబుచేసిన విశ్వామిత్రపుత్త్రిం దెచ్చి గాంధర్వంబమంత్రకంబుగావున నారాజు హస్తంబునకు నారాజవదన కరసరోజం బిచ్చి శచియు శతమన్యుండు శరధికన్యయు శార్ఙ్గపాణియు శైలరాజకన్యయు శశాంకశేఖరుండునుంబోలె శశివదన శకుంతలయు శశికులావతంసంబు దుష్యంతుండుమ ననుకూలదాంపత్య సౌఖ్యంబులవిచ్ఛిన్నప్రీతి ననుభవింపుదురుగాక యనియనసూయాప్రియంవదలు దీవించి వానసాప్రసవముకుళంబుల నిరువురిశిరంబులంజల్లి పల్లవతల్పంబునకుఁ గొనిపోవునెడ.

సీ. ప్రళయసంధ్యానటత్ఫాలాక్షుఢమరుకోచ్చండనిర్ఘోషంబు చెండుపఱచి
మందరాచలమహామథనవేళాగుంభదంభోధి నాదంబునపహసించి
గిరిగరుత్ఖండనక్రీడానమారంభదంభోళిరుదితముఁ దిరస్కరించి
పుష్కలావర్తకాంభోధరోదరగళన్నిర్ఘాతరావంబు నీచపెట్టి
వయనదిక్కుంజములఁ బ్రతిధ్వనులు చెలఁగ, నాశ్రమారణ్యముల నెల్ల నాక్రమించె
మునులు భీతిల్లఁగాళికాముఖమహోగ్ర, భూరిసన్నాహసమరభేరీరవంబు.

స్రగ్ధర. ఆనిర్ఘోషంబుకంటెన్ హరదురుగతి మున్నాడి రొక్కింతయార్త
ధ్వానంబుల్ మౌనిరాజీవదనభవములై వచ్చి నన్మత్తపౌర
జ్ఞానిస్థాలోలహేలాసమరవిజయదుష్యంతభూపాల దక్షః
కీనాశుల్వచ్చి రుధ్యద్రక్కయఁ దపసులరక్షింపురక్షింపుమంచున్.

[illegible]. [illegible]ల [illegible]రవము, నధికభీతమునీందు్రిల యార్తరవము
[illegible]సములు గుడిగొనంగ, నపరరావంబు భూవిభుఁ డాదరించి.

[illegible] [illegible]రత్న పంజరముల రంజిల్లు రాజకీరమనోజ్ఞరవముకంటె
[illegible]ముల మోహనంబైన పలమానపిణారవంబుకంటెఁ
[illegible]లు కలరవంబులఁ గొల్చు రమణీయసంగీతరవముకంటెఁ
[illegible]హిణీజనముల కరరత్నవలయమంజీరరావంబుకంటె
[illegible]ద్యానశాఖారమధుపచక్రి, వాకకలహంస మధురరవంబుకంటె
[illegible]కులజాలు చిత్తగించి, యాదరింతురు కరుణతో నార్తరవము.

[illegible]. [illegible] గురంగాంకకులమహీభర్త మహర్షుల యార్తరవంబువిని మహార్త[illegible] [illegible]బునుం బడయక తదీయరక్షార్థంబు రక్షోవధులపై నడువనమకట్టి శకుంతలవడ [illegible] విలోకించునప్పుడు.

[illegible] [illegible]వలంగ బాష్పములధారలునుం గదలంగ నింతిదా
[illegible]కయున్న దుళ్ళుకున మానని అప్పలనప్పళింపఁగాఁ
[illegible] యక్రివారిఁ గనుదోయరుణంబయి యొప్పెసెట్టిఁగాఁ
[illegible] [illegible]తోయమగు కాయజసాయకయుగ్మమోయనన్.

[illegible]. ఆవేళశకుంతలతో, నీవేలలతాంగి యింత సెగులు పడంగా
నా వేలముసముయింతును, నీవేలంజటికెవేసి నిలిచినమాత్రన్.

[illegible]. [illegible]లఁబసెలుఁగక, బాలావెఱచెదవు కోణపనికాయముకై
[illegible]లాహలముగఁజేయును, హాలాహలధరుఁడువచ్చి యడ్డంబైనన్.

[illegible]. అనితేర్చిఁ [illegible]యుంపడయును, ననసూయయు విభునిజేరి యట్టిట్టనరా
[illegible]వతినిమే, లునకుంపమనఖికి వామలోచనమదరన్.

[illegible] [illegible]మనములఁగడుఁగౌతుకములనొంది, యాశకుంతలతోడ నోయలరుఁబోఁడి
[illegible]బు నీనిజస్వామికవును, నగుమొగంబుననమచు భూన్యాసుఁజూచి.

[illegible]. [illegible]భంజనుఁడు హైమవతీరమణుండు దేవతా
[illegible]రత్నపుంజరుచిమంజులపాదసరోరుహుండు లో
[illegible]నుఁడు జగన్నుతుఁ డాత్రిపురాంతకుండు దా
[illegible]మొనర్పఁగాత! విలసత్కరుణామతి దానవాజిలోన్.

[illegible] [illegible]దించి సమ్మతింప నమ్మహీవరుండు వనబహిరంగణంబునకు సారథి[illegible] [illegible] తెచ్చిన స్యందనంబెక్కి యొక్కరుండును నుక్కుమిగిలి త్రిపురాసురవిధుల ప[illegible] [illegible]లోచనుండునుంబోలె నాలంబునకు నడచునెడ.

సీ. జడలూడి యుసులకై వడిఁ జిక్కుఁజీరఁగా నవనిపైఁబడి పొరలాడువారు
పదియైదునంజలపరువెత్తి చనలేక దగదొట్టి పెదవులు దడుపువారుఁ
గంపతాఁకుల జీరగంటులై పిఁపులఁ జీరలంటఁగఁ బొదల్దూఱువారు
నెటకుఁబోవఁగలేక యుటజకోణములలో నొఱగి యూరుపులిచ్చి వెఱచువారు
లేఁటిఁబోడఁగని వెనబాతళించువారు, నైనమునులను జూచి హాస్యాజ్ఞమెత్తి
వెఱపుడుగుఁ డోడకుండుఁడు వెడలుఁడనుచు; నంచితాలాపముల భీతి నపనయించి.
యాగము గొదవడకుండఁగ, సాగింపుఁడు యుష్మదీయసవనానలకుం
డాంగతవినీలధూమన, మాగమమున దనుజమశకమండలి మ్రగ్గన్.

క. అని తేర్చి యనిలరయమునఁ, దనయురదము నరుగనిచ్చి దొదవ్వులన
ద్దనుజులఁ గనుఁగొని రిపుఖం, డనచండభుజుండు వివిగుణధ్వని చేయన్.

మ. చెలిమిం జేసెఁద దాహవస్థలమునం జృంభించి యాచంద్రమః
కులభూపాలక బాహుదండవిలసత్కోదండటంకారము
స్థలిశాదావగభీరభైరవమహోద్ఘోషోగ్ర హుంకారము
ల్ప్రళయారంభనటత్కృతాంతపటహప్రత్యగ్రభాంకారముల్.

క. ఆరావము దమకుం గ, ర్ణారుంతుదమైన దానవాధిపుఁ డని పెన్
భారమణుమీఁద దిక్కరి, సారుల మాకందశరభసైన్యాధిపులన్.

ఉ. వారును సేగు దెంచి జనవల్లభుపై మిహిరాంశుతీవ్రకిం
శారుపరంపరల్వెఱపఁ జంచలమొందక వజ్రదీప్తిమ
ద్దారుణబాణయుగ్మముల దారితకంఠులఁజేసి వీరల
శ్శ్రీరమణీయభూతబలికి న్బలిగొట్టిలఁజేసె నిద్దఱన్.

క. మాకందశరభులిద్దఱు, నీకరణిని సమరధరణి నీల్గుట విని యా
రాకాసి ఱేఁడు కుపితయు, మాకారత నగ్నికణము లతులరాలన్.

శా. ఏమేమీ మఖరక్షకు న్మనుజులు ధాత్రీశాధముం దెచ్చి సం
గ్రామక్రీడకు నొడ్డిరే మఱచిరో కా కాత్మలం గర్జనం
భోమత్కల్పనిశాటవీరసుభటస్ఫూర్జద్భుజాకార్ముక
జ్యాముక్తాతికఠోరసాయకమహాశంబాళిసంబాధమున్.

వ. మాకందశరభులిద్దఱు వడ్డనేమి తప్పె దర్పకారాతి రయే తెంచినఁ జక్రధరుండు విక్రమించిన ఱిచ్చపడని వియచ్చరప్రతికోటి సేన తెచ్చటికిం బోయెనని నిర్నిద్రోగ్రనాగ్రంబున నసురనాయకుండు సుభటయూథంబునా యోధనంబునకుం బ

పవారుమంజని యవనిహృదయభేరీభాంకృతులును జటులమదకరిఘటాఘీంకృతులును దు
రగహేషాహ్రేంకృతులును గుండలితకఠినకోదండజ్యాలతాటంకృతులును ఉదాత్తపద
హావసాహంకారహుంకృతులును నబ్జజాండకటాహంబు చిప్పలనందువాపం గ్రోసం
బు పెక్కురూపంబులు గైకొన్న విధంబున వీరంబు బవళశరీరంబు లెత్తినచాడ్పున
మూఁకంగాని వేఁదనిదను నాకంగానక వీఁక నొక్కరుండును నగరిపురాధీశ్వరుం డాఁ
క నల్లగిరుం గాను నాడళ్లకాంతులు మెఱుపులును, విస్ఫారితాట్టహాసంబులు గర్జార
వంబులుగ స్యందనప్రభాపుంజంబులు మెఱుంగులుగా నంపవానలు ముంపఁ జలింపక నిలింపప
క్షపాతుం డై యేకవీరుండు విల్లుం దెగఁగొని వాలంపవెల్లిం బెల్లుగాఁ బఱపినం
బవని యుశవిరోచితభుల్లంబు లగు మనుజవల్లభభల్లంబులం గృతాంతపురపథికు లై
గురక్షకులును విశ్లథంబులగు రథంబులును వికర్తనతనయకింకరప్రాప్తులగు వీరరౌహా
త్తులును విగతత్రాణంబు లగుఖత్తుబాణంబులును విస్తీర్ణజీర్ణాంగంబు లగు మాతం
గంబులును విన్యస్తదైన్యం బైన సైన్యంబును విశీర్ణంబును, విధ్వస్తంబును వీటతా
టంబును వీరాహుల విదళంబునుం గావించి విలోకించిన.

చ. అఖిలజగద్విహారకులహారపరాయణుఁ డుల్లసచ్ఛిఖా
శిఖనఖఖడ్గపాణి రవిజింపఁడు విస్ఫురితారిమండలీ
మఖుడు వీరశేఖరులు ముప్పదికోటులు ముఖ్యనాయకు
ల్సఖులనఁబోలె నండ బలసంపదఁ జేతుఁ డభీతుఁ డాజులన్.

సీ. తురగరింఖాముఖోద్ధూతధూళీపాళి నభ్రగంగానది నడుసు సేఁగ
నసితశస్త్రజ్యోతు లాశాధినాథుల యిండ్లముందళ్ల నీరెండగాయ
దంతిసంతానదుర్దాంతఘీంకృతుల చేఁ జెవులు ఘుమ్మనుచును జిల్లుపోవ
విపుల సైన్యపథోగ్రవిన్యాసరవమున నుర్విప ట్టదరి యుబ్బూఁతలూఁగఁ
గుండలీకృతచారుకోదండదీర్ఘ, నిష్ఠురజ్యారవంబుల నింగి వగుల
విక్రమాధిక్రమంబున నాక్రమించి, రథమునవచ్చి దుష్యంతవిభునిఁ దాఁకె.

ఉ. తాఁకి పరేతరాజవరదత్తము లైన మహోగ్రబాణముల్
వ్రేసిన వీఁకతోడఁ బృథివీపతిపై నిగిడింప నాతఁ డ
త్యాఁకెడు నోర్వలేక యలుకం బికితాశనభర్త వక్షముం
దాఁకఁగ జేసె శాత్రవవిదారణదారుణవారుణాస్త్రమున్.

క. ఆనారాచమునకుఁ బ్రతి, కారమెఱుంగక సురారి గతజీవుండై
ధారుణిఁ బడెఁ బవిధారా, దారితమైపడిన భూమిధరుచందమునన్.

వ. రవిజింహుండు వారుణబాణపాతంబునం బ్రేతపతి పురంబునకుం బోయినం గవలి
కాళికాముఖుండు క్రోధపాటల ముఖుండగుటయుఁ బాటలవర్ణ మానాసి మర్త్యా
సిత్రయం బగ్నిత్రయంబు ననుకరించి లోకత్రయదాహకుడై ప్రచండవేగంబున నే
నుంగుపురాధిపు సేన నేనసంహరింతునని పంతంబులాడుచు నారాజసింహుంబుపైఁ గదిసిన.

శా. సంగ్రామంబున నుత్సహించుటయు నాఘన్మభర్త్ర కల్పాంతవే
ళంగ్రీడించులులాయవాహనునిలీలం గ్రుద్ధుఁడైయుద్ధసీ
మంగ్రోధాగ్నికిఁ జేసెనాహుతులుగా మానాసిమర్త్యాసిపే
శ్లంగూరాకృతిఁగ్రాలు దానవుల ఖేలద్బాణయుగ్మంబునన్.

గీ. పార్శ్వలిద్దఱు నభూమిపాలనిసిత, బాణయుగమున నిర్గతప్రాణులైనఁ
దూర్ణముగవచ్చి పాటలవర్ణుఁడేసె, నవనిపతిమీఁద నైంద్రజాలాశుగంబు.

క. ఆయింద్రజాలబాణము, మాయావిధమేమిచెప్ప మహనీయంబై
యాయోధనసీమమహీ, నాయకుకన్నులకు మునివనంబై తోఁచెన్.

మ. కనుబంతంబులుమట్టిమ్రోయుచుఁ బరీక్షావేదఘోషంబుఁ దా
నొకచో నధ్వరతంత్రమంత్రనివదం బొండొక్కచో స్మార్త
ర్మకలాపారవ మొక్కచో లలితమీమాంసానినాదంబు వే
ఱొకచో యుద్ధవిజృంభణం బుడిగి యయ్యుర్వీశ్వరుండుండఁగన్.

క. ఆరాక్షసమాయాస్థితి, సారథిసూచింపఁ దెలిసి సౌరాస్త్రమున
న్వారించియొక్కతూపునఁ, బౌరవుఁడిలఁ గూలనేసెఁ బాటలవర్ణున్.

శా. క్రవ్యాదుంబరిమార్చి యెంతయును నుగ్రింపన్యుఁడైనిల్చివా
యవ్యాస్త్రం బరివోసి యేయుటయు వాత్యావేగవిస్ఫూర్తినా
ర్తివ్యాహారము లుప్పతిల్ల నుడువీథింగొండ్లియాడించెదై
త్యవ్యూహుల్ తెరబొమ్మలట్ల నిగుడం దానాటకాఁడుంబలెన్.

స్రగ్ధర. ఆజన్యంబందు నిమ్మైనఖిలదనుజవీరాతి వీరోగ్రసారు
లాగ్రజన్యాస్త్రాళిచేతన్ రణమునఁ బడినన్ రాక్షసాధీశుఁడేగెన్
రాజన్యాసీరవాజివ్రజఖురజరజోరాజి ఘోరాజిభూమి
ప్రాజీవాప్తుం గ్రహింప న్రిభనమునఁ బయోరాశులన్సంగ్రహింపన్.

వ. ఇట్లు సంరంభవిజృంభమాణుండై కాళికాముఖుండు బర్హిర్ముఖవిరోధి దీక్షాధికముఖ
బులం జలింపక పంచదశాక్షౌహిణీయుక్తుండై మూర్ధాభిషిక్తనిపయిం గవిసిన నసిము
నలభిండివాలముద్గరతోమరప్రాసశరాసనప్రముఖ నానావిధప్రహరణంబులం గ

ప్పించినం దప్పించుకొనుచు నప్పరపీడికిం దత్తటిల్లతలంగప్పించుపోలికిఁ గనకపుం
ఖశిలీముఖంబులు గూర్పియు నాకసంబునం గీకసంబువోలె నల్లగరులశరంబులు దట్టం
బుగ నేసియు విహాయసంబునకు రాయంచకదుపు లెగయుచందంబునం దెల్లపింజెలభ
ల్లంబులేసియు మహానక్రంబు సముద్రక్రోడంబునుంబోలె విక్రమాభిక్రమంబున
నుక్కుమిగిలి యాశరాశిసేనానక్రకరంబుఁ జొచ్చి శోధించి కలంచి కలగుండుసే
సి మట్టిమల్లాడి వెఱఁజి వెంపరలువెట్టి వచ్చిపోయిన తెరువెఱుంగరాక యొక్కఁడఁ
జూచిన రథమయంబై యొక్కఁడఁజూచిన దుష్యంతమయంబయ్యును నేనిశాచరుం
జూచిన శరమయంబయ్యె నుండెనట్టి బెట్టిదంపు మోహరంబున.

చ. తొడుగుట కానరాక వెసఁ దొడన యేయుట కానరాక పై
వెడలుట కానరాక యుడువీథికిఁ బోవుట కానరాక య
య్యుడువిభువంశసంభవుని యుగ్రశరంబుల దైత్యమస్తము
ల్వడుటయు రక్తవాహినులు వాఱుటయుం గనవచ్చె నాజిలోన్.

గీ. హస్తిపురరాజశరహతహతిని దెగ్గి, రాసులై యుండె సంగ్రామరంగమునను
నరిదిపోవ్రులు వేసిన నల్లపేటి, తాటికాయలగతి దైత్యతతుల తలలు.

ఉ. అట్టులు ద్రెంచి దానవుల నాహవభూమి విభుండుగూల్చినం
గొట్టెలఁ దెచ్చి జాతరకుఁ గోసినపోలికనుండె మేదముం
జిట్టుమ మాంసము ల్ప్రవులుచూచుచు భూతములుండె నాజిలో
గట్టునఁ ద్రెంచుచుం జయముగాథలు వాడుచు నోలలాడుచున్.

వ. ఇవ్విధంబున నుండె నంతట.

క. బలమెల్లఁ దెగిన నిజహో, ర్బలముం జలముం బ్రతాపపావకుఁడనును
జ్వలశస్త్రాస్త్రంబుల నిజ, బలముగ నెదిరించె దనుజపతి నరపతితోన్.

శా. నిన్ను న్నిందించితి సైన్యమాల్వ్రరుగుపోని దీననాకేమియు
న్నెన్నం బాటు ఘటింపనేరదు సురానీకంబులం బోరుల
న్నెన్నం డన్నిన నన్ను మార్కొనెడుచో వీర్యంబవార్యంబుగా
సన్నద్ధుండవుగమ్ము చూపు నిజశస్త్రప్రౌఢియు మ్రౌఢియున్.

మ. అనినం గొండొకనవ్వి యేల యిటు వీరాలాపము ల్మద్భుజా
ఘనకోదండము కాలదండము భవత్కావ్యంబు నవ్యంబు భూ
తనికాయంబున కిత్తుఁ బోవిడువఁ బాతాళంబు భేదించి చొ
చ్చినఁ జక్రాంకుఁడు తోడువచ్చిన మహాశేషుండు దావచ్చినన్.

క. అని వీరోక్తులతోడన, యనిసేయుందొడఁగె మానవాధిపుఁ డచ్చో
మనుజాధిపదనుజాధిపు, లనువొందిరి రామరావణాకారములన్.

శా. ఉల్లంబుల్ రణకౌతుకంబున సముద్యోగించి సామ్యంబులై
యుల్లాసంబులు వీరరేఖలును సుద్యోగింప నొక్కింతలై
భల్లాసారము పెల్లుగా వసుమతీపాలుండు దైత్యుండు నం
భల్లీలాగతిఁ బేర్చి మార్కొనిరి ప్రాబల్యంబుతుల్యంబుగన్.

గీ. దనుజశరములు భూభర్త దునుమ నృపుని, శరములమరారి దునుమ నయ్యిరువురకును
జయమునజయంబు నవ్యవస్థంబులయ్యెఁ, దూఁచి వేసినగతినండె దోర్బలములు.

క. ఈరణిధనూరణమ, స్తోకగతిం జేయుచుఁడె దోర్బల మొప్పన్
భూకాంతుఁడు నొవ్వఁజేసెను, భీకరబాణమున నసుర పెడతలవెడలన్.

మ. సురవిద్వేషి తదస్త్రపాతమున సంక్షోభించి యొక్కమ్మున
న్నరలోకేశునురోవిభాగము వడి న్నాటించి యాఱమ్ములం
గరముల్ నాయకసప్తకమ్మున బయల్గట్టంగ బెట్టేయనా
ధరణీనాథుఁడు లెక్కసేయక తదుత్సాహంబు దాహంబుగన్.

క. అక్షుద్రశితశరంబులఁ, బ్రక్షుభితుండగుచు నేసి ప్రథనక్రీడ
న్వీక్షింపుమనుచు రాక్షసు, వక్షము జయలక్ష్మికిని గవాక్షము చేసెన్.

గీ. ధారుణీపాలుఁ డేసిన దహనతీవ్ర, సమశిలీముఖముల వేఁడిఁ జాలనొచ్చి
దర్పమెడలక విలుగుణధ్వని యొనర్చి, భీకరధ్వని దిక్కులు పెకలనార్చి.

సీ. పలలాశవిభుఁ డేసెఁ బైశాచబాణంబు భైరవాస్త్రంబు భూపాలుఁ డేసె
వ్యాళక్షురాస్త్రంబుఁ గాళికాముఖుఁ డేసె గరుడభల్లంబేసె నరవరుండు
పావకాంబకము విభావరీచరుఁ డేసె శశికులీనుఁ డేసె జలశరంబు
తిమిరప్రవరమేసె దితినందనుఁడు భానుసాయక మిభపురస్వామివేసె
నామహారాజు చేత దివ్యాస్త్రనిచయ, మచటఁ దోడ్తోన ప్రతిహతమగుటఁ జూచి
తనకు నంతకుచే వరదత్తమైన, తీవ్రశక్తిం బ్రయోగించి తివురుటయును.

మ. శరదర్కద్యుతికర్కశాంశునగు నాశక్తి న్నివారింపఁగా
శరము ల్గానక యేసె దానవునిపై సంధించి బ్రహ్మాస్త్రము
న్సురవైరాకరసైన్యనాథ సుషమాశుద్ధాంతకాంతాసుదు
ష్కరవైధవ్యమహావ్రతప్రకటదీక్షాసత్క్రియాశాస్త్రమున్.

గీ. ఆహవక్షోణియందు బ్రహ్మాస్త్రవహ్ని, విస్మయంబుగ శరవహ్ని భస్మమయ్యెఁ
ద్రిపురభస్మము నిటలాక్ష తీవ్రవహ్ని, భస్మమైనట్టి సంకల్పభవుఁడు వోలె.

క. దనుజాఁ బరిమార్చి యందఱి, కిని దానవబాధఁ దీర్చి కృతకృత్యుండై
మునిజనములు వర్ణింపఁగ, జననాయకమౌళి విజయశంఖం బొత్తెన్.

క. ఆవేళ వచ్చి మౌనులు, పావనమంత్రోదకములు పైఁ బ్రోక్షింప
న్నావిభు మేనికి శిశిరసు, ధావర్షంబై రణవ్యథను వారియించెన్.

వ. ఇట్లు సంజీవనమంత్రజలంబులచేత బ్రభూతంబైన యాతుధాన శాతశరజాతవ్యథనపన
యింపఁజేసి మునీంద్రులతనితో మాభాగధేయంబుననిచ్చటికివిచ్చేసినకతంబున, యాగం
బునం బ్రయోగంబునం జాఁగె నీకాళికాముఖుండు పాకశాసన పావకపరేతరాజ పలాశి
పాశిపవన పౌలస్త్యపన్నగాభరణులకు నజేయుండు, వీఁడు భవదీయబాహుదండ
కోదండకాండ ప్రచండశిఖిముఖంబున భక్షితుండయ్యెఁ గావున నేఁటిక్షణంబుననుం
డి రక్షోభయంబెన్నటికిని సన్నంబయ్యె మాజపతపోనిష్ఠానుష్ఠానంబుల షష్ఠాంశం
బుఁగొనం గర్తవు కీర్తనీయచరిత్ర జగద్హితకీర్తివై మీవంశకర్తలగు చంద్రసౌమ్య
పురూరవశ్చక్రవర్తులంబోలి యేకచక్రంబుగాఁ జక్రాచలమధ్య మహీచక్రం బవ
క్రం బగు విక్రమంబున నప్రతిపదంబగు ప్రతాపంబున ననశ్వరంబగు నైశ్వర్యంబు
నం బరిపాలింపుమని యాశీర్వదించి యనుప ననుపమానభయభక్తి తాత్పర్యంబున
మునివర్యులకు నృపవర్యుండు నమస్కరించి వీడ్కొని విడిదలకునరిగి మజ్జనాదికృత్యం
బులు వెడవెడం దీర్చి శకుంతలావలోకనంబునకు లోకలోచనుం గనుంగొను నప్పుడు.

క. బింబఫలకాంతిరవిబిం, బంబరుణద్యుతి వహించెఁ బాశధరాశా
స్తంబేరమకంఠస్యూత, జాంబూనదఘంటవోలెఁ జరమాద్రిపయిన్.

మ. మునిదత్తార్ఘ్యపయఃపరిహారకులిశంబుల్దాఁకి మందేహదే
హనితాంతస్రుతరక్తధారచెలువంబై పశ్చిమాశాతటిం
గనుపట్టెన్ ఘనసంజచాయలరుచుల్ గాంక్షించి యచ్చోటికిన్
జనుఁ గాకోలకులంబులా దెసల నోజం జీఁకటుల్ గ్రమ్మఁగన్.

ఉ. జారుల చోరుల స్వైరుల సంతసమందఁగఁ జక్రవాకము
ల్దారఁ దారు నస్రజలధారలు గ్రమ్మఁగ నుమ్మలింప నిం
డారె నజాండభాండమున నంతకశాసనకంధరాంతర
స్ఫారవికారకాలరుచిబంధురబంధు మదంధకారముల్.

క. పాటిగ మిఱుఁ బల్లంబై, ర్వాటేమియు లేక కానఁబడి నీలశిలా
పేటిక నిండఁగా నిడు, కాటుకయుం బోలెనై జగంబులఁ దమముల్.

ఉ. నాలుగుదిక్కులందును ఘనంబుగఁ బర్విన చీఁకటుల్ జగ
ద్గోళము నిండి దృష్టికి నగోచరమై వెనఁబర్వియుండఁగా
నీలపటంబుమీఁద విపణిం బచరించిన ముత్తియంబులం
బోలివెలింగె నంతట నభోవలయంబునఁ దారకావళుల్.

వ. తదనంతరంబ.

మ. కుముదోజ్జీవనమంత్రి మంగజభుజాకోదండగర్వంబు నం
తమసానేకపకూటపాకలము జ్యోత్స్నావర్షివర్షాపయో
దము పాంథవ్రజచిత్తశల్యము నిశాధమ్మిల్ల బంధూకగు
చ్ఛము ప్రాచీనగశృంగవీథిఁ బొడిచెం జంద్రుండు సాంద్రద్యుతిన్.

సీ. పాంథలోచనవారిఁ బడసి నమర్చిన సంతప్తపరశువు కంతునకును
బ్రాచీదిశాపతి పావడం బనిచిన మవ్వంపుఁ జిగురల్లి మన్మథునకు
నాత్మప్రతాపాగ్ని నవతారమొందంగ నంగారఖండ మనంగునకును
గౌముది జలధి వేడ్కకు నిండఁదెచ్చిన పవడంపుఁగుంభంబు భావజునకు
ననెడు విచికిత్స జనులకు నావహిల్లఁ, జక్రవాకము లెడఁబాయ జారసతులు
డాయ నబ్జవిలాసంబు డాఁపరేఁడు, ప్రాచికొనరించెఁ గుసుమపూబంతి చెలువు.

గీ. అంతఁ జాజాడగా రాగకాంతి విడిచి, యల్లనల్లన నుడురాజు తెల్లనయ్యె
రాగి బలుగట్టు సురసప్రయోగమునను, ధాతువాదిచే రజతమై తనరినట్లు.

గీ. గరళమునకింత మిన్న నక్షత్రనాథుఁ, డరయ నొకపాటిగాఁడు దోషాకరుండు
ఒడలుగందినయది యందయోపగాక, కవియునోయనఁ బద్మిని కన్నుమొగిచె.

క. కాశహరహాసకుముదా, కాశనవద్విరదరదనకరకాహిమనీ
కాశయయి యాశలందవ, కాశము లేకుండ నిండి కౌముది గాసెన్.

మ. కలయం జంద్రికసోఁకఁ గర్ణికలు బొంకంబెక్కి యతంతకుం
గలికాగ్రంబులు పట్టువాసె నెరయంగా విచ్చి తోరంపుటు
గ్గులు వీడం బెడవీఁకవీడి వలికేకు ల్నాళము ల్దాయలో
దళము ల్బింకము చూపఁగాఁ గలువ లందంబొందెఁ గొత్రావులన్.

చ. ఎఱకలు దిద్ది కంధరములెత్తి మొగిం జరలాట మున్నగాఁ
బఱచుచు లేఁతవెన్నెలలు పారణసేయుచు మించి చెంచుల

న్నెకేనఁ దోనపుట్టు కిరణంపుఁగొనల్గాని మోమువోతో
విఱియుచుఁ బ్చ్చి ప్రేయసులకిచ్చుచు నాఁడె దివిం జకోరముల్.

క. ఆసమయంబున వెన్నెల, బాసటమునఁ దోఁచి తోఁచి పార్థివమణిపై
వేసె మనోభవుఁ డెంతయుఁ, గాసిల నెలదేఁటిటెక్కెకరుల శరంబుల్.

గీ. మునుల మంత్రిబలంబున దనుజతీవ్ర, మార్గణవ్రణములబాధ మానెఁగాని
మానకెంతేనియును మేను మండఁ దొడఁగె, నరపతికిఁ జిత్తభవమార్గణవ్రణములు.

మ. కుపితానంగశరాగ్ని దాహమున నాక్షోణీవిభుం డెంతయుం
దపియింపన్వనసుగ్రిభానరుచులుద్ధారించుచుం జంద్రికా
తపము న్మెంచినఁ గ్రిందుమీఁ దెఱుకుఁడై తాపంబు రెట్టింప నే
యుపచారంబున మానునొక్కొ యిదియం చూహించి చిత్తంబునన్.

సీ. మోహనాస్పదమైన బాహుశాఖలచేతఁ గమనీయకరపల్లవములచేత
కోమలనఖశిఖాకోరకంబులచేత విమలహాసప్రసూనములచేత
సముపీనవర్తులస్తనగుచ్ఛములచేత రమణీయదేహసౌరభముచేత
సంచారదస్వేదజలమందరముచేతఁ జికురోరుమధుకరశ్రేణిచేతఁ
గలితమైన శకుంతలాకల్పలతిక, వీడ నోదుగకయున్న నేజాడనాఁటుఁ
గుటిలసంకల్పసంభవకూరపుష్ప, చాపశరజాలసంజాతతాపభరము.

ఉ. ఎత్తినమన్మథాగ్ని నెవ దేఁచెను తాపభరంబుఁ దీర్పఁగాఁ
గ్రొత్తవిరుల్మృణాళములు గొజ్జగినీరుఁ బటీరమొప్ప నే
వాత్తి శకుంతలాధరపుటామృతపూరము లూర్పువుచ్చకేఁ
గుత్తుకబంటిగాఁ గడఁగి కూర్కొని కూర్కొని త్రావకుండినన్.

సీ. వలిపాకి నమఁ జూచి యలుకలు దీర్చెనేఁ దిరివిప్ప నడవనే తేఁటినారిఁ
జంద్రాస్య నన్నుఁ బ్రేమసంజ్ఞ మన్నించెనే శిశువుల కొనఁగనే చెఱుకువిల్లుఁ
గంబుకంధరి నన్నుఁ గడకంటఁ జూచెనేఁ జదలనేయనె పుష్పసాయకంబుఁ
బింబాధరి నన్నుఁ గౌఁగిలించెనేఁ జిదుమనే కొనగోరఁ జిగురుఁగత్తి
యెంచఁబోఁచు మనసుఁ దుష్ప్రదయభవుఁడు, నెలఁతయును నేను సమదృష్టి నిలిచినప్డు
జూపోవునె దాన యాకేలెఱుఁగఁడు, తెల్లవాఱంగ వలెఁగదా దేవకృపను.

వ. అని యనేకప్రకారంబులఁ జింతాక్రాంతుండై శకుంతలామనోహరాకారంబు మనంబునం బెట్టుకొని పరబ్రహ్మంబు నవలోకించు పరమయోగిచందంబున భూకాంతుం డాదుష్యంతుం డెక్కడ శకుంతలయను రాత్రిమవనాంతంబున.

క. అనికిం గరిపురనాథుఁడు, చనినది మొదలుగను జయము సమకూడినదాఁ
కనునిష్టదేవతాప్రా, ర్థనముం జేయుచును దత్పరత వర్తిలుచున్.

గీ. జయముఁ గైకొని తన నిజేశ్వరుఁడు మగిడి, విడిదలకు నేగె ననువార్త వినుచులలన
వినియెఁ గర్ణద్వయీ కటువిషమబాణ, ఝుంకృతిస్ఫార శింజినీటంకృతములు.

చ. తలఁగఁగ నిచ్చు టెట్లు వసుధాపతి తారసమైన యట్టిచోఁ
దలరి మదీయశాసనముఁ దప్పుట యెట్లొకొ తాల్మినంచుఁ దాఁ
జెలఁగి చెలంగి మానసము చిల్లులువోవఁగ నేసెఁ బాలిక
న్వలపులరాచజోదు ప్రసవంబుల పేరను గోర్వికోలలన్.

క. వాలికపూములుకులఁద, త్కాలంబునఁ దొంటియంపగంట్లును రేఁగెం
జాలఁగ నురిసినపుండులు, కోలలఁగొలకుటనియాశకుంతలకయ్యెన్.

క. గణనకు ఘనమైమరుమా, ర్గణములు చిత్తజుఁడు గురియఁగా నారమణీ
మణిశీతచిపర్ణశాలాం, గణమునకే తెంచి నిలిచికనుఁగొన నెదుటన్.

సీ. విరహులపైఁ జల్ల విషపుఁజూర్ణము నించిపట్టిన దంతంపుబరిణయనఁగఁ
దెప్పించి పాంథులఁ దెగటార్ప శశికాంతశిల ఘటించిన వధశిలయ పోలెఁ
గాంతాపరాధులఁ గౌముదిం దోడికింపఁ బెట్టిన పటికంపు బిందె యనఁగ
వెసవియోగులఁ దెగవ్రేయఁబల్గడిగించి నిలిపిన గండగొడ్డలియనంగ
ముదురువెన్నెల గిన్నెలముంచవచ్చు, కరణినుత్ఫుల్లకాశనీకాశయగుచుఁ
దెల్ల వాఱె మధ్యందినాదిత్యుఁ డనఁగఁ, దనరు శశిఁజూచె నాశకుంతలభయమున.

గీ. శంబరారాతి శరవహ్ని సైఁపలేక, పర్ణశాలాంచలంబున బయల నిలువ
సెకలు దేహంబునం దెల్లఁ జౌఱిపాఱె, నతివపై వడజల్లెఁ జంద్రాతపంబు.

క. ఉడురాజదీధితులఁ దియు, గుడుపడి తపియించుచును శకుంతలయుండెం
బుడమిజనంబులు వెన్నెల, వడఁదాఁకను మాట నిక్కువంబై యుండెన్.

వ. అయ్యవసరంబున ననసూయాప్రియంవద లత్తలిరుఁబోఁడి మెత్తమెత్తన యెత్తుకొని పోయి క్రొత్తమ్మిఱేకులం గల్పించిన తల్పంబునఁజేర్చి శిశిరకృత్యంబులు సేయం దత్సమయంబున.

సీ. చనువోయిఁ బొందిన జలజపత్రంబులు రవరవరజములై రాలిపోయెఁ
గర్ణావతంసంబు కలువలు కన్నీళ్లు నురిసి ఱేకులు పట్టు మురిసిపడియె
సారము గంధంబు చిట్టుకుకువట్టెఁ బొంగి యందు దుమారమై యావు లెగసె
హారవల్లికలుగా నమరించిన మృణాలకిసలయంబులు పచ్చిగిజ్జడయ్యె

జిగిదలిర్చిన క్రొమ్మావి చిగురుఁబఱుఁపు, పెట్టుపెట్టినచందాన నట్టకట్టె
నగ్నికాద్యాహుతులు వోసినట్టివయ్యె, నకటయవిరహానలమునకు శైత్యవిధులు.

గీ. క్రొమ్మవిరహాగ్ని వేదనకోలఁది యొద్ది, పదతలంబున నిగిడించు ప్రసవరజము
మంగలంబున వేఁచినమాడ్కిఁ దెరలెఁ, బెక్కుసఖులకు నఱచేతఁ బొక్కులెగసె.

క. ఎంతెంత శిశిరకృత్యం, బంతంతయ విరహవహ్ని యధికము గాఁగం
గాంత తన చెలుల చిత్త,క్లాంతియుఁ బడుపాటుఁ జూచికన్నీరొలుకన్.

గీ. మానవతులార యిన్నాళ్లమరుఁడు కాఁడె, యింతనొప్పించినాఁడె నన్నెన్నఁడైన
నిండువెన్నెల యనుపేరి నేను జల్లి, చంపుచున్నాఁడు చందురుండు చల్లజంపు.

సీ. తనరస్మినొల్లక తగువారిలో మను తమ్ములఁ జెఱచు పాతకుఁడు వీఁడె
చదువంగఁ బోయి యాచార్యుని కులభామ కడుపుచేసిన దోసకారి వీఁడె
హరిణాంకమను పేర నపరసం బగు నల్ల గుట్టువట్టిన చెడుగొట్టు వీఁడె
పదునైదు దినముల బ్రతుకుకై సరివాని దిననాథు నాసించు తిరిపె వీఁడె
తనదుకాకఁ గాఁగఁ గాతరత నొంది, విరుల బొరియలఁ డాఁగిన విరహిజనుల
చొప్పుఁబడి పట్టుకొనిచుఱుచూళ్ళు మాఁడఁ, గుసుమబాణుండు తెచ్చినకొఱవి వీఁడె.

వ. అనియూహం గాక.

సీ. తనకు బాడబమహాదహనసంతతఘోరమకరాకరంబు జన్మస్థలంబు
తనసహోదరులు కాదంబరీనామహాలామహాభీలహాలాహలములు
తనశరీరముఁ బ్రోచుకొనుట తీవ్రకఠోర హరిదశ్వకిరణభిక్షాటనమున
తనకు సంతతపాంథజనహర్త పాపిష్ఠియంగహీనుఁడు కూర్మి సంగడీఁడు
మఱియుఁ గీడొనర్చెడు పాపజాతి, చక్రవాకవియోగాగ్ని సామిధేని
విరహిజనముల పాలింటి వేఁడివిత్తు, దురితములకేలవాయోడుఁ దుహినకరుఁడు.

వ. అని మఱియు నిట్లనియె.

మ. [illegible]దశాభర్త పదతలాహతి బొల్లి వరవోలె నెపమూరఁ బ్రామదయ్యె
దక్షశాపముమైన యాక్షయవ్యాధి నిర్జీవిగా నాశిలఁ జేయదయ్యె
[illegible]మంతయుఁ దాఁచి యంకసారంగంబు బింబమెల్లను నిండ బెరుఁగదయ్యె
[illegible]దనకభార్యను దప్పినప్పుడు పాడుగఱ నీరము పాడువదయ్యెఁ
[illegible]యూరగించెడు పాపకుండు, మ్రింగడయుఁబోలెఁగడిచేసి మ్రింగఁడయ్యె
[illegible]పేయుఁ గాంధులశాలవీథి, వనజగర్భుండు వ్రాసిన వ్రాఁతఫలము.

వ. [illegible]లంభించి యారంభోరువు కరాంభోరుహాంబులు మొగిడ్చి మహాపరాధం

బుఁజేసితివని యతండు మన్మనోనాథు వంశనాథుండు వంద్యుండుగాని నింద్యుండు కాఁడని.

శా. స్వామీ చంద్రమ తావకాన్వయుఁడు దుష్యంతుండు భూపాలచూ
డామాణిక్యము నీకుఁ దామనుమఁ డౌటన్ స్పష్టవాక్యంబులే
లామాతాతవునీవు నేమనుమరాలంగాన మేలంబుగా
నామాటల్విను తప్పుపట్టకు మదిన్మన్నించు గారామునన్.

మ. జననంబొందితి దుగ్ధవారినిధి నాసర్వేశు జూటంబుపైఁ
జనుదేప్రొద్దుఁ బ్రశంసనేయ నవతసంబైతి నీప్రాభవం
బునకుం బాంథజనాపకారియగు నాపూవిల్తునింగూడి వా
రనిదుష్కీర్తిగఁ దిట్టునంబడకు చంద్రా రోహిణీవల్లభా.

వ. నన్నుమన్నించుమని యక్కన్నెవెన్నెలరాచవేలుపుం బ్రశంసించి నృశంసుండగు ప్రసవబాణు నుపలక్షించి.

సీ. వావిఁదప్పించితి వనజాననునియంతవానికిఁ గూఁతురువలపుఁగఱపి
దోషంబుగట్టితిందునియంతవానికి గురుకళత్రంబుపై మరులుగొలిపి
బలుగోడిఁజేసితి పాకశాసనునంతవాని నహల్యకై వాసి చెఱచి
నెరసువెట్టితి పరాశరులంతవాని నట్టేటఁ బామరకన్యగాటుమఱపి
నీప్రతాపంబు లెన్నియొన్నికకులేవు, తోడిఁబడితినాఁటదాన నీతోయమునను
నన్నుమన్నింపు దుష్యంతునకు ఘటింపు, మయ్యవెఱతును మదన జోహారునీకు.

సీ. పాపకన్నెలు మేఁతపట్టి పోవిడుచుచో వెనగాడ్పుటెక్కులు విటిగనేని
గలకమామిడిపండ్లఁగలజీడి మధుకరపోతంబునాలుక పొక్కెనేని
జంపకప్రసవవాసనసోఁకి యొలదేఁటికూలి విజ్జునఁ దన్నికొనియెనేని
నిగురుమేఁతలనొగలెక్కఁ గోకిలకును వడిబొమ్మ గడిసిలఁబడియెనేని
దీయవిలుఁ జీమగమి ద్రొల్చితినియెనేని, బొదలునావేఁడియార్పులఁ బువ్వుఁదేరు
కమరెనే బట్టబయలగుగర్వరేఖ, విషమసాయక విచ్చేయువిడిదలకును.

వ. ఇట్లు బహుప్రకారంబుల మన్మథవికారంబులకుం గలాపంబులుగాఁ బ్రలాపంబులు నెఱపుచు వాగురాయష్టి మృగయుండునుంబోలె భూపాలుండు తనపాలికివచ్చిన భావంబు భావించుచు నయ్యాదిగర్భేశ్వరుండు నర్మగర్భంబులుగా సఖీజనంబులతోడనాడిన సల్లాపంబులందలంచుచు నాసింధురపురవసుంధరావరుండు గాంధర్వంబునం దనుం గరగ్రహణంబొనర్చిన విలాసంబు లాసించుచుఁ గారాకుచప్పుడైన నప్పు

దప్పడమి కేనిరాక గాశంకించి దిగ్గనలేచి దిక్కులవలోకించుచుం గానక కళవళించుచు
చుం జింతాపరిక్లాంతిం గనుమూసియు మూయమి నన్నరేంద్రచంద్రునిం గలంగల
యుం గాంచి బయలు గౌఁగిలించుచుఁ గలవరించుచుఁ బలవరించుచుం గుందుచుం బొ
రలుచుం దెరలుచు బవరుచుం గనరుచు నొగులుచుం బొగులుచుం గసరుచుం గొన
రుచు వేసరుచు నాసరుచు నసురుసురనుచు నునురనుచు నల్లంబొల్లంబోయి మూర్ఛి
ల్లిన నప్పల్లవాధరింగనుంగొని.

సీ. వసన నవనూయయును ద్రిమ్మందవనయుఁ జేరి, యల్లనల్లన శిశిరకృత్యములు సేయఁ
గ్రమముతోడుత వెడ వెడఁగనులు దెఱచి, సమధికామోద తాళవృంతములు సూచి.

మ. వినరంజాడకుఁడమ్మ పూవుసురటు ల్విశ్రాంతిమూలంబుగా
ననువుల్వాపుఁ దదంతరాంతరనితాంతామోద హేలాలతాం
తసమాక్రాంతకృతాంతరూపపవమాన ప్రేంఖణప్రక్రియా
వసరోపంచితచారుసౌరభరసవ్యాలోలగోలంబముల్.

ఉ. సూదులు దిప్పు చంద మగుచు న్వితవెట్టకయుండ నెచ్చెలు
ల్డాములు వెట్టరే చెవులలోపల సంతతపాంథలోక హృ
ద్దాములు మత్తరాజశుకభీషణభాషలు బాలపల్లవా
స్వాదకషాయకంఠవిలసత్కలకంఠకటుస్వనంబులన్.

గీ. తెల్లవారిన వెలవ నే దేవతలకు, వల్లభుఁడు నన్ను రక్షింపవచ్చుఁ గాన
ఛాపజాని చేత నీలోనఁ జావకుండ, నరయుఁ డనియున్న నెచ్చెలు లతిపఁజూచి.

మ. వనితా యాతనిఁ బోలలే ననెడు నీవంత న్మరుం డంతరిం
చునిజం బప్పుడు వేల్పు లప్పదవికి న్శోధించి పట్టాభిషే
చనముం జేయుదు రర్థి నిన్నిట రతిస్థానంబున న్నిల్పి రూ
ప్రుర దుష్యంతనృపాలుఁ డర్హుఁ డగుటం బుష్పాస్త్రపట్టంబునన్.

వ. అని సఖీజనం బుపలాలించు నయ్యవసరంబున.

ఉ. తోయజపుష్పబాంధవుఁడు తూరుపుఁగొండకు రాఁదలంచె భూ
నాయకుఁడు న్శకుంతల మనంబలరం జనుదెంచుఁ దుమ్మెద
క్రోయకుఁడీ శుకంబులు నెలుంగులు సేయకుఁడీ పికంబులుం
గూయకుఁడీ ప్రమాదమని కూకలు వేసిన భంగిఁ గొక్కరో
కోయని బిట్టు మ్రోసెఁ దొలుకోడి నికుంజకుటీరవాటికన్.

వ. తదనంతరంబు.

సీ. కుముదంబు లర్ధమర్ధము మొగంబు మొగిడ్చె నర్ధమర్ధంబు తోయజము విరిసె
స్యందనాంగం బింతనంతనుం జరియించె నింతనింతఁ జకోరమూక విరిసె
విధుకాంతశిల వెడవెడ నీరుగిరి తీసె వెడ సూర్యకాంతంబు వెచ్చనయ్యె
నిసియించుకించుక దెసలయంచుల నిల్చె నించుకించుక దివం బీరికెత్తెఁ
దొలఁగిపోయెడు కుముదబంధుద్యుతియును, దోఁచుచున్న సరోజబంధుద్యుతియును
శబళమై శ్వేతరక్తముల్ సంక్రమించె, సకలదిశలను బ్రత్యూషసమయమునను.

సీ. కావికోణంబు లాకాశసన్న్యాసి కంబరకపాలికునకు మర్లుజడలు
చిగురాకుబరికెలు గగనచూతమునకు వలఁతియూడలు వియద్వటమునకును
నటు లంతరిక్షకేసరికంధరమునకు జమలియీఁకలు నభశ్ఛాపకునకు
రాగిమీసంబు లభ్రకిరాతు మొగముకుఁ బగడంపులతలుడుపథపయోధి
కనెడు సందేహచింతనం బావహిల్ల, యావకద్రవరేఖల యంద మొంది
పట్టునూత్రవితానంబుఁ బరిభవించి, యాకసముఁ బ్రాఁకెఁ దూర్పున నరుణరుచులు.

సీ. ఒక్కింత వెన్నెలయార్చి తీసినభంగి నుదధిసునిశశుఁడై యొడిగిలియెఁ
గమలి మించెడలిన కంచుటద్దమువోలె నస్తాద్రికడఁ జంద్రుఁడస్తమిల్లె
జలము లూటలుగ్రమ్మ శశికాంతపాషాణనీలంబు లీటారి నీరుదివియ
భానుభృత్పాషాణఫలకమధ్యంబులఁ గోకయుగ్మము కంతుగోష్ఠి సెలప
నబ్జగంధంబు తేఁటుల నామతింపఁ, దికమకలు గొని నాలుగుదిక్కులకును
విచ్చివిచ్చి చకోరము ల్వెళ్ళఁబాఱ, నల్లనల్లన తూర్పునఁ దెల్లవాఱె.

క. అంతటఁ బ్రాతస్సంధ్యా, సంతర్పణఫలముఁ గాంచి సంయములకు ది
గ్దంతి గొని యెత్తివైచెనొ, యింతటఁ బడ నసఁగఁ బ్రాచి నినుఁ డుదయించెన్.

ఉ. అంకిలిలేక చందిరకులాగ్రణి నేఁడు శకుంతలామన
శ్శంకరుఁ డయ్యెడుం గలుగు శాత్రవ మాతనితోడ నంచు మీ
నాంకున కంగరక్షకయి యామిని తోఁడొనరించినట్టి యా
మంకెనపూవు కేడెమన మందలయొప్పె మరీచిమాలికిన్.

వ. ఇట్లు సూర్యోదయం బగుటయు దుష్యంతమహీకాంతుండు సంధ్యావందనం బొన
ర్చి స్యందనారూఢుండై విడిదల వెడలి యవక్రపరాక్రమ మహీసురసమూహపఠ్య
మానవేదవాదంబుల నవిచ్ఛిన్నహూయమాన మహాగ్నిహోత్ర స్వాహాశబ్దంబుల ముఖ
రితంబగు మఖవాటంబుఁ జేరవచ్చి సైకటికంబున రథావతరణంబు చేసి యర్చిష్మ
గరుల తేజు లగు మునీంద్రులకుం గృతనమస్కారుండై.

క. ఎన్నఁటికిఁ జిక్కకెదురిచ, టన్నరభోజనుల కయ్యె నపగతభయులై
జన్నముఁ గావింపుఁ డవి, చ్ఛిన్నముగాఁ జాలనంతసిల్లినమతులన్.
గీ. అంతవింతను నేనును నరసికొనుచు, సంచరించెద ననిన నాసంయమీంద్రు
లనుమతించిన వీడ్కొని యాశకుంత, లావిహారవనాంతస్థలమ్ముఁ జొచ్చి.
మ. కలకంఠధ్వనుల న్మదాలికులఝుంకారంబులం గీరభా
షల మందానిలు రాకల న్సరిమళశ్లాఘ్యంబులై యొప్పు పు
ష్పలతాకుంజగృహంబుల న్విరహతాపం బుద్భవంబై శకుం
తల మున్నున్న ప్రసూనతల్పమునకుం దాఁజేరి చింతించుచున్.
సీ. చెలువశాఖ్యముల విచ్చిన కల్వపూబంతు లందంద కన్నులనద్దుకొనుచు
వనితపూవులవాఁడి వత్తైనపయోజముకుళంబు లొత్తిలి మూరుకొనుచు
మవిదమైసెక దాఁకి యులిసించినలతావలిహారములు మేన వైచికొనుచు
కమలకెందంబు వేఁడిమి మాఁడి మసియైన పుప్పొడి మెయినిండఁ బూసికొనుచుఁ
బోలఁతి సంతాపభరమునఁ బొరలువెట్ట, నెండియొగురుళ్ళుపోయిన యిగురుఁబాన్పు
మీఁదఁ బొరలుచు విరహాగ్ని నీఁదుకొనుచుఁ, జిత్తజోన్మాదవృత్తి నాత్మీతివయుండు.
క. ఆచంద్రవదన రాకలు, చూచుచు నిట్టూర్పుపుచ్చుచుం బానుపుపై
లేచుచుఁ జపలించుచు మఱి, యీచందంబునఁ జరింప నింతటిలోనన్.
ఉ. ఫ్రాని కరంబులం బొదివి బోఁటులు తోడ్కొని తేఱ మన్మథ
గ్లానివహించి చాలఁ గనుగందిన శకుంతలప్రాణనాయక
ధ్యానముతోడఁ గన్నులనె ప్రాణము నిల్పి శరీరమాత్రయై
తా నట కేగుదెంచె పడదాఁకిన చెంబొవకాఁడకైవడిన్.
ఉ. వచ్చి లతాగృహంబుకలవాకిలి బోఁటులు చెప్పి చూపఁగ
న్విచ్చి మనంబులో వెఱపునెయ్యముఁ దియ్యము నావరింతయు
న్మచ్చికయుం గుతూహలము మక్కువయుం దడఁబాటు నొందఁగా
నచ్చపలాక్షి చూచె లలితావనచంద్రుని మానవేంద్రునిన్.
క. భూతలనాయకుఁడును నా, శాతోదరిఁ జూచె సంతసము సంభ్రమము
న్బ్రీతియుఁ దగులును వలపును, గౌతుకమును మానసమునఁ గత్తరకలయన్.
వ. అయ్యవసరంబునఁ గన్యావరుల యన్యోన్యప్రీతియుం బరస్పరవిస్ఫురద్రోమాంచనం
చయంబును నితరేతరకాతరతా దర్శనంబును మిథశ్శథధీరతాభావంబును భావించి
[illegible] యనసూయాప్రియంవదలు శకుంతలాదుష్యంతుల నేకాననంబున నునిచి యె

ద్దియేనియు నొక్కప్రయోజనవ్యాజంబున నేకాంతం బిచ్చి యెడగలుగఁ జని రంత భూకాంతుండును బ్రియాముఖంబున దృష్టినిలిపి కపోలంబుల నఖంబులు నటింపం జేయుచు.

సీ. రతికిఁ జేరియును జేరమిఁ బాసిపోవఁగా విధియొనర్చిన యాదివైర మొకటి
కదనంబులో గెల్పు కలదో లేదోయను సంశయోద్భవమైన జాలియొకటి
మోము చూపినదాఁక క్షేమమెవ్వారలచేతను వినరాని భీతియొకటి
యనుచితం బనిరాత్రి చనుదేకనిల్చిన నామీఁదికోపసంతాపమొకటి
నడుమ జాజరకాఁడు మన్మథుఁడు వచ్చి, రాత్రి మల్లడిగాఁ జేయం రాయిడొకటి
యెంతనొప్పించెనోకదా యింతిననుచుఁ, గరయుగంబున బిగియారఁ గౌఁగిలించి.

మ. కొనగోంటను దేర్చి నెన్నొసటఁ జిక్కుల్గొన్న నీలాలక
ల్పొనగం దీర్చి ప్రియం బొనర్చి నరవిం బూనజ్జకుం దార్చి ము
న్గుసుమాస్త్రాహతిసంభవం బయిన యాకుం దార్చి పొంజార నిం
పెనఁగం గౌఁగిటఁజేర్చి తేల్చె రమణిన్ హేలాసుఖాంభోనిధిన్.

వ. అయ్యవసరంబున.

సీ. శ్రవణసౌఖ్యంబుగా సాధుస్వనంబున మ్రోలనాలాపించు మొకరి తేఁటి
మనసురింగులువార మణితక్వణంబునఁ జెంత నల్లన విలాసించె శారి
యొలదొఱ్ఱపలుకులఁ గులికి కుల్కి నటించెఁ గలికియై తేనెలు చిలుకఁ జిలుక
యింపుపొంపిరివోవ నింతనంతనునిల్చి పంచమశ్రుతిఁ బిసాళించెఁ బికము
నమ్మదమ్ముగ సురతశ్రమమ్ము దీరు, నంతమాత్రించె పొలసె మందానిలుండు
తాఁకఁ బరిమళ మొకపాటి సోఁక నేసె, వలపుఁదూపుల మరుఁడు భూవరునినతిని.

సీ. అన్యోన్యసంప్రీతినలపరించుచునుండ వలరాజు కూఱట గలుగనయ్యె
రమణీయనూతనరతిరహస్యములకుఁ గామశాస్త్రంబులు కడమలయ్యె
నుద్వేల మగుచుఁ బెల్లుబ్బెడు రాగవార్ధులు లేశమైనను దోఁకవయ్యె
నితరేతరప్రీతి నెడలింపఁ దలఁచిన ధృతికిరాఁ డెఱపి సిద్ధింపదయ్యె
మహతులును దత్తరింతలు మక్కువలును, బొక్కులును గౌతుకములును సోలములును
బ్రియములును గాముకతలుఁ దబ్బిబ్బులుగను, సతియుబతియురతిక్రీడఁ సలుపునపుడు.

శా. పాలిండ్లన్నవనీలికాకలికలన్ బ్రాలంబముల్జేసి కం
కేళీపట్టలరత్నహారములతోఁ గీలించి కర్ణంబులం

డాళ్లొప్పారఁగఁ గర్ణికారములఁ దాటంకంబు లర్పించుఁ దా
నాళీకాక్షికి నవ్విధంబు నవపుష్పాలంక్రియాలోలతన్.

క. రేయి చకోరస్థితిఁ గవ, వాయక చక్రవల భంగి బగలు మిథునమై
పాయక రేయును బవలును, నాయవనీపతి సుఖించె నతివయుఁ దానున్.

క. పొలయలుకలు ప్రియమైనను, వలయుం బాయనని రోయరువక భీతుండై
నలవోకైన శకుంతలఁ, గలయింపఁగ వెఱచుఁ దాను గలఁగఁగ వెఱచున్.

వ. ఇవ్విధంబున నవ్వధూరత్నంబుతోడ క్రీడలం దగిలి మునిసమాజసేవావ్యాజంబున నా రాజరత్నరాజు నిలిచి సారథిని రథంబుఁ గొనిపోవ నియమించి హోమశాలఁ బాసి యాగశాలకుం బోవుచు నొక్కొక్క వేళ మందపవన పరిస్పందనంబునం గందువం గని మందలయి యందంద వచ్చు నిందిందిరంబుల క్రిందునం జిందిన మకరందంబునం బొందలరు నలరుగురివిందపందిరుల క్రింద నొక్కొక్కవేళఁ బల్లవంబుల నందులం దెల్లనం దెల్లంగొనిన విరులమొల్లంబుల నుల్లంబు నలవరించు పల్లరులం దావివెల్లులు వెదచల్లు నుత్ఫుల్లమల్లికా వల్లికామతల్లికా గృహంబున నొక్కవేళఁ దావుల క్రొవ్వులగు తమ్మిబావులకడలం దూవరుల నీవలిం జెంగలించు తరుల తావుల త్రేవలగు క్రొమ్మావుల ప్రేవలను నొక్కొక్కవేళ నప్పటప్పటికి నుప్పతిలం జిప్పిలు పుష్పరసంబు చప్పరించుచు నుప్పరంబునం గొప్పరంబు లెగయ దెప్పరంబు దప్పె గంతులుం గొను పుష్పపదంబున పదంబులం బడి దొప్పదొరుగు పుప్పొడిం గదిసి రొమ్పెడి విప్పుంగల సరోవరంపు టిసుకతిప్పలను వేల్పుటుత్ఫుల్లగంధియుం దానును గంధర్వదర్పం బనల్పంబుగా వర్తింప సప్తరాత్రింబు లరిగె నతిరాత్రిసప్తతంతువ్రం బరిపూర్ణంబయ్యె నంత హస్తినాపురంబున.

సీ. శాలికాముఖనామరాక్షసపతికిని, దమపతికి యుద్ధమైన విధంబుఁ గింవ
దంతి గా విని యంచితోత్సాహమునను, దంతిరథవాజిభటసముత్కరము గొరలి.

రగడ. లలితహృదయము తివిరి లంఘించు నరదములుఁ
కులగిరుల నైన డీకొను మదద్విరదములుఁ
పరలి యురువడి గాలిఁ దెగఁబాఱు వాజులును
సురరాజు సరివచ్చు చుట్టంపు రాజులును
దివిజగురుతోడ నుద్దికివచ్చు నమాత్యులును
వదలి సేవించి తాతలనాఁటి భృత్యులును
జాఱు గలుగక నిల్చు సంధిసౌజన్యులును,

వేఱొకింతయు లేనివిశ్వాసమాన్యులును
సమరసముదుఃఖు లగు సత్కృపాపాత్రులును
జెమట నెత్తురుగాఁగ సేవించు మిత్రులును
వే పేసు తునుకలుగ వేయగల సాదులును
నూటిదప్పక యేయుం జొక్కంపు జోదులును
కోరి గిరవులు వెట్టి కొలుచు జగతీపతులుఁ
బోరులకు ముఖరులై పొలుచు సేనాపతులుఁ
దొలుపాటి కయ్యమునఁ దొడరు నాసీరులును
బలిమిమై జమునైనఁ బఱచు భటవీరులును
గలహవిక్రమకళాకలితులగు పాయకులు
నలఘు బలసంపన్ను లగు లెంకనాయకులు
నసిచర్మసంగరసహాయు లగు పారకులు
నసమశాత్రవజయ సమర్థులగు దారకులు
గొండ లగ్గల సరకుగొనని పేరాయులును
దండిపనదుర్గభేదకు లయిన కోయలను
మఱియు గుణముఖ్యు లగు మల్లరుల యొంటరులు
నెఱబిరుదు శూరులును నెన కెనయు గెంటరులు
వీరాదిగా గల్గుఁ బీరపరివారంబు
చారురుచి నొప్పారు సమరశృంగారంబు
నల్లబల్లెడలతో నడగారడవి భంగి
బల్లిగట్లలగడల ప్రభల మిగ్రంగఁగ నింగి
పులికి సింగంబునకుఁ బుట్టు వొందిన కరణి
బలుపు తెంపును గల్గు భటుల బింకఁపు సరణి
మొనసి గుబ్బల కేడెముల ఘంటికలు మ్రోయ
మొనలముందట సబళముల సాదనలు సేయ
నరిగె బిల్లల తాఁకు సశనిఘోషము దొరయ
దివురులో నడిదము ల్ద్రిప్పి యొండొరు మొరయఁ
గోలతో విల్లు దెగఁగొని తిత్తు పేరెములఁ
గాలుకోలఁదియుఁ బఱమ కదనపరికారములఁ

బోడ వెపరవైన నప్పుడవచ్చు కుంతములఁ
దడయ కౌరపుగఁ బట్టి తగనిచ్చుపంతములు
వెలయు బొమిడికములును వెనుకపమ్మల జోళ్లు
వలమికొన నొకఁడు పదురై తోఁచు పడవాళ్లు
మొనలు చక్కఁగఁ దీర్చి ముఖరులై నడపింప
ఘనవాద్యనాదముగ ఘనఘంటపూరింప
మెండుకొని కడిమి భూమీజనంబుల చూడ్కి
నిండి సేనానమితి నేల యీనినమాడ్కి
నహితులకు గుండె లల్లాడంగ నంతంత
మహితసైన్యము నిల్చె మాలినీనదిపొంత.

వ. అట్టియెడ నమాత్యసేనానాయకులు భూనాయకుం డున్న యాగశాలకుం బోయి మునులకు నమస్కారంబులు చేసి సముచితప్రకారంబున జనవరు నమ్ముఖంబై నిలుచుటయు.

క. మునివరులు రాజవదనము, గనుఁగొని సైన్యంబు లెల్లఁ గదనవిధంబు
న్వినివచ్చినారు తోఁపఁగ, నెనయఁగ నీసత్త్వజవము లెఱుఁగకసుమ్మీ.

గీ. అనిన భూపతి వారితో ననఘమతులు, ధరణిసత్కీర్తి నాకు నీఁదలఁచి యుష్మ
దీయశక్తి నాయందు వర్తింపఁజేసి, గెలుచుటలు గాక నరులు దైత్యులకు నెదురె.

క. మీకరుణ పెంపు నాకు న, మీకజయము గలుగు టెల్ల మీకొకలక్ష్యం
బేకోణపకీటంబులు, మీకినుకం బడిన నస్తమించు జగంబుల్.

సీ. ప్రసవసాయకవైరి నొసలఁ గన్జూపిన నతికాలఁ గన్జూపినట్టి మహిమ
యవతార మిషమున నవనిపై జనియింప హరిమీఁదఁ గినిసినయట్టి శక్తి
ధాతకు గుడిపూజ ధరణి లేకుండంగ శాసించినట్టి యాజ్ఞాబలంబుఁ
జుడాంశు రథముతో జగతిపైఁ ద్రెళ్లంగఁ గన్నెఱ్ఱ చేసిన గర్వరేఖ
గల మహామహులకు మీకు గణనసేయఁ, గ్రవ్యభుక్కులనంగఁ బుల్గాసిపురువు
లేను ధన్యుండ మాన్యుండ నిట్టి కీర్తి, క్షితిని నెగడించి గారవించితిరి గాన.

వ. అని యత్యంత వినయవచనరుచులం బ్రీతులం జేసినమునిముఖ్యు లానృపముఖ్యుని ద
యాసుధామయంబు లగువిలోచనబులం గనుంగొని.

సీ. నీవు వచ్చినప్పుగయావిహారం బిది సమయాగరక్షోమృగములకయ్యె
నన్వయాగతమైన యదిమీకు ననువాసరంబు నంచితధర్మరక్షణంబు

కామసంహరుఁడైన కాశ్యపమౌనిసత్తమున కాశీరమంత్రింబవైతి
వరయఁ బరోపకారార్థ మిదం శరీరం బను వినుతవాక్యంబు నిజము
దయయు దాక్షిణ్యమును మహాదానములుగఁ, గనకగర్భుండు నీపుణ్యతనువొనర్చె
నీవ నినుఁ బోలుదువుగాని నిన్నుఁ బోల, జగతి నన్యులు లేరు దుష్యంతభూప.

సీ. ఆకాశకరులలో నైరావతము వోలెఁ గ్రహములలోఁ దిగ్మకరుఁడు వోలెఁ
తోయాకరములలో దుగ్ధసింధువు వోలెఁ దరులలోఁ గల్పపాదపము వోలె
విహగవర్గములలో వినతాసుతుఁడు వోలె గిరులలో మేరుభూధరము వోలె
విబుధవర్గములలో వృద్ధశ్రవుఁడు వోలె ఫణులలో శేషతల్పంబు వోలెఁ
తారకావళిలో భవద్వంశకర్త, చంద్రుఁడును వోలె నధికప్రశస్తిఁ గాంచి
వంశకరునందనుని జక్రవర్తిఁ గాంచి, భువనవర్తిని యగు కీర్తిఁ బొందుమధిప.

గీ. యాగసంరక్షణమునకై యడ్డు పెట్టి, యునిపితిమి నిన్ను నిన్నాళ్లు మనుజనాథ
వెంటవచ్చుట గాని యీవిధ మెఱుఁగరు, దనుజయుద్ధంబుఁ గని జను ల్దలఁకి నారు.

క. ఇచ్చట యాగక్రియయును, సచ్చరితుఁడ నీవు గలుగఁ జాగిఫలించెన్
వచ్చి తడవయ్యెఁ బురికి, న్విచ్చేయుదుగాక జనులనేత్రము లలరన్.

వ. అని యాశీర్వదించి మంత్రపూతంబులైన హరిద్రాక్షతంబులు శిరంబునందునుపఁ బ్ర
ణామపూర్వకంబుగా వీడ్కొని వెడలి కాశ్యపమహామౌనియుటజంబునకుం బోవల
యుం మీరిచ్చట నుండునది యని యమాత్యసైన్యపతుల నొక్కెడ నునిచి శకుంత
సమక్షంబునకువచ్చి.

సీ. చెప్పంగఁ జూచుఁ జూచి ముఖాంబుజము వెనఁ దప్పక చూచును జెప్పనోడుఁ
బోకనిల్చునుపాయములు మతించు మతించి నేర్పుదేలేక నిట్టూర్పువుచ్చు
నుండరామిని జెప్పనూహించు నూహించి పురమున కనియర్థమునన నిల్చు
ననసూయఁ జూచుఁ బ్రియంవదఁ జూచునామేనకాత్మజఁ జూచు మీఁదుఁ జూచుఁ
దరుణి వెన మోహలత యీడ్వఁబురము వెనకుఁ
గార్యలత యీడ్వ రెండువంకలకుఁ జనుచు
భావ్య మిది యని కార్య మేర్పఱుపలేక
నుల్లము య్యాలలూఁగె భూవల్లభునకు.

క. ఈలీల మనసు డోలాం, దోళనమై చెప్ప నాల్కతుదఁ గదలింపం
గాలేక తలిరుటాకున, వాలికనఖమున లిఖించి వనితకుఁ జూపెన్.

ఉ. ఆలిపిఁ జూచి నెచ్చెలుల యగ్రమునం బడవైచి మూర్ఛతో

వ్రాలెను దంతి త్రెంచిధరవైచిన యయ్యలదీవక్రవడిన్
హాలలనామణీయుని ప్రియంవదదా ననసూయ......

... ...

వ. ... ... యప్రియవచనం దెలిపి రాజుం గన్నెరించి శకుంతల నల్లనల్లన తేర్చి
యయ్యిందువదన వదనంబుఁ గెంగేల నెత్తి సుధామధురవచనంబుల నిట్లనియె.

మ. పులకింబోయెద నన్నమాత్రమున నంభోజాస్య యిట్లేదురే
ధరణీనాథులు భూమిపాలనముచేత ల్మాని క్రీడారతి
న్నరవింటం గొనియున్నఁ బూజ్యయగురాజ్య శ్రీకొనల్పాగునే
యరయంగా మెడఁబెట్టుకొయ్యఁదియగన్ హారంబులే భామినుల్.

గీ. పోవుటెన్నఁడు నినుఁగొనిపోవుటెన్నఁ, డంతవట్టును నిజముగా నరసికొనుము
రమ్మనినఁ బోవుటెన్నఁడు రాజమన్న, వచ్చుదినములు గణనకుఁ దెచ్చుకొనుము.

వ. అని రాజుం జూచి.

చ. నగరము లుజ్జగించి విపినంబుల రాజులు రాజనీతియుం
దగవునుగాదు పోవుటలు ధర్మము నాపనియట్ల యుండనీ
తగులము పెంపు నయ్యనకుఁ దాల్మియు నెయ్యము నీవెఱుంగు దీ
మగువకు మన్కి యెయ్యది క్రమంబుఁ గ్రమజ్ఞుఁడ వానతీకృపన్.

సీ. అనిన భూపాలుఁ డిట్లను సఖీమణియును ననుఁ బాసి నిమిషమైనను భరింప
నోపదు నేను నయ్యువిదఁ బాసి ముహూర్తమును నిల్వనోప మీముగ్ధయెఱుఁగు
గాంధర్వవిధిఁ గరగ్రహమాటయు సమస్తమును ముని విజ్ఞానమునను దెలియుం
ఘనుఁడు కాన్కఁ బెడంపఁగాఁ గొనిపోవుట తగుగాని కాకున్నఁ దప్పవచ్చు
నేను బోయిన కొన్నాళ్లకీలతాంగి, వెనకఁ బుత్తెంచి మీరెల్ల ననుపరాగ
వైభవంబునఁ గొనిపోవవలయుఁగాని, తెలివయేనుంగు నెక్కుల దిడ్డిదూఱి.

వ. కావునం బుట్టినింటినుండి కన్నియ లత్తవారింటికి వచ్చుచందంబున మునీంద్రుం డ
నుపవైభవంబునం గొనిపోయెదంగాన నందాఁక నొక్కక్షణంబు లేకుండిన నాజ్ఞా
చక్రంబు దొరగల్గువడు నిదిశీలముగానట్టి ముద్రాంగులీయకంబు మీవిద్రుమాధరి
ధరించుంగాకయని తనవ్రేలియుంగరంబు నొసంగి కురంగనయన యంగుళిం బెట్టి యొ
ట్టికేలకు ననుమతివడసి యనసూయాప్రియంవదలఁ బ్రియంబుచేసి యనిపించుకొని.

గీ. చిత్తమచ్చట మునికన్యచేతికిచ్చి, దేహమాత్రంబు రాజ్యప్రతిష్ఠకొఱకు
వాక్రమస్థలి వాసిసైన్యాన్వితముగ, నమృతకరవంశకరుఁ డేగె హాస్తిపురికి.

శా. హేమాద్రిప్రతిదానశౌండధిషణా హేలాసురజ్యేష్ఠ ది
క్సీమాలంఘనకేళిజాంఘికగుణా శ్రీలోలపద్మాలయా
రామామందిర నాగయప్రభుకుమారా శీతశైలాబ్ధివే
లామధ్యక్షితిపాలమంత్రిమకుటాలంకారహీరాంకురా.

క. కంబుజలజాతజలధర, శంబ ధనుఃకలశచక్రచాపాంకితహ
స్తాంబుజయుగ సల్లలితా, జంబూద్వీపావనీపసచివోత్తంసా.

స్రగ్విణి. భామినీ మన్మథా భాగ్యసంపన్నిధీ, యామినీనాథరేఖావతంసాంఘ్రిపూ
జామలస్వాంత విద్యానిశాంతా సదా, స్వామికార్యప్రియాచార నీతిక్రియా.

గద్య. ఇది శ్రీభారతీతీర్థగురుచరణకరుణాలబ్ధసారస్వతపవిత్ర గాదయామాత్యపుత్ర
యారాధితామరవీరభద్ర పిల్లలమఱ్ఱి పినవీరభద్ర ప్రణీతంబైన
శృంగారశాకుంతలం బను శకుంతలాపరిణయంబునం
దృతీయాశ్వాసము.



శ్రీరస్తు.

శకుంతలాపరిణయము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీహస్తముకురలీలా, మోహనముఖపంకరుహ సముల్లసిత సుప
ర్వ్యాహారమధురమృదుళ, వ్యాహారఫణీంద్ర వెన్నయప్రభువంద్యా.

గీ. ఇవ్విధంబున దుష్యంతు డిభపురమున, కరిగియుండఁ దదీయ వృత్తాంత మెల్ల
జ్ఞానదృష్టి విలోకించి సంతసిల్లి, కణ్వముని వల్లభుండు శంకను గుఱించి.

సీ. పాలితాఖిలహరిత్పాలకాదిసుపర్వమండలుం డురగేంద్రకుండలుండు
సురదైత్యమకుటభాసురరత్నఘటితసింహాసనుండు మనోజశాసనుండు
కలికాలకల్మషకల్మషభవబంధమోచనుండు కృపానులోచనుండు
కఠినహుంకారష్ఠూంకరనిర్గతప్రాణసమవర్తి దేవతాచక్రవర్తి
యంబికాభర్త యఖిలలోకైకకర్త, శంకరుఁడు భక్తలోకవశంకరుండు
అచిరకాలంబునంద ప్రత్యక్షమయ్యె, నస్మదీయ మనోరథంబుఁ గాయిచ్చె.

సీ. గిరిజావిభుండు ముంగిటి పెన్నిధానంబు కృత్తివాసుండు తంగేటిజున్ను
గోరాజగమనుండు గుజ్జుమామిడిపండు కుసుమాస్త్రహరుఁడు ముంగొంగుపసిఁడి
శీతాంశుధరుఁడు చేతిమాణిక్యంబు కద్రూజకటకుండు గాదెకొలుచు
కరటిదానవవైరి పెరటి కల్పద్రుమం బసమనేత్రుఁడు సిద్ధరసము చెలమ
విషగళుఁడు గాఁడఁగట్టిన వేల్పుటావు, హాటకాచలధన్వి సిద్ధాంజనంబు
పురహరుఁడు పెట్టెలోనున్న పరసువేది, ప్రమథభర్త చింతామణి భక్తులకును.

గీ. అహహ యభ్యాసవేళ బాల్యంబునందు, వ్రాసి చదివిన యాయక్షరముల చేత
వశ్యునిగఁ జేయవచ్చు భావజవిరోధి, నేల యెఱుఁగరో యీమర్మ మితరజనులు.

క. త్రిణయనుని గూర్పవచ్చును, ప్రణవంబునఁ గూర్చినట్టి పంచాక్షరిచే
నణిమాది గుణస్థితిఁ దృణ, కణములుగా నొనఁగు మంత్రిగతియెట్టిదయో.

శా. ఆజ్ఞాసిద్ధికరంబు ముక్తిదము చిత్తానందసంధాయి శై
వజ్ఞానాంకురసిద్ధబీజము ప్రభావప్రౌఢసంవిత్కళా
జిజ్ఞాసావిభవప్రదాయకము లక్ష్మీకారణం బూర్జిత
ప్రజ్ఞామూలము భక్తలోకమునకుం బంచాక్షరం బిమ్మహిన్.

గీ. అనుచుఁ బంచాక్షరంబు నొయ్యనజపించు, కొనుచు నుడురాజశేఖరు గుడికిఁ జేరి
యష్టమూర్తికి భక్తిసాష్టాంగ మెరఁగి, కేలుగెందమ్ములౌఁదలఁగీలుకొలిపి.

మ. హర సర్వేశ్వర శర్వ శూలధర నీహారాద్రికన్యామనో
హర మృత్యుంజయ కృత్తివాస యురగేంద్రాకల్ప కందర్పసం
హర కాకోలకళంకకంఠ భవ కల్యాణాగకోదండ యీ
హరయుంబార ఘటించు పోయెద మదీయస్థానముం జేరఁగన్.

గీ. ఎఱిఁగి నిన్ను నుతించు వాగీశ్వరాదు, లైనదేవతలకు నైనవలవిగాదు
ఎఱుఁగకునికియు వారును నేనునొక్క, సరియ కావున నభవ నీ కరుణ యురవు.

వ. అనిమఱియు సద్దేవునకు నమస్కరించి యాశ్రమంబునకువచ్చి శకుంతల యిచ్చిన యర్ఘ్యపాద్యంబులంగీకరించి తద్వదనంబునం జూడ్కినిలిపి.

సీ. స్వాగతంబే నీకు సకియలకు ననసూయా ప్రియంవదలకనామయంబె
వత్సనీమతిధర్మవర్తినియైయున్నె యతిథిసపర్యాసమాభిరతిని
స్నానార్థనియమిత జలజాకరంబున బాలిక జలము లేపాటిగలవు
గ్రీష్మకాలం బిది యాతాష్మలవడదాఁకి పసిమి దప్పవుగదా పాదపములు
రమణిసుఖమున్నదా మదాశ్రమమృగంబు, చెలులు వర్తింతురా నిన్నుఁగలసి మెలసి
వత్సలతఁజేసి గడుగారవమునఁ బెనుచు, నీవనజ్యోత్స్న యున్నదే నీలవేణి.

వ. అని యంతరాంతరంబుల యోగక్షేమంబు లడిగి కాలత్రయజ్ఞానశీలుండు సకలంబు
ను నెఱింగియు నెఱుంగనివాఁడ పోలె నమ్ముఱుంగుఁబోఁడి తెఱంగు తన్ముఖంబు
న విన నున్ముఖుండై యి ట్లనియె.

ఉ. ఎన్నఁడు లేని క్రొత్తసిరినీనెడు నీవదనాంబుజంబుపై
నెన్నను నూత్నరేఖ విలసిల్లెడు భావము లెన్నియెన్నియు
న్నన్నిటి భంగిఁ గాక కడు మోహనలీలలఁ గ్రాలుచున్నవి
యున్న నిజంబు దాఁచుకొని యుండిన నాపయి నాన పెట్టెదన్.

సీ. అనిన గజగజ వడఁకుచు నశ్రువారి, కన్నుఁగవ రాల గద్గదకంఠయగుచుఁ
గొంతయును మాటువెట్టక కోమలాంగి, మునికిఁ విన్నప మొనరించె మునికి మునికి.

చ. విని యొలనవ్వుతోడ నరవిందనిభానన నిన్ను నింతగాఁ
బెంచిన నన్నుకింత వినిపింపక చేసితి నీకు నర్హకాం
తుని ఘటియింపఁ జేయుటకు ధూర్జటిఁ గొల్వఁగ సోమతీర్థమేఁ
జనినయెడ న్మనఃప్రియుఁడు చయ్యనఁ గల్గిన సంభ్రమంబునన్.

గీ. వనిత యనసూయయును బ్రియంవదయు నీకు, వరుని ఘటియించి పెట్టినవారు నీవు
వారు సుఖియుండుఁ డెక్కడో వాఁడనయున, యేను దీర్ఘంబు లేగద నెచటికైన.

వ. ఇంక మాభారంబు వాసె రాజపత్నివైతివి రాజ్యానుభవసుఖంబుల మమ్మును మ
ఱవక నీవరునికిం జెప్పి యాశ్రమం బప్పటప్పటికి యోగక్షేమంబు లరయించుకొ
నుచుండుమమ్మ యమ్మయని యక్కొమ్మ శిరంబు శిరంబునం జేర్చుకొని యందంద
ఘనానందజలంబుల జలకం బార్చి భయంబుఁ దేర్చి యిష్టసల్లాపంబులు సేయుచున్న
సమయంబున.

మ. దళితక్రోధులకించనుల్ సములు మేధావుల్ సదాబ్రహ్మచా
రులు నీరాగులు నిత్యనిర్మలులు నిగ్రాహుల్ నిరీహుల్ నిరా
కులచిత్తుల్ నిగమాంతవేత్తలు విరక్తుల్ భక్తిసంప్రేమము
ల్వెలయన్వచ్చిరి కణ్వమౌనికడకున్ వృద్ధానుపూర్వంబుగన్.

క. వచ్చిన మునీంద్రులను గౌరవంబు చేసి, పెద్దపిన్నంతరువుల సంప్రీతి నునిచి
కుశలములు వెఱువేఱఁ జేకొనుచు వసుగ, సరవిఁ జెప్పుచువారు ప్రసంగగతిని.

క. అతిరాత్రము సేయుటయుం, గ్రతువిఘ్నకరుండు కాళికాముఖరక్షః
పతి వచ్చుటయును నిభపుర, పతిచేఁ జచ్చుటయు విని తపస్వులతోడన్.

క. సోమకులశేఖరుండా, భూమీశుఁడు వేడ్కయాగముం గాచి జయ
శ్రీమహిమఁ బెంపుగనియె, సోమకళాధరుఁడు నాకు సుముఖతనొందన్.

ఉ. పూర్వనృపాలకోత్తములఁ బోలెడు హస్తిపురీవరుండు దా
నుర్వనురాగసంపద శకుంతలయం దొనరన్ ఘటించి గాం
ధర్వవిధి న్వివాహమయి ధన్యత నొంది మదీయయుష్మదా
శీర్వచనాభివృద్ధి ఫలసిద్ధిఁ బ్రసిద్ధిగ నేగినాఁ డొగిన్.

క. విశ్వామిత్రతనూజకు, విశ్వోన్నతుఁ డైనపౌత్రవిభుఁడు ఘటిల్లె
న్సార్వతుఁడు సోమతీర్థమ, హేర్వరుఁడిట నాప్రియాన మీఁ దెటింగెన్.

గీ. కౌలకంఠసమానుఁడు గాధిసూనుఁ, డతని తనయకుఁదగినచోటయ్యెవరుని
యన్వయము సుద్ది దెలిసిన యదియ యైన, వినుఁడు మునువిన్నవారును విననివారు.

సీ. జననసంస్థాన మెవ్వనికి మందాకినీనాథుఁ డాలవసింధునాయకుండు
నిజసహోదరు లెవ్వనికి దివ్యమణికల్పక శ్రీమరుద్ధేనుకౌస్తుభములు
కారణం బెవ్వనికళలసంపన్నత యోషధివైభవాభ్యున్నతికినిఁ
దానకం బెవ్వని కానతామరపాదపం బైన యభవుకపర్దసీమ
మనుమ డెవ్వండు తన్నిచ్చి యనలభానుఁ, రాదిదేవనికాయంబు నరిగి తోడ
నతఁడు మృత్యుంజయునకుఁ బర్యాయతనువు, తారకశ్రీకరుండు సుధాకరుండు.

గీ. కాంతిగుణముల రూపరేఖావిభూతిఁ, దెలియఁ బ్రతిబింబమునుబోలె దీపమునను
దీపమునుబోలె నుదయమందిన బుధుండు, దాంచెఘనశక్తి నాల్గవగ్రహపదంబు.

క. ఆసౌమ్యునకును భూసుర, భాసురహస్తములు గాదెబండరువులుగాఁ
జేసినపురూరవుఁడు ది, గ్వ్యాసితసితకీర్తి చక్రవర్తి జనించెన్.

ఉ. తామరసప్రియుండుఁ గుముదప్రియుఁడుం గులవృద్ధు లైనమా
తామహుఁడు న్పితామహుఁడుఁ దథ్యమ దెవ్వని కట్టిరాజసు
త్రాముఁ బురూరవుందగు నిరంతరముం గణుతించి పేర్కొనం
గామగవీసుపర్వమణికల్పకసోదరహస్తపల్లవున్.

క. ఆచక్రవర్తి నిలిపెను, తన్నాకచక్రమునందు దిగ్విజయశాసనము
ల్ప్రాచి నవాచిఁ బ్రతీచి న్, దీచినివసంగడుం బ్రతిద్వీపమునన్.

వ. ఆపురూరవశ్చక్రవర్తికిం గీర్తనీయచరిత్రుం డాయువను రాజన్యుండు నిరభినందితసౌజ
న్యుండు జనియించె నమ్మహారాజునకు నసపృక్షదక్షిణభుజాస్తంభసంభావితవసుంధ్రాసహా
హీపుండు నహుషుం డుదయించి సముంచితక్రమంబున.

క. కీలించె నఖిలవిద్యలుఁ, జాలించెఁ బ్రధానిజనుల శాసనమునకుం
బాలించె బుధులతేములు, కీలించె విశీర్ణ చేతఁ గీర్తులఁ దిశలన్.

మ. అతిధన్యుం డగు నానృపాలమణి సమ్యగ్దక్షిణాలాలిత
క్రతువుల్నూరొనరించి పుణ్యవిభవాకల్పం బనల్పంబుగా
స్తుతచింతామణి నిల్పి వేడ్కసుమనస్తోమంబు సేవింపఁగా
శతమన్యుం డయి యేలె వజ్రతరభాస్వద్దుర్గము న్స్వర్గమున్.

క. ఆనహుషునకు యయాతి య, శోనిధి జననంబు నొంది శుక్రుని కలిమిం
దానల్లుం డై తత్సం, తానంబునఁ బూరుఁ బుణ్యతమునిం గాంచెన్.

వ. అప్పూరుండు జనుస్సాత్మజుం డయ్యును దండ్రికి శాపవశంబున సంప్రాప్తంబైన జరాభారంబుఁ దాభరించి జనకప్రసాదంబున సకలమహీమండలంబునకుం గర్తయయ్యె నమ్మహాభాగునకు జనమేజయుండు నభవించి యశ్వమేధత్రయంబుఁ జేసి జగత్రయవిఖ్యాతిం గాంచె నాపుణ్యనిధికిం గుమారుం డుదయాచలపర్యంతంబుఁ బ్రాచిదిగ్విజయంబునొంది ప్రాచీశుండనం బరఁగె నారాజునకు సంయాతి జన్మించె నాభూపతికి నహంయాతి యుదయించె నన్నరేంద్రునకు సార్వభౌముం డుదయించె నారాజన్యునకు జయత్సేనుండు జనియించె నాపట్టభద్రునకు సురాధీనుండు ప్రభవించె నవ్విభునకు మహాభౌముండు పుట్టె నాసుచరిత్రునకు యుతానియుతుండు గలిగె నాయశోధనునకు నక్రోధనుండు పుత్రుండై ధాత్రీమండలం బేకచ్ఛత్రంబుగా నేలె నామూర్ధాభిషిక్తునకు దేవాపి జననం బొందె నయ్యేకవీరునకు రిక్షకుండు సాధుజనరక్షకుండు సుతుండై.

శా. ఏలె న్భూభువనంబు సర్వమును దానేకాతపత్రంబుగాఁ
దోలెన్ వైరుల వెన్క దన్ని హిమవద్దుర్గాటవీవాటికిం
బోలెం బూరుఁ బురూరవు న్నహుషుని న్భూరిప్రతాపంబున
జాలెం దిక్కరిదంతపఙ్క్తులయశోజాలంబుఁ గీలింపఁగన్.

చ. అతనికిఁ బుణ్యవంతుఁడు దయానిధి విక్రమచక్రపాణి దా
మతిధరుఁ డుద్భవం బయి సమగ్రవిభూతి సరస్వతీతటాం
చితధరణీప్రదేశమునఁ జేసెను ద్వాదశవార్షికంబుగా
వ్రతము ధరించి భూభువనవర్ణితవైభవసత్రయాగమున్.

చ. ఆహరిణాంకవంశజుని యందనురక్తివహించి తా జగ
న్మోహినియైన చారుతరమూర్తివహించి సరస్వతీమహా
వాహిని తానయిచ్చమెయి వచ్చి జనంబులు చోద్యమందఁగా
గేహినియై సుఖించుచు నికేతమున న్వసియించెఁ బ్రేమతోన్.

వ. అమ్మతిఘనునకు ననదృశయశశ్వద్రూపంబు సంభవించె నక్కాంభోనిధివల్లభునకు సమగ్ర యశోవిశాలుండు నీలుండుదయించె.

ఉ. ఏలెను ధారుణీవలయ మెల్లను వైరములేకయుండఁగా
వ్రాలిన యన్యభూభుజులవంచి వశంబుగఁజేసె జన్నము
ల్వాల నొనర్చి భూసురులు సంతసమందఁగఁ గీర్తనీయుఁడై
నీలుఁడు నిత్యకీర్తి రమణీరమణీయుఁడు మాన్యుఁడెంతయున్.

ఉ. సంతతపుణ్యుఁ డానృపతిసత్తముఁ డెంతయుఁ బుత్రుఁ గాంచె దు
ష్యంతుని నిత్యనిర్మలయశఃఫలితావధిభూధరాపర
ధ్వాంతుని వైరిభూవరకృతాంతు నితాంతకృపాసమంచిత
స్వాంతుని రూపనిర్జితజయంతుని సత్ప్రియభాషణక్రియా
కాంతుని భూరిసద్గుణనిశాంతుని భూరిలసత్ప్రశాంతునిన్.

వ. ఏతాదృగ్వంశకులాభిజాత్యంబుల శకుంతలకు ననుకూలదాంపత్యంబు దైవఘటనం ఘటిల్లె నిది మీయందఱకు మనోహరంబ కదా యనిన వారలు కీర్తించి మీయనుగ్రహానుగ్రహంబులు గలచోటికి దైవంబు నానుకూల్యత వహించుట యేమిచోద్యం బని కొనియాడుచుండఁ జండకిరణమండలంబు గగనఖండంబునకు మధ్యవర్తి యగుటయు మాధ్యాహ్నికానుష్ఠానంబున కనిపించుకొని యానీవారముష్టింపచు లరిగినఁ గణ్వమునీంద్రుఁడును స్నానార్థంబు తరంగిణి కరిగె ననంతరంబ.

ఉ. వాసుకిహారముం బెదరువన్నెలకొనను గమ్మవిల్తుని
న్నేసినకన్ను రెంటికిరుమిక్కిలి కేల్గవయున్ హాలాహల
గ్రాసకళంకకంఠమును గల్గిన యాకఱకంఠమూర్తి దు
ర్వాసుఁడు వచ్చెఁ గణ్వమునివల్లభుపర్ణగుహాంతరంబునన్.

క. అసమ్మునఁ దైవముని దు, ర్వాసుని గనుఁగొనియుఁ బ్రాణవల్లభుపైఁ జిం
తాసక్తి శకుంతలదా, నేసత్కారమును జేయనెఱుఁగక యున్నన్.

ఉ. శాపము రూపమై కొనలు చాఁగి యిగుర్చు తపోమహీజమౌ
త్తాపసి యట్టి మూర్ఖముని తాలిమిలేక నిజేశుఁ డెవ్వఁ డా
తన్మపతి యీసతి న్మఱచుఁగా కని యెంతయు నిర్దయాత్ముఁడై
కోపముఖంబున న్వడి శకుంతల కిచ్చెఁ గఠోరశాపమున్.

క. ఘనశాపమిచ్చి యరుగం, గనుఁగొని యనసూయ భీతకంపితయై వం
దన మొనరించుచు శిష వది, యనుకంపకుఁ దాక కినుక కది లక్ష్యంబే.

గీ. కాశ్యపుఁడు తండ్రి గాఁగ నిక్కన్నియకును, బుత్రియిది మీకు బుద్ధి చెప్పెదురుగాని
యింత యలుక వహింపంగ నేమి గలదు, అనఁటి పండొల్ల నేటికి నిను పగోరు.

మత్తకోకిల. ఫాలలోచనుఁ డైననిల్చి తపస్విసత్తమ తావకో
త్కీలకోపకృశాను వేఁడిమికి న్సహింపఁగ నోపఁ డీ
బాలమోర్చునె శాపవహ్నికిఁ బట్టు నన్నదలించి నం
జాలదే కట తోఁటకూరకుఁ జంద్రహాసముఁ బెత్తురే.

గీ. ప్రియుండు మఱచిన యేని నీబిసరుహాస్య, యును బదంబడి తనలోన నొకటియైన
గాన్యపుఁడు వడు దుఃఖసాగరములోన, నందు నీకు మనఃక్లేశ మావహిలదె.

గీ. తల్లి విషము వెట్టఁ దలఁచిన నది మాన్పఁ, గలరె యొరులు జగతిఁ గాన్యపునకుఁ
బుత్రి నీవుఁ బుత్రి పొలఁతుక నిఁక నీవ్లె, యుంచు పాలముంచు మునివరేణ్య.

వ. అని వినయవచనంబుల విన్నవింపఁ గృపాళుం డై యెప్పుడేని ప్రియుండు ముద్రికా
దర్శనంబు సేయు నప్పుడీ విడుప్రమాదరి నెఱుంగఁగలవాఁడీపువ్వుఁబోఁడి గర్భంబు
నందలి యాదిగర్భేశ్వరుండైన యర్భకుండు చక్రవర్తి పదంబునొందునని వరంబిచ్చి
చనియె నమ్మునిపుంగవుని శాపంబమోఘంబుగావునం దత్ప్రభావంబునం దుష్యంత
మహీకాంతుండు శకుంతలానామమాత్రంబును మఱచి రాజ్యానుసంధానంబు సేయు
చుండఁ గ్రమక్రమంబున.

క. ఇంతియుదరంబునను దు, ష్యంతుని వీర్యంబు నిలిచి చారుశమీగ
ర్భాంతరలీనాగ్నిక్రియ, న్నంతర్గతమై వెలింగె నభినవభంగిన్.

చ. సెల మసలెందనూలతిక నిద్దము ద్రోఁచెఁ గపోలపాళిక
ల్లెలతెల నయ్యె నెన్నడిమి లేములువాసె వళిత్రయంబును
గ్గులు విరిసె న్జవుల్చెడియెఁ గూనుకు పెద్దయునయ్యెఁ జెట్టుము
ల్వలుమఱుఁబుట్టె నొక్కటికటి పైనుదయంబును బొందెఁ గోరికల్.

చ. కిటకిటనయ్యె నెన్నడుము కేసరిమధ్యకు నాఁడునాఁటికిం
బుటపుటనయ్యె నారు కడుఁ బొల్పు వహించెఁ దనూలతాద్యుతు
ల్పిటనిటనయ్యె పోలము జనించె విశాలవిలోచనంబులు
న్వటపటనయ్యె సొంపు గలవాతెఱ కెంపును బూఁటపూఁటకున్.

మ. నవనాభీసరసిం బురందరదృషన్నాళంబుతో బింకమై
కవబంగారపుఁదమ్మిమొగ్గ లొదవంగ న్వాని యగ్రంబునం
దవితెన్మత్తిలిస్వట్పదంబులన నందంబయ్యెఁ జూలంద నా
ధవళాబ్జాక్షికి నాఁబుఁ జన్నులును మీఁదం జామకద్వంద్వముల్.

సీ. ఉరుకీర్తి యశుమూర్తి యుదరంబులోఁ బాలు నిలిపియుండుట మేను వెలఁకఁ బాఱె
భువనభారవహనంబు ప్రకటింపఁ గడుపులో వృద్ధినొందుటఁ గడు పెంపుఁ గాంచ్య
నమృతాంశుఁ డుదయించు నట్టి యంతర్గతుండౌటఁ జవులెల్లనొగినరోచకములయ్యె
గమలాయతాక్షుండు గర్భస్థితుండౌటఁ దెలిమించువాలుఁగన్నులు జనించె
ధరణియెల్లను భుజియించు తనయుఁడౌట, మొదమొదవె సదా మృదాస్వాదమునకు
నవకమైయొదరంబున సాక్షియగుట, నభ్యుదయ మొందుచును వచ్చె నబ్జముఖికి.

ఉ. శాశ్వతకీర్తులం దిశలు సారణ సేయఁదలంచు సర్వభూ
మీశ్వరభామినీజనము లెల్లఁ బనుల్గొననిచ్చగించు నీ
విశ్వము నేలుకోదివుర వేఁకటికోరుకులందు నాదిగ
ర్భేశ్వరుఁ గుక్షిలోన ధరియించినయట్టి మహానుభావతన్.

శా. నూనుం గర్భమునం ధరించి సుతతేజోరాజనం బెట్టిరో
ధ్యానం బెప్పుడు నాథుపై నిలుపు నాతన్వంగి నేబేలనే
తానైవచ్చినదాఁక నేమిటికిఁ జింతాదైన్యమంచున్ మదిం
బూనెం గర్వము తన్ను నేఁచు మఱుఁడుం బూవిల్లు ముద్రింపఁగన్.

వ. ఇత్తెఱంగున నాదిగర్భేశ్వరుండు గాఁగల యర్భకుం గర్భకుహరంబునం బూని నిధా
నగర్భయగు రత్నగర్భ ననుకరించు నద్దేవికిం గ్రమంబున నవమాసంబులుం బరిపూ
ర్ణంబులగుటయు.

క. భానునిఁబోలెడు యుచ్చ, స్థానంబున గ్రహములైదుఁ దనరఁగ ఫలంద
దైవశుభయోగమునఁ దే, జోనిధి భాగ్యోన్నతుండు సుతుఁ డుదయించెన్.

క. శిఖివర్తించెఁ బ్రదక్షిణ, శిఖలను దశదిశలు నల్లసిల్లెను నానా
సుఖశుభగంధవాహము, లఖిలజనానందకరములై వీతెంచెన్.

సీ. తలయంటి రతిపుణ్యతాపసాంగనలు సెంతయు నింగుదీఫలతైలమునను
మటుజాంగణమునఁ గాపునిచిరితవుటితో వెల్లుల్లిపొగయిచ్చి పీతిహోత్రుఁ
జాపించి రంబితోత్సవము ముప్పరటాలివైభవంబు తృతీయవాసరమున
నాఱవదివసంబునందాచరించిరి బహుయోగినీగణపార్థనములు
కొలనుగడిచేసి దినముల కొలఁది యెఱిఁగి, యఖిలమునిధర్మపత్నుల నామతించి
విన్నఁబోకుండఁ గ్రియలెల్ల విస్తరిల్లఁ, దగ నొనర్చిరి పురటాలి తగవులెల్ల.

వ. తదనంతరంబ సకలమునివర్గంబును రావించి కణ్వమహామునీంద్రుండు పుణ్యాహంబు
చేయించి భరతుండను నామంబు దౌష్యంతికిం బెట్టి పెనుపఁ గ్రమపరివర్ధమానుం
డగుచు.

సీ. నృపకిరీటంబుల నినుపము నను మాడ్కిఁ బొదిగిటిలోనుండి పదము లెత్తు
క్షితి మిన్ను వడ్డను జేయొడ్డి రక్షింతు ననురీతిఁ జేతు లల్లార్చియునుచు
దానాంబువులు పట్టి తగ విప్రులకు నిచ్చు వడువునఁ బిడికిళ్లు పట్టి విడుచు
వెలయఁ బ్రతాపాగ్ని మొలపించి యారయుపగిదిఁ బ్రేమను దీపంబుఁ జూచు
నవ్యతన రాజవిభవంబు లపహసించు, తెఱఁగు దోఁప నలంతి వేఁదుఱులు నవ్వ
గాస్యపన్ని మనంబునఁ గౌతుకంబు, సంతతంబు జనింప శాకుంతలుండు.

వ. అంత నొయ్యనొయ్యన పర్యాయంబున.

సీ. సింహాసనంబునఁ జేరి రాజులు గొల్వ నుండుచందమునఁ గూర్చుండ నేర్చె
ధర్మంబు నాల్గుపాదంబుల నడిపింతు ననువిధంబున నడచాడ నేర్చె
దొరలు నో యనృతంబు తెఱచు మాటల ననువగిది నొక్కొక పల్కుఁ బలుక నేర్చె
వర్ణాశ్రమంబులు వరుస దప్పక యుండ నిలుపుదు ననుభంగి నిలువ నేర్చె
.... నాఁడు నాఁటికి నిభపురనాథసుతుఁడు.

శా. బాల్యం బంతట నుజ్జగించి పలుకుం బ్రాయంబునుం బొంది సౌ
శీల్యం బొప్పఁగఁ జేసె నధ్యయనము స్వీకించె శస్త్రాస్త్రసా
కల్యంబు న్గురుశిక్షఁ జెంది చదివె న్నానావ్యాగమాదుల్ మనో
లౌల్యం బింతయు లేక కోవిదజన శ్లాఘ్యుం డితం డౌనన౯.

గీ. కొంచెత లేకుండ విద్యలు నేఱవెఱింగి, క్షత్రవీర్యంబు గావున సహజమైన
శౌర్యమును సత్వమును రాజసమును బెంపు, మదము బాహుబలంబును నదటు మిగుల.

సీ. ముంజేతఁ గరకాండములు చుట్టుకొని వనద్విరదరాజంబులఁ దిగిచి తెచ్చి
కొనవెంద్రుకలు పట్టుకొని పంచరించిన పంచాననంబులఁ బట్టి తెచ్చి
వాలాగ్రముల ముళ్లు వైచి లంకెలుగ శార్దూలపోతకములఁ దోలి తెచ్చి
దొడ్డికట్టుగ నాఁగి తోలఁగి పోవఁగనీక యచ్ఛభల్లములఁ జెల్లార్చి తెచ్చి
కర్ణమూలంబు లురిమి లేఁగలను బోలె, నేకలంబుల నొండొంటి నేర్చి తెచ్చి
దామెనలు గట్టి యాశ్రమస్థలమునందు, శైశవక్రీడలాడు దుష్యంతసూతి.

వ. ఇట్లనన్యసాధారణం బగు సత్త్వంబున నుగ్రసత్త్వంబు నెదురు లేక దమే హాశిం జరించు నా రాజనూనునకుఁ గాననౌకసులు సర్వదమనుం డను నామంబు వెట్టి ప్రేమంబు సేయుచుండ నొక్కనాఁడు కాశ్యపమునీంద్రుండు కుమారకల్పుం డగు కుమారు నూరు పీఠంబున నునుపుకొని యుపలాలించుచున్న శకుంతలం గనుంగొని సంతోషితస్వాంతుం డై మధురగంభీరస్వరంబున నిట్లనియె.

క. తొలుపుట్టువు నీనోముల, ఫల మెట్టి దయో మనోజ్ఞపతిఁ బడసి సుతుం
గులదీపకుఁ గంటివి, లలితాంగీ చక్రవర్తిలక్షణయుక్తున్.

తే. పెద్దకాలంబు చనియె నీప్రియుఁడు వాసి, తెలుపవేలొకో పిలుపఁ బుత్తెంచి తపసి
తెలిపెనో మన్మనఃప్రీతి విధ మెఱుఁగక, మఱచెనో రాజ్యసుఖకేళి మగ్నమతిని.

ఉ. నేరము లెన్ని గల్గిన గణించుట నేరము లట్లు వారిపై
నేరుపు లైన యల్లురను నేరము లెన్నుదు రత్తవారిపై
వారల నేర్పు నేరములు వంకలు దీర్ప నయుక్త మెల్లెడం
గారవహీను లిజ్జగతిఁ గన్నియ నిచ్చినవారు కోమలీ.

తే. రాజులఁట మీఁద వారలే యోజఁ జనినఁ, భద్రగజములు నడచిన పదము లవియ
లసితమై యుండునట్లు సాధ్వసవు నీవు, ధవుని బెడఁ బాసి యునికికిఁ దలఁకనగదు.

సీ. జీవితేశ్వరుఁ బాసి చిరకాలవసతిగాఁ బుట్టినింటనె యున్కి బుద్ధిగాదు
పొరుగిండ్ల నిరుగిండ్లఁ బ్రొద్దుకోకలకైనఁ బలుమాఱు నరుగుట పాటిగాదు
దాసీజనులతోడఁ దఱచుగాఁ గూడి తత్తరమాటలాడుట తగవుగాదు
తనకెంత యాప్తులైనను నన్యపురుషసంసర్గంబుఁ జేయుట జాడగాదు
జనకగృహమున నైనను మనసువెఱపి, కూరనారకుఁ బంపుట గుణముగాదు
హాస్యకథలందు గీతవాద్యములయందుఁ, బ్రీతి నెఱపుట మగనాలిరీతిగాదు.

సీ. జలకమాహారంబు శయనసౌఖ్యము భర్తకం బెనుమున్నగాఁ గాదు సేయు
విభుఁ డాహరించిన వెనుక తద్భాజనంబునఁ జేయ నర్హంబు భోజనంబు
ప్రియుఁ డల్గికను జేరఁ బిల్వకుండిన భామినింపుతోడుతఁ బవ్వళింపుటొప్పు
వ్రతములు దేవతార్చనలు కాంతుఁడు సమ్మతింపక చేఁత యెంతేనికలుసు
సత్క్రియంబులు చేసిన నధిపుమీఁదఁ, జిన్నఁబోవక మది సంతసింపవలయుం
మంచిదైనను బ్రాణేశు మనసు రాని, పనులు మానుట ధర్మంబు వనితలకు.

శా. ఏభంగిన్మదినాదు నోపతిమనం బేభంగి రంజింతునో
యేభంగిం గులకీర్తి దాఁ గలుగునో యేభంగి వర్తింతునో
యేభంగిన్నడిరాక యుండఁగలదో యేణాక్షులందంచు నా
యాభంగి న్మతియించుచుండఁ దగుఁ బుణ్యస్త్రీకి నెల్లప్పుడున్.

ఉ. ఎంచెలయుం బటీరతిలకంబును బాపటచెందిరంబు ఫా
లాంచలసీమ లేఁ బసుపు టచ్చతబొట్టుఁ జెవాకుగాజులుం
గొంచెపుపచ్చ ముక్కరలు కొప్పున నొప్పు నొనర్ప నెప్పుడుం
జంచలనేత్రి యుండఁ దగు సంతతభర్తృఫలాభివృద్ధికిన్.

సీ. జలమాడి మడుఁగువస్త్రముఁగట్టి కైచేసికొనికాని కవయఁబోఁ జనదు ప్రియుని
మునుపు మేల్కొని భర్త మోముఁగన్గొనికాని కాఁగాదు వీక్షింపఁగా నితరులఁ
గడపమీఁదను సన్నికల్లునఁ రోటిమీఁదను నున్కి చేతను దఱుఁగు యశము
తడికాళ్ళతో ఱిసువలతోడఁ గర్ణపత్రములతో నిద్ర పుణ్యంబు దఱుఁగు
సందెఁదలయంటుకొనుట వస్త్రంబులేక, మజ్జనము చేఁత విరి యాకుమట్టగించి
తాల్చుటయును నిడుగోళ్ళను దల ఘుణుకుట, భర్తగలభామినులకశుభప్రదములు.

క. వ్రతములు నుపవాసంబులు, మఱియింప నిరర్థకములు మానవతులకున్
బ్రతివాసరమును సేవల, పతిభక్తియ చాలు నిహముఁ బరము ఘటింపన్.

చ. తెలుపక వల్లభుండు పరదేశముపోయిన పన్నెమానితో
నాతికి నెల్లభూషలును నచ్చతబొట్టును మట్టెవన్నెగాఁ
గుఱుమణుపైన పుట్టమును గూడఁగదుప్పని మైలకొప్పనై
మఱుఁగిడియింటిలోఁ బతిసమాగమము న్మతియింపు టొప్పగున్.

సీ. వనితకు నిష్టదైవము జీవితేశుండు భామకు ముంగొంగుపసిఁడిభర్త
సుదతికి నలుతేని చుట్టంబు పెనిమిటి తరుణికిఁ బ్రాణమిత్రుంబు ధవుఁడు
వనజలోచనకుఁ బెట్టనికోటదయితుండు నాతికి సకలార్థదాత ప్రియుఁడు
కాంతకు మానరక్షకుఁ డింటియాతండు సతికినాఱడిలేని హితుఁడువరుఁడు
కంబుకంఠికి నిత్యశృంగారవిభవ, మల్లికకు నాలవాలంబు వల్లభుండు
వల్లనోప్తికి సౌభాగ్యభాగ్యలక్ష్మి, గణన యొనరింపనేల యేడ్గడయ మగఁడు.

వ. అని ప్రసంగవశంబునం గొన్ని కులకన్యకా ధర్మంబులెఱింగించి యనసూయాప్రియంవదలు మున్నుగాఁ గొంతఱ వృద్ధతపస్వినీజనంబులను జతురమతులగు నిద్దఱు శిష్యులం దోడువెట్టి శకుంతలం దుష్యంతుపాలికనుప నమకట్టి.

ఉ. పొమ్మనఁ జూచుఁ జూచి మదిఁ బుట్టిన ప్రేమము పేర్మి బాష్పముల్
గ్రమ్మనఁ గ్రమ్మఱం బెడమొగంబయి కన్నుల నీరుమిగ్రుంగుచుం
గ్రమ్మఱఁ జాశకుంతల మొగంబగు నశ్రులు నించుఁ గొంత సే
పమ్ముని జాలిఁబొంది ధృతియంతయు నిల్వక విచ్చిపోఱఁగన్.

ఉ. ఎంచ మునీంద్రులందు విజితేంద్రియుఁడైన తపస్వి కూర్మిగా
పెంచి శకుంతలం బెనిచి విస్మృతినొందిన మోహపాశముల్
త్రెంచుకొనంగలేక తియుతీపులఁజిత్తము గాసివెట్టె శీ
లించిన నెవ్వఁడింక వదలింపఁగ నోపెడు మోహబంధముల్.

క్రూర ... కక్కుల క్రొవ్వాడి కొడవంటఁ గోయరాదు
... ముల ప్రవ్విన వేళ్లతోఁ బకలించి వేయరాదు
... ముల నగ్ని నసుకొల్పి దారుణ శిఖలఁ గాలిచి నీఱు సేయరాదు
... కపటి ఉద్ధతిఁ బట్టి తెగఁ జేతితో డరాఁ దీయరాదు
... మను పాపులో పలనుదయమంది, తల్లిదండ్రులమీఁద సోదరుల మీఁదఁ
... తమిత్రకులమీఁద, మూరివోవంగఁ బ్రాఁకిన మోహలతను.
... మోహలతాబంధంబున నమ్మునిసింధురంబు కట్టుపడి ప్రకృతి
... శకుంతలాభిముఖుం డై.
... నేమి వెట్టుచుఁ గనుసన్నఁ జేయుచునీ పను తెఱంగి
... భావించి యెప్పొద్దు సవరింపుచున్ ప్రేమ సవతులందు
... బహుమాన మొనరింపఁ గదియరానీకుమా గర్వరేఖ
... జనంబులమీఁదఁ జేయుమా మిగుల దాక్షిణ్యగరిమ
... పొందకుమా ధవుఁ డలిగినప్పుడు, పలుకులను జేసనీకుమా పరుసదనము
... నీవెలఁదియైనఁ, గులమునకునాధి యగుఁజుమీ కూఁతుఁగమ్మ.
... బంధుజనంబుల పైనిడి మానికన్యకా
... బంధువనితాతతి యందు ఘటించి యిట్టిన
... నిచ్చటఁ దలంపక నిచ్చలుఁ బ్రాణనాథసే
... మెటుల నన్నియుఁ దెచ్చెదో నాకుఁ బుత్రికా.
... నామది నమ్మితు నేనిటుఁ బుత్రిక పూఁటపూఁట యా
... నంస్మరణం బొనరింప నంతత
... నీజముఁ జూచి మదంతికంబునం
... బసుమన్న భవన్ముఖాబ్జముల్.
... గలదు కోమలి నాకిటుఁ బర్ణశాలికా
... నీవు పెనుపం బసవొందిన మాలతీలతా
... మైన సహకారముఁ గన్గొనునప్పుడెల్ల దు
... సంగడి నుండుటగాఁ దలంపఁగన్.
... బతాతపవితానం బవలోకించి.
... కొసవాలములకు నెమ్మితో నిరవొంద నీరునోసి
... మార్గంబు లారసి వచ్చి పూఁటపూఁటకుఁ జాల బ్రోడసేసి

ప్రేమాతిరేకత ప్రియమండనమునకుఁ జిగురాకుఁ గొనగోరఁ జిదుమవెఱచి
పరపాటి నల్లన ప్రసవోద్గమంబైన సఖులు దానును మహోత్సవమొనర్చి
తల్లియై పెంచె మిమ్ము నను దలిరుఁబోఁడి, యత్తవారింటి కరిగెడు నాలతాంగి
క్షితిరుహములార పుష్పితలతికలార, యనుమతింతురు గాక కళ్యాణయాత్ర.

గీ. తోడునీడయుఁ బోలె నీతోయజాక్షి, పెరిఁగె నిన్నాళ్లు మీలోనఁ బెద్దయయ్యెఁ
బురుషునింటికి ననుపక పుట్టినింట, నునుచుకొనరాదుగా యంచు నస్సురనుచు.

వ. ఎట్టకేలకు ధైర్యంబు పట్టుకొని శకుంతలం దోడ్కొని యగ్నిహోత్రంబునకు దండంబువెట్టించి మునులకు నమస్కారంబుఁ జేయించి పుణ్యతపస్వినీజనంబులకు మ్రొక్కించి తదీయాశీర్వాదంబులతోడఁ దానును దీవించి యనుపుటయుఁ దండ్రిపాదంబులకుఁ బ్రణామం బాచరించి.

సీ. జనకుఁ డుండెడు ననుష్ఠానవేదికఁ జూచుఁ జూచి క్రమ్మఱఁ బోయి చూడవచ్చుఁ
స్నానార్థనియమిత జలజాకరముఁ జూచుఁ జూచి క్రమ్మఱఁ బోయి చూడవచ్చు
నిజహస్తపోషితకుజవల్లికలు చూచుఁ జూచి క్రమ్మఱఁబోయి చూడవచ్చుఁ
గుజకోటరకుటీరక్రోడపక్షులఁ జూచుఁ జూచి క్రమ్మఱఁ బోయి చూడవచ్చుఁ
దండ్రిఁ బాయంగ లేని సంతాపజలము, నత్తవారింటికేగెడు హర్షజలము
గోరువెచ్చైన పాలిండ్లకొనలు దడుప, నెడపఁదడపను బయ్యెదఁ దుడిచికొనుచు.

సీ. కదలు నాలుగు మూఁడుఁ బదములు క్రిమ్మఱి తండ్రిపాదంబు లౌదలఘటించుఁ
గొంతవవ్వగు నేగుచువచ్చి కణ్వుని కడుపులోఁ దలమోపి కౌఁగిలించు
నరుగుఁ గొండొక నేగఁ దిరిగి మానులకు మాయయ్యకుఁడీ యని యప్పగించు
గమనింపఁ బెడమర్లి కాస్యవుజెనఁ జూచి నేఁ బోదునంచుఁ గన్నీరునించు
జనకుఁడుపలాలనము సేయ సంయమీంద్ర, భామలదలింప ననసూయ పట్టితిగుప
నిగిడి యడుగిడి నొకభంగి మగిడిమగిడి, చూచుకొంచు శకుంతలానూనగంధి.

క. మునిభామలు నలువంకలఁ, జనుదేఱఁగ నిర్మలోర్మి సంగతయగున
య్యనిమిషనది రత్నాకర, మునకేగెడు భంగిఁ గదలిపోవుచు నెదురన్.

సీ. కీరకోకిలశారికారావముఖరిత బహిరంగణారామభాసురంబు
దళదబ్జకైరవోత్పలమనోహారినీరాగాధపరిఖాసమావృతంబు
స్ఫాటిక మణిశిలాప్రత్యగ్రరచనాతివిస్తృత ప్రాకారవేష్టితంబు
శుభ్రకోచిరదభ్రవిభ్రమాభ్రంకష బహువిధప్రాకారబంధురంబుఁ
గాంచిరంత మానికాంతాశకుంతల, లబ్ధిమేఖలాసముంచితాంఘ్రి
నూపురంబు నతిమనోజ్ఞకల్పితరత్న, గోపురంబు హస్తినాపురంబు.

వ. కాంచి యనేకవారణతురగరథ ఘటసేనాధిపచ్ఛత్రచామరాన్విత తపస్వినుం జూచి
తత్తపోవనంబులకు నాశ్చర్యాద్భుతపరిమదరస మగ్నహృదయులగుచు నల్లనల్లన యార
ని యక్షౌహిణంబుం బ్రవేశంబు చేసి రాజమందిరద్వారంబున నిల్చి లమరారక్షకజనాదు
లచే శకుం బుత్తెంచుకటయును వారునుంజని యాభూమింజయుం గాంచి కణ్వాశ్రమం
బునందుండి యిద్దఱు తపస్వులుం గతిపయతపస్వినీజనంబును దేవరనుం బొడసూపననిమి
త్తంబు వాకిట నున్నవా రని విన్నవించిన నన్నరనాథుండు మునినాథుండిట్లు పుత్తెంచు
టకు కారణం బేకతంబొకో యని విస్మయభయంబులు మనంబునం బెనంగొన సభాస్థలం
బునకుం గాకుండం బొడసూపించుకొనుట యనర్హంబని యంతట పిలుకొలిపి నగరిలోనికిం
బంపి యంతఃపురాంతికంబున నేకాంతసౌధంబున నాసీనుండై మాన్యలగు వృద్ధకాంత
లం బనిచి వారలరప్పించుకొని యుచితసత్కారంబు లొనర్పం బ్రీతులై పురోభా
గంబున శార్ఙ్గరవశిష్యులు వారివెనుక సంయమిరాజకాంతలు వారిమఱుంగునం గొ
మారి యుక్తయై శకుంతలయు నిలిచియుండ రయ్యెడ నాసంయమిశిష్యులు దుష్యం
తు నాశీర్వదించి.

క. ధరణీనాథమహారాజ యధిప, మునినాథుండు మీ నవమిపమున కనిపెనుచోఁ
దవమాటలు గానికో, ననుపనినవి చిత్తగింపు మవధానముతోన్.

మ. అనినా నేటికి తన్మునీంద్రమను లీలం జొచ్చి యచ్చోశకుం
తలఁ గాంధర్వమున న్వివాహమయి కందర్పాజ్ఞలోన న్నవో
త్పలకస్తూరిని వల్పరించి యటమీఁద నాప్రజ్యరజ్ఞూకుతూ
హాలివై ప్రేమ్ముఁ జిత్తగింపవ తదీయంబైన వృత్తాంతముల్.

సీ. నీ మెయుఱుఁగకుండని హృదయమేరికిన్, వెఱచితో లేక మఱచితో వెనుకఁ జింత
మఱచితోదైన బహుకార్యతంగ్నమతులు, ధారుణీనాయకులుగదా దానికేమి.

తే. మాకుఁ దెలియానేత్రికి, నీ సంగతిఁ బుత్రుండు జనించెను నరక
... ... త్రాణకరుం డగుటఁ జక్రధరుండును బోలెన్.

సీ. ... మేదినీనాఁ దశిలము గాకుండంగ నభివృద్ధికారణం బాత్మజుండు
... ... సారము క్రమంబున శాలవాలస్కంధ మర్భకుండు
... ... వార్ధిజలరాశి యుబ్బింపఁ బూర్ణేందుబింబంబు పుత్రకుండు
... ... మేదినీప్రత్యక్షీకి హీఁక్రమోపంగ పెనుపైనయాధారభిత్తి సుతుఁడు
... ... లోకపక్షమున కనుపువాఁడు, మందిరాంతరదీపంబు నందనుండు
... ... కొండ సామ్మకర్త, యపరవయసున నాలంబయష్టికొడుకు.

ఉ. కేవలపుత్రిగాఁగఁ బరికింపఁగఁ జాలినవాఁడు గాఁడు దా
నీవనరాశివేష్టితమహీతలచక్రము చక్రవర్తిల
క్ష్మీవిభవంబు నొంది పరిశీలనఁ బాలన సేయు నన్యథా
త్రీవరమౌళిరత్నఘనదీప్తిధగద్ధగితాంఘ్రిపీఠుఁడై.

క. ఏణాంకవంశచూడా, మాణిక్యంబయిన నీకుమారుని సకల
క్షోణికి యువరాజ్యరమా, పాణిగ్రహణం బొనర్పు పరమప్రీతిన్.

వ. అని జననీసమీపమునున్న భరతుం గొని వచ్చి సమ్ముఖంబు చేయించి యనసూయా ప్రియంవదలచేత శకుంతల నంతికంబునకు రప్పించి.

క. జననాథ యిదె శకుంతల, యనసూయారుంధతులకు నణుమాత్రంబై
ననువట్రిగడదు శీలం, బున నియ్యెడ కింతి ననిచి పుత్తెంచుటయున్.

ఉ. సద్గుణశాలివైన నినుసంస్తుతి చేసి కుమారిఁ జూచుచున్
వ్యగ్రత మైన మోహభర మేమని చెప్ప నృపాలచంద్ర యు
ద్యద్గళదశ్రువుల్ వెలపడై పదనాబ్జము డిగ్గి పాఱఁగా
గద్గదకంఠనాళుఁ డయి కణ్వుఁడు మీకనియెం బ్రియోక్తులన్.

క. జనయిత్రి కనియె నింతియు, జననం బాదిన్నితాంత సమ్మదమతినై
యనువాసరము శకుంతలఁ, బెనిచితి నే ముక్తిబాలఁ బెనిచినభంగిన్.

సీ. మహనీయసంయమకుంభ మహాధనంబుగా మతియించి వర్తించు మమ్ముఁ దలఁచి
యొనఁగ శాపానుగ్రహసమర్థుఁడైన బ్రహ్మీయతతేజు గాథేయుఁ దలఁచి
గణనకెక్కిన దేవగణికాతతికి రత్నముకురమై వెలుఁగు మేనకఁ దలంచి
యాఖేటరతి వచ్చి యాశ్రమస్థలిఁ దడఁబాటు చేసిన చెల్లుఁబడి దలంచి
మిక్కిలిగ మన్ననయుఁ జేసి మెలఁగవలదు, తక్కువయుఁ జేయవలవ దంతఃపురాంగ
నతులలోపల సరియకా నరపతోడ, నీశకుంతల భూకాంతు నేలుమనియె.

గీ. అనిన నమ్మాటలకు నసహ్యంబు నొంది, యొఱఁగుపై నున్నవాఁడు బిట్టులికి లేచి
కర్ణములు మూసికొని శిరఃకంప మొదవఁ, దొలుత హాహారయంబును బలికిపలికె.

క. మునికన్యక యఁట నేనఁట, వనమున గాంధర్వమున వివాహంబఁట నూ
నునిగనెనఁట మఱచితి నఁట, వినఁగూడునె యిట్టిభంగి విపరీతోక్తుల్.

ఉ. కాయజవైరి సన్నిభుఁడు కాశ్యపుఁ డాతని పుత్రి నిచ్చ నేఁ
జేయుట యెట్లు కార్యఫలసిద్ధి వహించుట యెట్లు భస్మముం

కేయుచు నే చంద్రముఖులను చిన్నగ సన్నను వింతయెంతయు
న్యాయము ప్రభూట తీఁటఁగొనినం గొఱవిం దలఁగోఁకికొందు నే.

క. ధర్మవనే మున్న ధర్మశాస్త్రంబు లన్య, కామినీరతి కలుషంబుగా నెఱుఁగ నె
యన్యపతివూఁత్రిమే శాస్యపాత్మజాత, యరయ నంగారకల్పితమైనప్రతిమ.

సీ. గజరాజగామిని కంఠసూత్రంబులు కాలసూత్రంబులుగాఁ దలఁపక
పద్మపత్రేక్షణ బాహుపాశంబులు కాలపాశంబులుగాఁ దలఁపక
కోమలి పీనపయోజచక్రంబులు కాలచక్రంబులుగాఁ దలఁపక
యమునరాజవదనమ్మనూరుదండంబులు కాలదండంబులుగాఁ దలఁపక
కాలసూత్రంబు లెబ్భంగిఁ గడచునరుఁడు, కాలపాశంబు లేభంగిఁ గడచు నరుఁడు
కాలచక్రంబు లేభంగిఁ గడచునరుఁడు, కాలదండంబు లెబ్భంగిఁ గడచునరుఁడు.

వ. నాహృదయంబు పరవధూముఖంబునకు విముఖంబుగాని సుముఖంబుగాదు మీర లె
వ్వటినుండివచ్చితిరో యచ్చటికినరుగుండు మీకునిదె సేవాంజలి యనిన వారలు విని
దహనప్రాయమౌ జనం బెఱుంగమిం జేసి యొండొరుల మొగంబులు చూచికొనుచుండ
నసహాయమాత్రి కుంవదలు డగ్గుతీధీరగంభీరస్వరంబుల నిట్లనిరి.

శా. ఆహా యెన్నవిచారమే మొదల నీవాఖేటకేళిన్మహా
త్సాహాం జొప్పఁగవచ్చి యాశ్రమము నిచ్చం జొచ్చి యచ్చోట స
న్మాహాప్రీతి శకుంతలం గలఁచి గాంధర్వక్రియాలక్ష్మను
త్సాహాంబైన ప్రకారమంతయును నాత్మన్విస్మృతిం బొందితే.

శా. మత్తేభాకృతిమత్తు లన్యప్రియులుఁ గామధ్వాంతకాణు లత్కృపా
విత్తుల్ చిత్తనమస్వభావులు శతుల్విశ్వాసహీనుల్ చల
చ్చిత్తుల్ దారపదార్థకాంతులు బహుస్త్రీలోలుపుల్ త్వేరకా
యత్తుల్ రాజు లటంచు విందు మదిసత్యం బయ్యె నీపట్టునన్.

సీ. కోమలమైనఁ జెన్నుజీవేణి పోషింపఁ దలఁకుఁ జేరఁగనీదు తైలధార
తిమిమతిమైనను జేహాపుష్టికిసైన మైనాడనొల్లదు మజ్జనంబు
మానికంబరాతి మస్సురమైనఁ గట్టదు న్యాసించి వేటోకృవల్కలంబు
ప్రాణరక్షార్థంబు పర్ణాంబువులుగాని మూతిముట్టదు కందమూలఫలము
లెన్నిదినంబులో నిద్ర తన్నుఁబాసి, నాఁటినుండియు నీశకుంతలన్నపాల
కేంద్రవాఁకను నిన్నినిన్నదరిపిస్థఁ, దీవ్రతరమైన విరహపీరవ్రితంబు.

క. పరమపతివ్రతయగు నీ, తరుణీమణిఁ బాయనెట్లు ధైర్యము గలిగె
న్వరుసఁ దనయుంతవచ్చిన, నరవర యెఱుఁగననెట్లు నాలుకయాడెన్.

గీ. గుణవతియుఁ బతివ్రతియును గులవతియును, నైనభామను విడుచునన్యాయకారి
కిహపరంబులు లేవనియెడు నమిద్ధ, ధర్మశాస్త్రంబు తెలుఁగవాధరణీనాథ.

ఉ. అద్దములోని నీడవలె నాకృతియం దొకలేశమాత్రముం
బెద్దనుగాక నీకుఁ బ్రతిబింబము వోలె వెలుంగుచున్న నీ
పెద్దకుమారు భూవర యభిన్నమతి న్గొగ మెత్తి చూడుమా
ముద్దియ నీవయింప గలుగు మోహము భక్తియుఁ గాననయ్యెడున్.

వ. అనిన నవ్వచనంబులం గటకటంబడి మీరలాఁడువారలు మీతో నిట్టిట్టనుట యుక్తంబు గాదు. ఆశ్రమంబునకు నేఁడు వేపట యెల్లి యెల్లుంట వచ్చి కణ్వమహాముసీం ద్రుంగని తదుపదిష్టమార్గంబున నడచెదంగాని పొండని దిగ్గనలేచి పెద్దమొగసాలకు వచ్చి సభామధ్యంబున నుండఁ గాశ్యపశిష్యమానిమానవత్యనసూయాప్రియంవదలు శకుంతలాకుమారుల వెన్నడిఁదోడుకొనివచ్చి యుచితస్థలంబున నిల్చిరందునననసూయా ప్రియంవదలు కోపవిహితేక్షణలై యంతరిక్షంబునకు హస్తంబు లెత్తి యెత్తిలి సకల జనంబులు విననిట్లనిరి.

సీ. దేవతలార యోదిక్పతులార నక్షత్రంబులార యోగ్రహములార
చంద్రార్కులార యోసప్తాంబునిధులార నదులార యోగోత్రనగములార
పరమపురుషులార పంచభూతములార వృక్షంబులార యోపశులార
దిశలార యోనిశానిశలార పార్వతీశ్వరులార యోరమాచక్రులార
జనునివృత్తంబు మీరెఱుంగనిది గలుగ, దీశకుంతల మేలుఁగీడేర్పరించి
......................ప్రకటముగఁ జేయుదురుగాక ప్రజలెఱుంగ.

ఉ. అనునాలోనన తత్సభాజనము లత్యాశ్చర్యముం బొందనో
జననాథోత్తమ యీశకుంతల మహాసత్యవ్రతాన్విత త
త్తనయుండు నృపదీయ వీర్యజుఁడు సత్యంబౌమతిన్సత్యమా
ననుమానింపకుమంచు మ్రోసె వడి నయ్యాకాశవాణీధ్వనుల్.

ఉ. ఆపలుకు ల్వెస న్వినుచు నాగ్రహవృత్తి శకుంతలాంగుళి
స్థాపితమైనయుంగరముఁ జయ్యన నూడిచి మీఁదవైచి యో
పాపపురాజ యెట్లిదియుఁ బాలిక వ్రేలికివచ్చెఁ జెప్పుమా
యీవ్రజ లెగలిం బనిచి రేగెదమాగతినన్న నయ్యెడన్.

సీ. విస్మయాక్రాంతులై వినువారు కొందఱు జగతీశునెడఁ జాల సెగులు పడిరి
మహనీయమతి వధర్మంబు చేసితివి నీవని రమాత్యులు మాన్యులైనవారు
నృపతి నేమియు ననలేర కూరక వృద్ధులును బంధువులుఁ జెవుల్మూసికొనిరి
గూఱడి నోము లే యయ్యెను దనంకందు వెన శకుంతల వెక్కివెక్కి యేడ్చె
నంగుళీయకకథానోదయంబు చేత, నత్రిసంభవశాపజంబైన నృపతి
మేనకాసుతమీఁద నజ్ఞానమొదవఁ, గ్రమ్ముకొనియున్న చిమ్మచీఁకటులు విరిసె.

వ. అయ్యవసరంబున.

సీ. విశ్రామగతి వేఁట వెడలిన చందంబు మునిజనాశ్రమము చొచ్చిన తెఱంగుఁ
దరుల సేచనవేళఁ దానేగిన విధంబుఁ గణ్వనందనఁ బొడఁగనిన రీతి
యన్యోన్యసంప్రీతి నలరినలా గిద్దఱును విరహాగ్ని వేఁగిన విధంబు
గాంధర్వవిధిఁ గరగ్రహణమందిన జాడ యచ్చోట సంగమంబైన భంగి
గమనకేళివిమోకప్రకారమింత, వట్టు భావంబులును మొనకట్టుకొనుచుఁ
గూడి యేతెంచి మనసులోఁ గుప్పగొనిన, మోహభరమోడుపక మూర్ఛ మ్రొగ్గె విభుఁడు.

గీ. అల్లనల్లన తెలిసి ధైర్యంబు నూఁది, చక్కఁ గూర్చుండి తలయూఁచి ముక్కుమీఁద
వ్రేలు ఘటియించి మిగులఁ గ్రొవ్వేఁడి యొదవ, దట్టముగ దీర్ఘనిశ్వాసధార పఱచె.

సీ. అత్యంతకుపితాత్మలై తన దిక్కు చూచు ప్రియంవదను ననసూయఁ జూచి
కన్నీరు మున్నీరు కాలువలై వెల్లిగొనఁ జేయు మేనకాతనయఁ జూచి
యువయువశ్రీఁ దన యచ్చొత్తినట్లున్న కులదీపకుండైన కొడుకుఁ జూచి
నామాక్షరప్రమాణదినంబులకుఁ దేరగిరవున్న ముద్రయుంగరముఁ జూచి
ప్రస్తులై యున్న మంత్రివర్గంబుఁ జూచి, ధర్మ ముడిగితి వనెడు మిత్రములఁ జూచి
పలు దెఱంగుల నాడెడు ప్రజలఁ జూచి, తనయవజ్ఞాప్రకారంబుఁ దలఁచి చూచి.

శా. ఆచంద్రాన్వయసంభవుండు మృగయావ్యాపారముం బుప్పనా
రాచప్రేరితుఁడై శకుంతలకు ధర్మస్వాంతము ల్సాక్షిగా
వాచా నిష్ఠవరంబు లిచ్చుటయు నర్వంబు న్యథార్థంబుగాఁ
జూచా తప్పకయుండఁ జెప్పె నిజబంధు ల్మంత్రు లాప్తు ల్వినన్.

గీ. కొడుకు నాయంతవాఁ డయ్యెఁ గడు నెదిగెను, దేహమాత్రంబె చిక్కెఁ గాధేయతనయ
తలఁపులే కింతకాలంబు తడయఁ బెట్టు, తెఱవకిచ్చిన సత్యంబు మఱచు బెట్టు.

సీ. గణనాధికముగ యాగములు గావించినఁ బాయునే యీమహాపాతకంబు
నవరత్నమధ్యభూస్థలి దానమిచ్చినఁ గడచునే యిమ్మహాకల్మషంబు

సప్తముక్తిప్రదేశములు దర్శించినఁ దొలఁగునే యిమ్మహాదుష్కృతంబు
కర్మ్మహాశేశ్వరాగ్రం బెక్కి పడినను గడయునే యిమ్మహాకిల్బిషంబు
ధర్మపథవర్తులిటఁ దన్నుఁదలఁచినపుడు, కర్ణములుమూసికొనియెదఁగలుగఁజనరె
పలుకులేల యసత్యవాదులకుఁ జెల్ల, నుర్విపై నేన యగ్రగణ్యుండనైతి.

వ. అనుచు నిందానురూపంబు లగు ననులాపంబులం బరువుమన్న యవసరంబున.

సీ. కర్పూరనవపరాగవిపాండుతనుకాంతి యకఠోరచారుచంద్రికలు గాయ
వికటారకూటవల్లికతార మగు పెద్దమగుటంబు లేయెండజిగుల నీన
హరిణాజినోత్తరీయచ్ఛాయ బ్రహ్మతేజఃకృశానునిపొగచాయ నెరయఁ
గుటిలమహావిరళ్మషీకజ్జలలామంబు నొసలిపైఁ జీఁకటినూగువార
నచతురాననపద్మజుం డనలికాక్షు, శంకరుఁ డచతుర్భుజచక్రపాణి
యఖిలలోకైక సంపూజ్యుఁ డరుగుదెంచె, నారదుఁడు కాంతిజితశరన్నీరదుండు.

క. చనుదెంచిన మునిపతికిం, జనపతి యెదురేగి వినయసంభ్రమముల న
ర్చనలొనరఁగ నముచితాసన, మున యం దుపవిష్టుఁడై ప్రమోదముతోడన్.

వ. రాజు వదనంబునం జూడ్కి నిలిపి యింత యేల సంతప్తమానసుండవై యుం
న్నవాఁడవు నీస్వాంతం బత్యంతనిర్మలంబు నీకు నొకదోషంబుఁ గలుగ నేర
దు. ఆశ్రమంబుననుండి నీవు పురంబునకు నరుగుదెంచునెడ భవదీయవిరహాక్రాంత
యైన శకుంతల దూర్వాసమునీంద్రుండు వచ్చినను నుచితసత్కారంబులు సేయ నె
ఱుంగకున్న నతం డలిగి యిచ్చిన శాపతిమిరంబు నిన్నుం గానసీయదయ్యె ముద్రికాద
ర్శనంబున శాపావధియుం బ్రసాదించె నని తద్వృత్తాంతం బాద్యంతంబునుం దెలి
యం జెప్పి చిత్తంబు నుత్తలంబు డించి కుమారునిం జూపి యీశాకుంతలుండు సకల
మహీచక్రంబును జక్రవర్తియై పాలించు భవద్వంశంబు నితనిపేర భరతవంశంబనం
బ్రసిద్ధిం గాంచు నితని యువరాజుం జేసి శకుంతలయు నీవు ననేకకాలంబు దాం
పత్యసౌఖ్యం బనుభవింపుమనినం దదనుశాసనంబున.

సీ. ముని భామినులతోడ ననసూయతోఁ బ్రియంవదతో శకుంతలావనజవదన
నంతఃపురంబున కనిపినం బతియాజ్ఞఁ బరిచారికలు భయభక్తితోడ
జడల యల్లిక లూడ్చి సంపెంగ నూనియ శిరసంటి సీకాయ జిడ్డు విడిచి
గంగాంబువుల జలకంబార్చి తడియొత్తి రమణీయ చీనాంబరములు గట్టి
వెండ్రుకలు చిక్కువాపి క్రొవ్విరులు దురిమి, పలుచగా మేనఁ జందనపంక మలఁది
యవయవంబుల కర్హంబు లైనభంగి, లలితమణి భూషణముల నలంకరించి.

చ. ఇనుఁడు ప్రభావిలాసమెరవిచ్చెనొకో యన మేనఁ బొల్చు నూ
తనమణిభూషణద్యుతివితానము గ్రమ్మఁగఁ గ్రొమ్మెఱుంగు చా
ప్పున నడనేర్చు చిత్తరువు పోలికఁ బుత్తడి బొమ్మభాతి మో
హనగతితోడ మంగళగృహంబునకుం గొనివచ్చియుచ్చుటన్.

గీ. హేమపీఠంబుమీఁద నయ్యింతినునిచి, రాజునకు విన్నవింప నారదపురస్స
రంబుగావచ్చి శుభముహూర్తంబునందు, నమితకల్యాణవాద్యఘోషములు చెలఁగ.

క. నరపతి ప్రమోదరససం, భరితుండై తనకునగ్రమహిషింగాను
స్థిరమతితోడశకుంతలఁ, బరువడి ప్రజలెల్ల మెచ్చఁ బట్టముగట్టెన్.

గీ. ఇంతిఁ బట్టముగట్టి యనంతరంబ, తనకుదండంబువెట్టిన తనయుఁగ్రుచ్చి
బిగియఁగౌఁగిటఁ జేర్చి సంప్రీతిఁ జేసె, మానితానందజలముల మజ్జనంబు.

సీ. నచ్చందనముకంటెఁ జందనంబునఁగలపంబుచేసిన కప్పురంబుకంటెఁ
బుప్పొడికంటెఁ బుప్పొడిలోనఁ బొరలించి వెలచినచెంగల్వ విరులకంటె
హిమజలంబులకంటె హిమజలంబులనాన వైచినబిసపల్లవములకంటె
నిండువెన్నెలకంటె నిండు వెన్నెలచేతఁ బదనైన చంద్రబింబంబుకంటె
నెరయఁగూర్చిన వీనియన్నింటికంటె, నినుమడియు ముమ్మడియునైనమనుజవిభుని
యుల్లమెల్లను మిగులఁగఁజల్లుఁజేసె, నందనాలింగనమునఁ జెన్నొందుసుఖము.

వ. ఇత్తెఱంగునఁ బుత్రాలింగన సంగ సౌఖ్యంబున నృపాలపుంగవుండు కొంతతడవు తన్మయత్వంబు నొంది యనంతరంబ శతానందనందనానుమతంబున నందనుని యువరాజపట్టంబుగట్టనుకట్టి యమాత్యులం బిలిపించి సముచితాసనంబుల నుంచి తదాననంబులం బ్రసన్నావలోకనంబులు నినిచి మధురగంభీరధీరస్వరంబున నిట్లనియె.

ఉ. ఏలితి నేను భూభువనమెల్లను వైరములేక యుండఁగా
వ్రాలిన భూమిపాలకుల వంచి కరంబులు గొంటి జన్నము
ల్బాల నొనర్చితిం బ్రజలు సంతసమందఁగ బంధుకోటిచే
మేలనిపించుకొంటిఁ దగవీఁనుననీతిబలంబు పెంపునన్.

. నాకు మీనీతిపదము సుశ్రీకి నెలవు, మంత్రి లేకున్న రాజ్యంబుమనుజపతికిఁ
దెక్కుఁవని యెంత గలిగిన బీలికాఁడు, లేనిపేరోడ చక్రంబు లేని రథము.

. కావున మీఘనబుద్ధి, శ్రీవిభవం బూఁతగాఁగ శేషాహికుల
గ్రావళిభరితం బగు, భూవలయము భరము నేను బూనితిఁ జెల్మన్.

చతుర్థాశ్వాసము.

గీ. పెద్దవాఁడనైతిఁ బృథివిభారంబింకఁ, బూనఁజాలను గాదు [illegible]
భరముఁ బూనఁగాఁ దపస్విశైసుశీల, వనమునందు నుండ వలయు గాని.

క. లక్షణయుతుఁగా భరతుని, వీక్షింపుం డప్పుడ [illegible]
దీక్షితి యువరాజ్యరమా, ధ్యక్షుం [illegible].

క. నావుడు వారలు విభుతో, భూవర భవదీయవాక్యములు [illegible]
బావహములు నీతనయుం, డీవిశ్వము నేలఁ జాలు నిస్తులవిభుఁ [illegible].

సీ. ఆయతలోచనుం డాజానుబాహుయుగళుఁడు కవాటవక్షస్థలుండు
కోమలజఠరుండు గూఢజత్రుండు విశాలఫాలుఁడు [illegible]
కఠినహస్తతలుండు కమఠోపమానాంఘ్రి యభి[illegible]
చండాంశుతేజుండు సంపూర్ణపూర్ణిమా శరదిందుబింబ [illegible]
నీతిమంతుండు గాంభీర్యనిధి వివేకి, మహిత[illegible]
నీతనూజుండు పెంపున నిన్నుఁబోలుఁ, గట్టు పట్టంబు యువరాజుగాఁగ సదయ.

వ. అని విన్నవించు మంత్రులవాక్యంబులకు సంతసిల్లి పురోహితహితబంధుమిత్ర
మాన్యజనంబుల రావించి సంభావించి [illegible]
త్రుల సమ్మతంబునఁ [illegible] బగు శుభము
హూర్తంబునఁ గార్తస్వరభద్రపీఠంబునం గుమారు నలంకరించి యునిచి.

చ. అనఘులు ధారుణీసురు లమ్రపవమంత్రము లుచ్చరింప [illegible]
భనకరవాద్యఘోషములు బంధురభంగిఁ జెలంగ సర్వభూ
జనములు సన్నుతింప విలసన్మతి బంధులు సంతసింప వేఁ
కని విభవంబు పెంపెసఁగఁ గట్టె సుతు న్యువరాజపట్టముల్.

మ. తనయుం బట్టము గట్టి డెందము ప్రమోదం బందఁ బంకేజభూ
తనయుం గన్గొని కేలు మోడ్చి మునివేషం డాభవచ్ఛాసనం
బున శాకుంతలు యౌవరాజ్యపదవిం బొల్పారఁగా నిల్పితిం
జనతాపాలనహేతునీతి నుపదేశం బిమ్ము నీవిమ్ములన్.

క. అని నిజవంశను నజనం, దనుచరణంబులకు వందనము సేయింపన్
మునిపతి సంతుష్టుండై, జనపతి నాశీర్వదించి శాకుంతలునిన్.

వ. గాఢాలింగనంబు చేసి సమీపంబున నునిచికొని తదీయ వదనారవిందంబునం దా
డ్క నిలిపి యిట్లనియె.

సీ. మణుల గద్దియచుట్టు మండలేశులు గొల్చి యుండఁ బెంపునఁ గొలువుండునపుడు
సౌధాగ్రపీఠులఁ జంద్రశాలలయందుఁ జెలువలతో వినోదించునపుడు
నీతివాద్యకళా వినూతన సుఖగోష్ఠి నిచ్చమైఁ దగఁ బ్రొద్దుపుచ్చునపుడు
రాజ్యసామ్రాజ్యములైన రాజభోగంబులు కొలుకుగాకుండ భోగించునపుడు
వసుమతీరక్షయందు మానసము నిల్పి, లలితసప్తార్ణవీమేఖలాధరిత్రి
నేకపత్రిఁ బోలెఁ బాలించె నింతకాల, మనఘ మీతండ్రి వినుము దుష్యంతవిభుఁడు.

క. నీతిఁ దండ్రి యట్టి నిర్మల, నీతిపథంబునఁ జరించి నిజభూప్రజకుం
బ్రీతి యొనర్చుచుఁ బొందుము, ప్రాతఃపాండురపయోజభాసురకీర్తీ.

తే. నీతిపథమున మతిగెంటనీక పూర్వ, రాజచర్యకునతితత్పరత ఘటించి
పుడమిఁ బాలింపు తగులకు వ్యసనములను, వ్యసనికగుచందములు వినువరుసవత్స.

సీ. మొదల ద్యూతవ్యసనంబునకు చిత్తగ వెట్టుఁ బెట్టి జీవనముపైఁ బ్రీతివిడుచు
విడిచి యసన్మార్గవృత్తికిఁ జేచాఁచుఁ జాఁచి యాచారంబు చౌకసేయు
చేసి దుర్జనులగోష్ఠికి మానసముఁ దార్చుఁ దార్చి ప్రాభవలక్ష్మిఁ ద్రోలఁగఁ ద్రోలుఁ
ద్రోలి పూర్వకీర్తి మేలుగాఁ దలఁపోయుఁ బోసి యన్యాయంబు పొత్తుగుడుచుఁ
గుడిచి బంధులకెడయగుఁ గులము వాయు, బైసివోకార్చుకొనుఁ బాపపంకనిహతిఁ
గూలుఁ గాళ్లాజి నారకకూపమునను, సంతతస్త్రీరతుండు దుష్యంతతనయ.

సీ. అహరహ సేవితద్యూతరతి నంతఃపురాంగనాకేళి సౌఖ్యములు దొలఁగు
గెలుపోటములు రెంటి వలన నుత్సాహదైన్యములఁ జిత్తము ప్రీతినంద దెపుడుఁ
దమియు మత్సరము డెందమున నంతంతకుఁ బొడమి కానఁడు ప్రొద్దుపొడుపుఁ గుంకు
నెకసక్కె మైసంపి మెచ్చించి యోడెనే గలధనంబెల్లను బోలిసిపోవుఁ
గెలిచి శోధించువిధముఁ దాఁగెలుచువిధముఁ
దలఁచు శ్రమమును రాజ్యతంత్రంబు చాఁగు
నీతిఁ గోల్పడి యుచితఖ్యాతిఁ బాయు
చెడునొప్పకు జూదంబు నృపకుమార.

సీ. తీవ్రంబు పశువులఁ బొడము ఖేదంబున దగదొట్టి వడదాఁకి తనువు వలఁగు
[illegible] లాదూయివేళలలేక యొకరోగ మెద్దియో యుద్భవించు
[illegible] సత్త్వము లాగ్రహంబునఁ బయివచ్చి నేని నొప్పమి ఘటిల్లుఁ
[illegible] పొదలలోఁ బరులచాఁటున శత్రులనరుగాఁచినఁ బ్రాణహాని పుట్టు
[illegible] లాచరింపఁ, గాలవేళలు తప్పుటఁ గలుషమందు
[illegible] రాజ్యాభివృద్ధి, వలనుగానిది వేఁట భూవరతనూజ.

సీ. త్రివిధూనాఁడును త్రాగొనిపొరలాడు నెఱుఁగఁడుల్లములోన నెదిరిఁ దన్నుఁ
బనిలేక చూపుఁ గోపప్రసాదంబులు భావింప నేరఁడు వావివరుస
విప్రలాపములాడు విడువఁడు మేలంబు నూట నొక్కటి లేదు మాట నిజము
గుప్తి సేయఁగ నోపఁ డాప్తరహస్యంబులొఁ గాములను దెలియంగ లేఁడు
లజ్జవొలియించుఁ దాలిమి యుజ్జగించు, నింద కొడిగట్టు శీలంబు చిందఁ జేయు
బ్రహ్మహత్యకు ములుసూపు పాపవితతి, పానగోష్ఠివిధంబు భూపాలపుత్ర.

సీ. తల్లిదండ్రులకు డెందము విరక్తి భజించు నన్నదమ్ములకు వేరాసపడును
కులకళత్రము పుట్టినిలు సేరనూహించుఁ బ్రాణమిత్రుఁడును బగతుఁ డగును
బావలు మఱఁదులు తేర్పడ మోముఁ జూడరు దాసదాసీజనుల్ వేసరుచు
తలఁగి పోవుదురు తాతలనాఁటి హితులు జుట్టాలు మేల్గను మాటయు నెఱుఁగరు
పాలనము సేయఁ జేపట్టి ప్రజలఁ బాపు, సకలజనులకు నట్టింటి శత్రుఁ జేయు
నయము కెడ యాక యెల్ల వెంటలను జెఱచు, మాట పరుసదనంబు కుమారచంద్ర.

సీ. అపరాధమునకు నర్హము గాక వెగ్గలం బగు శిక్షఁ బ్రజచాల వెగడు గదుచు
బెగడొంది మనసునఁ బేఁదెత్తి నిలువక వేఱొండు కడఁ గాపు విచ్చిపోవు
వినయ హీనతఁ గాపు విచ్చిపోనిచ్చిన నచిరంబ పాడయగు ధరిత్రి
ధరణి పాడైన నరిగోయ మొదలుగాఁ దనకు ఘటిల్లు నాదాయనష్టి
ధాన్యధనములయందు నాదాయనష్టి, యైన నిర్ధనుఁ డగు ధనహీనుఁడైనఁ
దొడిగి పట్టు దరిద్రంబు పోలఁగులక్ష్మి, యుగ్రదండంబునను నృపాలాగ్రసూతి.

సీ. ధీజననుతముగా దేహసౌఖ్యమున నంకిలి లేక యుండ భోగించుచోట
బడి దప్పి నిరయ కూపములఁ జూడక యుండఁ దిగిచి ధర్మంబు శిక్షించుచోట
వృద్ధరాజులు గారవించు లోకత్రయీవర్తి నియ్యకీర్తి వచ్చుచోట
నవిశంకతోడ మూఁడవ యుపాయంబున వైరిదుర్గంబులు చేయుచోట
బుధుల హితులను బంధులఁ బ్రోచుచోట, నెంత చేసిన నది ఫలియించుఁ గాని
వల దనర్థకముల సొమ్ము వమ్ము సేత, మతిఁ దలంపరాజాన్వయ క్షితిపవర్య.

చ. నెలఁతయు జూదమున్ బగటి నిద్రయు వేఁటయుఁ బానము న్వృథా
వలపని నిర్గమంబుఁ బరివాదము వాద్యము నాటపాటలు
న్నిలనగు కామజంబు లివి యిందున సక్తుఁడు గాక మేవశీ
వలయు నొనర్పనెందు దశవర్గమున న్విశదాంశభూవరా.

క. అంగములు పతికి విను స, ప్తాంగములును వానిఁ దగుసమంచితగతిసా
రంగాంకవంశతిలక పొ, సఁగను రక్షించుకొనఁగ జననాథునకున్.

సీ. శక్తిత్రయంబునఁ జతురుఁడై చతురుపాయంబులకును నమయంబెఱింగి
పంచేంద్రియముల నిర్జించి స్వాయత్తుఁడై షడ్గుణీగరిమఁ బ్రిశక్తిఁగాంచి
వ్యసనంబులేడును వర్జించి రాజదోషములు పద్నాల్గుఁ జిత్తమునఁ దెలిసి
సాక్షిమాత్రింబుగా సచివుఁ బ్రతిష్ఠించి యాత్మయత్నము లేశమంతయైన
నింగితాకారచేష్టల నెఱుఁగనీక, పరులనెవ్వరి విశ్వసింపక మనమున
సంతతంబు శరీరరక్షాక్రియంబు, లేమఱక యుండవలయు మహీవిభుండు.

సీ. పతిహితుం డతిధర్మపరుఁడు నీతిధురీణుఁ డింగితజ్ఞుండు జితేంద్రియుండు
మంత్రరక్షకుఁ డన్యమర్మభేది ప్రజానురాగి శుశ్రోత నీరాగి భోగి
యుచితయత్నతరస్వియుత్కోచవిముఖుండు శాంతుఁ డతిప్రౌఢసత్యవాది
పరధనపరదారపరపరివాదవర్జితుఁడు ప్రఖ్యాతుండు శ్రీకరుండు
బ్రాహ్మణుఁడు మంత్రిగాఁ దగుఁ బరిగణింప, గుణము లిట్టివిగా సమకూరెనేని
క్షత్రియుని శూద్రునిం దప్ప సచివపదవి, వైశ్యునిలుపంగఁ దగవు భూవల్లభునకు.

సీ. కూరిమి భృత్యుఁ డెక్కుడు లావు వలచేయు మతిరంజనుఁడు పీఠమర్దకుండు
కట్టిన యలుగు సంగరసహాయుఁడు మాని మఱుఁగు పెట్టనికోట మంత్రహితుఁడు
చనవరి దొర ప్రతిజ్ఞాపాలకుఁడు బహిఃప్రాణంబు పట్టపు భద్రగజము
ముంగొంగు పసిఁడి సప్తాంగరక్షకుఁడు చేదోడు నెచ్చెలికాఁడు తోడునీడ
యనఁగ నిన్నిగుణంబుల నావహిల్లి, పాలు నీరును బోలి యేర్పఱపరాని
సముచితస్నేహమున నెడసందు లేని, మిత్ర మర్హంబు వసుధాకళత్రునకును.

సీ. తన యేలు వసుమతీజనుల బీడింపక యేరికి చెందలిచ్చి కోరుపాలు
సవరగాఁ గొంచు దండువులు దర్శనములు కోలాసగొన కూళ్ళు గుత్తకీక
కమ్మతంబులలోనఁ గనులు దర్శించి జేహారమాడించి యన్యాయధనము
జొరనీక షష్ఠాంశ మరిగొంచు నీతిబాధలు ఘటింపక యుండధనముగూర్చి
దానిచతురంశములు చేసి దానధర్మ, ములకు నొకపాలు గైకొని మూఁడుపాళ్ళు
వెచ్చమునకును రానీక యచ్చువొడిచి, డాపవలయు విభుండు భండారమునను.

సీ. ఏటికాల్వలు పరిపాటిగాఁ దీర్పించి చెఱువుల నీరుండు నొఱపుదెలిసి
దేవమాతృకలు నదీమాతృకలునైన గ్రామసీమక్షేత్రగతులు దెలిసి
నీరునేలలువానకాఱులు పరికించి వరిపొలంబుల పంట వలఁతులరసి

కోరాటములువచ్చి కొలఁది విచారించి పడియాళ్ల కొకరిఁ దీర్పఁగఁ జేసి
చనవువారలు పనివారుశాత్రవులును, చోరులును జేయుబాధలు జేరకుండఁ
బ్రజలఁ బాలించుకొనుచుఁ దత్పరతసాను, రాగుఁడై ప్రోవవలయు రాష్ట్రంబు రాజు.

అగడిత యొంతనీరగునట్లు త్రవ్వించి కొత్తడంబులతోడఁ గోటఁ దీర్చి
యాట్టళ్ళు గల్పించి యావ్వరి విరివిగా వలనొప్పఁ ఘటియించి వంకధార
గవనులు పరిపాటిగా విర్మింపించి లోననూతులు బావులును నగాధ
జలములు గాఁ జాలఁ గలిగించి రసవర్గములు వేఱసంపూర్ణములుగ నించి
చుట్టునామడ చుట్టును సూదిమోప, నెడము గల్గకయుండఁ జేరడవి పెంచి
నగసమీపంబు గలపట్టనంబు రాజ, ధానిగా నుండుటుచితగు ధరణిపతికి.

తలిదోడ జీతంబు కొలఁతగాకుండ రొక్కంబు భండారుధనంబు నిచ్చి
బంటుఁ బోలంగఁ జిప్రీతియు వెట్టకయుండ గమి లెక్కతక్కు సగాకయుండఁ
గడఁగి వేశ్యాగామి గాకుండఁ బరికించి ప్రీతి భానువారంబు భటులతోడు
చూచుచుఁ దనవన్నె జోకయై యుండినవాని మన్నించుచు లేనివాని
నాజ్ఞ సేయుచు జీవిక కప్పవడక, యుండఁ బరికించికొనుచు నాయోధనమున
నైదుపదిసేయ నుత్సాహియైన యాప్త, బలము నేలఁగవలయు భూపాలకుండు.

అని యిది మొదలుగ మఱియును, జనపతులకు వలయు నీతిసమధికబుద్ధిఁ
జనపాలనందనునకును, మునిపాలుఁడు చెప్పె నల్లమున ముదమొందఁగ.

ఆశీర్వదించి దుష్యంతు నభినందించి కణ్వమునీంద్రుండు పుత్తెంచిన శకుంతలం దో
డ్కొని వచ్చిన మునుల మునిపత్నుల ననసూయాప్రియంవదలను ప్రియపూర్వకంబు
గ సముచితప్రకారంబుల ననిపించి దుష్యంతుని వదనంబునం జూడ్కి నిలిపి నరేంద్ర
చంద్ర యింద్రునకు జయంతునిం బోలి నితాంతప్రీతి నీకు శాకుంతలుండు సంపాదింప
శంపాంబుధరంబులం బోలె శకుంతలయును నీవును నితాంతసౌఖ్యవంతుండవై రా
జ్యసుఖం బనుభవింపు మని దీవించి యాశ్రమంబునకుం బోయె దనిన భూమింజ
యుండు కంజాసనసూనుజునకు నంజలి చేసి మంజుభణితి నిట్లనియె.

ఇందువంశజులలో నేఁ గృతార్థుఁడనైతి నాజన్మమధికధన్యత వహించె
రాజదోషములు చేరవ్వనన్ను నిందుండి మంగళంబులకు సద్మంబనైతి
నంతరాయములు శూన్యతఁ జెందె రాజ్యరమాభివృద్ధికి సంశయంబు వాసెఁ
బుణ్యంబులెల్ల విస్పడ చాలఫలియించె సంహాసముచ్చయం బడఁగిపోయె

నెన్నికఁ దనెక్కు మద్వంశ మింతరవసుమ, తీర్థపరులలోన నాసికయిండ్లలోన
సంయమీశ్వరతిలక యిచ్చటికిమీరు, చిరకృపామతిలోఁద విచ్చేయుటయును.

వ. అని బహుప్రకారంబు లాచరించి విరించినందనుననిచి కుమారుండు యువరాజపట్టభద్రుండై సకలమహీచక్రంబు నవక్రపరాక్రమంబున ననన్యసామాన్య సౌజన్యంబునఁ బాలనంబునం బ్రజలను లాలనంబున బంధులోకంబునుం బరమానందంబునొందఁ జరింప శకుంతలయుం దుష్యంతుఁడును పెద్దకాలంబు పూజ్యంబగు రాజ్యసౌఖ్యంబు లనుభవించుచుండె.

శా. కంజాటోపమధైర్య విభ్రమవతీకందర్ప దర్పద్విష
త్పుంజాతామృత ధామధీమహిత వాతాశ్యన్వయగ్రామణీ
మంజీరాంఘ్రిసరోజ పూజనమహీమందారలోకత్రయీ
మంజూషాహితకీర్తిమౌక్తిక సుధామాధుర్యవాగ్వైభవా.

క. హరిదంతదంతిదంత, స్థిరకీర్తివిహార సకలధీజనవినుతా
గురుధిషణ ధర్మవిహారక, శరనిధిగాంభీర్య బంధుసముదితతేజా.

మాలిని. నతతసుకృతభాజా సంతతశ్రీవిరాజా, క్షితిజనసురభూజా చింతితార్థాగ్రభోజా
ప్రతినవరవితేజా భవ్యశోభాపరాజా, హతవిమతసమాజా యున్నమంబాతనూజా.

గద్య. ఇది శ్రీభారతీతీర్థ గురుచరణకరుణాకలితసారస్వతపవిత్ర గాదయా
మాత్యపుత్ర యారాధితామరవీరభద్ర పిల్లలమఱ్ఱిపినవీరభద్ర ప్రణీతంబైన
శృంగారశాకుంతలకావ్యంబనుశకుంతలాపరిణయంబునసర్వంబును
జతుర్థాశ్వాసము.

శ్రీసుకుమారరమణార్పణమస్తు.

